Published by Telangana

TS-25-0034017

# సత్యమేవ జయతే

తెలుగు దినపత్రిక

- ధర్మం నిలబడాలి, సత్యం గెలవాలి, సత్యం మాత్రమే గెలవాలి జైహింద్

సంపుటి : 01 సంచిక : 19 ప్రచురణ : తెలంగాణ, ఎడిటర్ : జె. భాస్కర్, శుక్రవారం 17-01-2025 పేజీలు : 12 వెల : 2/-

## విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా "సత్యమేవ జయతే" తెలుగు దినపత్రికలో బ్యూరో మండలాల రిపోర్టర్గా పనిచేయుటకు జిల్లాల నియోజకవర్గ స్థాయిలో ఉత్సవంతులు అయిన యువతి యువకులు కావలెను కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును. రిపోర్టర్లుగా అపాయింట్మెంట్ అయిన తర్వాత వారికి లైన్ అకౌంట్ కూడా ఇవ్వబడును. సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ 9959479375

- ఎన్నికల్లో తెలంగాణ హామీలు.. హస్తిన వాసులకు రేవంత్ రెడ్డి వరాలు
- కాంగ్రెస్ అధికారంలోకి వస్తే 300 యూనిట్లు విద్యుత్ ఫ్రీ
- అయిదు వందలకే గ్యాస్ సిలిండర్లు
- ఈ పథకాలు తెలంగాణలో అమలు చేస్తున్నామంటూ వెల్లడి
- తెలంగాణ కల సాకారంలో జైపాల్ రెడ్డి పాత్ర చిరస్మరణీయం.. రేవంత్ రెడ్డి
- రైతులకు రూ.2 లక్షలు ఇచ్చామని, 55 వేల ఉద్యోగాలు కల్పించామన్న సీఎం
- ఢిల్లీలోను అవకాశమిస్తే సంక్షేమ పథకాలు అమలు చేస్తామని వెల్లడి
- ఢిల్లీలో కాంగ్రెస్ గెలిస్తే సంక్షేమ పథకాలు అమలు చేస్తామన్న రేవంత్ రెడ్డి

ఢిల్లీ : ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లోనూ కాంగ్రెస్ పార్టీ ఉచిత పథకాలనే ప్రచార అస్త్రాలుగా సంధించింది.. తెలంగాణలో రేవంత్ సర్కార్ అమలు చేస్తున్న ఉచిత పథకాలను ఇక్కడా అమలు చేస్తామంటూ కాంగ్రెస్ పార్టీ ప్రకటించింది.. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల కోసం కాంగ్రెస్ తరపున తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, ఢిల్లీ పీసీసీ అధ్యక్షుడు దేవేంద్ర యాదవ్, కాంగ్రెస్ నేతలు ఎన్నికల హామీల పోస్టర్ ను విడుదల చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. ఢిల్లీలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే 300 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, 500 రూపాయలకే గ్యాస్ సిలెండర్ ఇవ్వనున్నట్లు ప్రకటించారు.

# ఢిల్లీ ప్రజలు మాకు అవకాశమివ్వాలి



తెలంగాణలో కాంగ్రెస్ అమలు చేస్తున్న పథకాలను చూసి, ఢిల్లీలో కూడా కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని ఓటర్లను కోరారు. తెలంగాణలో ఒకేసారి రూ.21వేల కోట్ల రుణమాఫీ చేశామని తెలిపారు. దేశంలో స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఇంత పెద్ద మొత్తంలో రైతులకు రుణమాఫీ జరగలేదని చెప్పారు. దేశంలో నిరుద్యోగం అతిపెద్ద సమస్యగా మారిందని అంటూ ప్రతి ఏటా 2 కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని మోడీ అన్నారు..11 ఏళ్లలో 22 కోట్ల ఉద్యోగాలు ఇవ్వాలని, .. కానీ ఇచ్చింది మాత్రం కేవలం 7 లక్షల ఉద్యోగాలు మాత్రమేనని ఆరోపిం చారు. తెలంగాణలో తాము అధికారంలోకి వచ్చి ఏడాది కాకముందే 55 వేలకు పైగా ఉద్యోగాలు ఇచ్చామని చెప్పారు. అలాగే మహిళలకు ఉచిత బస్సు, రూ.500 కే సిలిండర్, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ తెలంగాణాలో అందిస్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. వాటిలోని రెండు పథకాలను ఢిల్లీ ప్రజలకు అందిస్తామని చెప్పారు.. ప్రత్యేక తెలంగాణ కల సాకారంలో కేంద్ర మాజీ మంత్రి సూదిని జైపాల్ రెడ్డి పాత్ర చిరస్మరణీయ మని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొనియాడారు. కేంద్ర మాజీ మంత్రి, ఉత్తమ పార్లమెంటేరియన్ జైపాల్ రెడ్డి జయంతిని పురస్కరించుకొని గురువారం ఆయన చిత్రపటానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

మిగతా 2లో



# తెలంగాణ నుంచి మరో పాదయాత్రకు రాహుల్ గాంధీ శ్రీకారం.. ఎక్కడి నుంచంటే?

తెలంగాణలో ఓవైపు పాలన మరో వైపు పార్టీ బలోపేతం దృష్టిపెట్టిన కాంగ్రెస్ పార్టీ ఆ దిశగా వేగం పెంచింది. నెలాఖరుకు పెండింగ్ నామినేటెడ్ పోస్టుల భర్తీతో పాటు, పీసీసీ నూతన కార్యవర్గం ఏర్పాటుకు కసరత్తు చేస్తోంది. ఫిబ్రవరిలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ బహిరంగ సభ ఏర్పాటు చేయడం ద్వారా పార్టీ కార్యకర్తల్లో జోష్ నింపేందుకు ప్లాన్ చేసింది. మరో పాదయాత్రకు లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ చేపట్టనున్నారు. "సేవ్ కాన్స్టిట్యూషన్ పాదయాత్ర" (సంవిధాన్ బచావో రాష్ట్రీయ పాదయాత్ర) తెలంగాణ నుంచి ఈ యాత్ర ప్రారంభించేలా చర్చించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బుధవారం ఢిల్లీలో ఏఐసిసి ప్రధాన కార్యదర్శి కెసి వేణుగోపాల్‌ను కలిశారు. గణతంత్ర దినోత్సవం నాడు ప్రారంభం కానున్న ఈ పాదయాత్రకు అన్ని ఏర్పాట్లు జరుగుతున్నాయి. దేశవ్యాప్త ప్రచారంలో భాగంగా వచ్చే నెల మొదటి పక్షం రోజుల పాటు ర్యాలీని ప్లాన్ చేశారు.

రాజ్యాంగ విలువలను కాపాడవలసిన అవసరాన్ని లక్ష్యంగా పెట్టుకుని నేతృత్వంలో ఈ పాదయాత్ర సాగనుంది. డాక్టర్ బిఆర్ అంబేద్కర్‌ను కేంద్ర హోంమంత్రి అమిత్ షా అగౌరవపరిచారంటూ ఈ యాత్ర ప్రారంభించాలని కాంగ్రెస్ పార్టీ నిర్ణయించింది. జనవరి 8న గాంధీ భవన్‌లో జరిగిన పిఏసి సమావేశంలో

మిగతా 2లో

# 15 నెలల యుద్ధానికి స్వస్తి.. ఇజ్రాయెల్-హమాస్ మధ్య కుదిరిన ఒప్పందం

- కొన్ని నెలలుగా జరుగుతున్న దౌత్యం అనంతరం శాంతి ఒప్పందం
- ఈజిప్ట్, ఖతర్, ఇజ్రాయెల్‌తో కలిసి అమెరికా చర్చలు
- తొలుత ఆరు నెలలపాటు కాల్పుల విమరణ
- గాజా నుంచి వైదొలగనున్న ఇజ్రాయెల్ దళాలు
- బందీలను విడిచిపెట్టనున్న హమాస్
- మూడు దశలుగా అమలు కానున్న ఒప్పందం



2లో



# ఉద్యోగులు, పెన్షనర్లకు కేంద్ర ప్రభుత్వం శుభవార్త

- 8వ వేతన సంఘం ఏర్పాటుకు కేబినెట్ ఆమోదం
- వేతన సంఘం సిఫార్సుల మేరకు వేతనాలు పెరగనున్నాయి
- 2026 జనవరి 1 నుంచి అమల్లోకి కొత్త వేతనాలు

ఉద్యోగులకు కేంద్ర ప్రభుత్వం శుభవార్త చెప్పింది. 8వ వేతన సంఘం ఏర్పాటుకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. ఈరోజు జరిగిన కేబినెట్ సమావేశంలో ఉద్యోగులు, పెన్షనర్లకు అనుకూలంగా నిర్ణయం తీసుకున్నట్లు కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. వేతన సంఘం సిఫార్సుల మేరకు వేతనాలు పెరగనున్నాయి. 2026 జనవరి 1 నుంచి కొత్త వేతనాలు అమల్లోకి వస్తాయి. త్వరలో కొత్త కమిషన్ కు చైర్మన్, ఇద్దరు సభ్యులను నియమించనున్నారు. మరోవైపు, శ్రీహరికోటలోని షార్‌లో మూడో లాంచ్ ప్యాడ్ నిర్మాణానికి కూడా కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. రూ.3,985 కోట్ల వ్యయంతో మూడో లాంచ్ ప్యాడ్‌ను నిర్మించనున్నారు. ఎన్‌జీఎల్‌వీ ప్రయోగాలకు అనుగుణంగా మూడో లాంచ్ ప్యాడ్ నిర్మాణాన్ని చేపట్టనున్నారు. ఎన్‌జీఎల్‌వీ ద్వారా భారీ ఉపగ్రహాలను కక్ష్యలోకి ప్రవేశపెట్టే అవకాశం ఉంటుంది.

# పార్టీ ఫిరాయింపులపై సుప్రీం కోర్టుకు బీఆర్ఎస్



హైదరాబాద్: ఎమ్మెల్యేల అనర్హతపై బీఆర్ఎస్ అత్యున్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించింది. ఎమ్మెల్యేల అనర్హతపై నిర్ణయం తీసుకునేలా స్పీకర్‌ను ఆదేశించాలని.. సుప్రీం బీఆర్ఎస్ కోరింది. హైకోర్టు నిర్ణయాన్ని స్పీకర్‌కే వదిలేయడంతో.. సుప్రీం కోర్టు మెట్లు ఎక్కింది బీఆర్ఎస్. దీంతో విచారణపై ఉత్కంఠ నెలకుంది. పూర్తి డీటేల్స్ తెలుసుకుందాం పదండి.. పార్టీ ఫిరాయింపులపై బీఆర్ఎస్ సుప్రీంకోర్టును ఆశ్రయించింది. పార్టీ మారినలపై అనర్హత వేటు వేయాలని

మిగతా 2లో

# నేడు చంద్రబాబు కేబినెట్ సమావేశం




2లో

- ఉచిత బస్సు, రైతు భరోసాపై చర్చ
- బానకచర్ల ప్రాజెక్ట్ పై కీలక నిర్ణయం
- పెట్టుబడిదారులకు భూ కేటాయింపులపై ఆమోద ముద్ర
- గీత కార్మికులకు మద్యం షాపుల్లో 10శాతం రిజర్వేషన్
- ఇతర అంశాలపైన కేబినెట్‌లో నిర్ణయాలు తీసుకునే అవకాశం

# ఈ నెల 18న చంద్రబాబు ఇంటికి వెళ్తున్న అమిత్ షా

- ఉండవల్లిలోని చంద్రబాబు నివాసానికి వెళ్లనున్న అమిత్ షా
- అమిత్ షాకు హైలెవెల్ డిన్నర్ ఏర్పాటు చేస్తున్న చంద్రబాబు
- 19న దావోస్‌కు బయల్దేరుతున్న చంద్రబాబు



2



# కేసుల విషయంలో లైడిటెక్టర్ పరీక్ష - రేవంత్‌కు కేటీఆర్ సవాల్

హైదరాబాద్ : తాను ఏ తప్పు చేయకపోయినప్పటికీ చట్టాలను గౌరవించే వ్యక్తిగా ఈడీ విచారణకు వచ్చానన్నారు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ . తాను ఈ-ఫార్ములా రేస్ కేసులో ఒక్క రూపాయి అవినీతి చేయకున్నా విచారణకు హాజరయ్యానన్నారు. ఏసీబీలాగే ఈడీ కూడా విచారణలో అవే ప్రశ్నలు అడిగిందన్నారు. అడిగిన ప్రశ్నలనే తిప్పితిప్పి అడిగారన్నారు. ఎన్నిసార్లు విచారణకు పిలిచినా వస్తానని చెప్పానని వెల్లడించారు. ఈ రోజు కాకున్నా రేపైనా నిజాలు బయటకు వస్తాయన్నారు. ఈ కార్ రేసు కేసులో కేటీఆర్ ను ఈడీ అధికారులు నేడు విచారించారు. సుమారు ఏడు గంటల పాటు సాగిన విచారణ అనంతరం

మిగతా 2లో

# అనర్హత ఎమ్మెల్యేలపై సుప్రీంలో బీఆర్ఎస్ పిటిషన్..



న్యూఢిల్లీ : ఎమ్మెల్యేల అనర్హత కేసులో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. హైకోర్టు ఇచ్చిన తీర్పుపై స్పీకర్ నేటి వరకు ఎటువంటి నిర్ణయం తీసుకోకపోవడంతో బీఆర్ఎస్ పార్టీ సుప్రీంకోర్టులో రెండు పిటిషన్ లు నేడు దాఖలు చేసింది.. 10మంది ఎమ్మెల్యేలపై ఫిర్యాదు చేసి 9నెలలు అవుతున్నా.. స్పీకర్ నిర్ణయం తీసుకోలేదని బీఆర్ఎస్ తన పిటిషన్ లో పేర్కొంది. ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, తెల్లం వెంకట్రావు, దానం నాగేందర్‌కు వ్యతిరేకంగా ఎస్ఎల్‌పీ దాఖలు చేసింది. మిగిలిన ఏడుగురు ఎమ్మెల్యేలు పోచారం శ్రీనివాస్ రెడ్డి, కాలే యాదయ్య, డాక్టర్ సంజయ్, అరికెపూడి గాంధీ, ప్రకాశ్ గౌడ్, మహిపాల్ రెడ్డి, కృష్ణమోహన్ రెడ్డిపై రిట్ పిటిషన్ దాఖలు చేసింది. కాగా, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు ఈ పిటిషన్లు దాఖలు చేసేందుకు నేడు ఢిల్లీకి

మిగతా 2లో

# ఢిల్లీ ప్రజలు మాకు అవకాశమివ్వాలి

పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణలో సాధారణ పల్లె నుంచి ఢిల్లీ దాకా సాగిన ఆయన ప్రస్థాన ంలో నైతిక విలువలకు కట్టుబడ్డారన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసనసభలో, పార్లమెంట్ ఉభయ సభల్లో బలమైన గళం వినిపించారని సీఎం పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, జహీరాబాద్ ఎంపీ సురేష్ షెట్కార్, బెల్లంపల్లి, పరిగి ఎంఎల్ఏలు గడ్డం వినోద్, రామ్మోహన్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, నాయకులు రోహిన్ రెడ్డి, విద్యాసాగర్ పాల్గొన్నారు. తెలంగాణలో తాము ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నామని ఢిల్లీ ప్రజలను ఉద్దేశించి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. రైతులకు రూ.2 లక్షల వరకు రుణమాఫీని అమలు చేశామని, 55 వేల ఉద్యోగాలు కల్పించామని, ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించామని వెల్లడించారు.

ఢిల్లీలోనూ తమకు అవకాశమిస్తే సంక్షేమ పథకాలు అమలు చేస్తామన్నారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ప్రజలకు ఇచ్చిన హామీలకు సంబంధించి పోస్టర్లను సీఎం రేవంత్ రెడ్డి విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తెలంగాణలో విజయవంత ంగా హామీలను అమలు చేస్తున్నామన్నారు. రైతులకురుణమాఫీ చేశామన్నారు. నరేంద్ర మోదీ, అరవింద్ కేజ్రీవాల్... వీరి పేర్లు మాత్రమే వేర్వేరు అని, కానీ అబద్ధాలు చెప్పడంలో ఇద్దరూ ఒకటే అన్నారు. ఢిల్లీలో కాంగ్రెస్ గెలిస్తే 300 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ఇస్తామని, రూ.500కే గ్యాస్ సిలిండర్ ఇస్తామని కాంగ్రెస్ హామీలు ఇచ్చింది. అలాగే ఉచిత రేషన్ కిట్లు, నిరుద్యోగ యువతకు ప్రతి నెల రూ.8,500, మహిళలకు ప్రతి నెల రూ.2,500 ఆర్థిక సాయం, రూ.25 లక్షల వరకు ఉచిత ఆరోగ్య బీమా వంటి హామీలు ఇచ్చింది.

# అనర్హత ఎమ్మెల్యేలపై సుప్రీంలో బీఆర్ఎస్ పిటిషన్..

వెళ్లారు.. ముందుగా, అక్కడ పార్టీ కార్యాలయంలో ఉన్న లీగల్ టీమ్ తో చర్చలు జరిపారు.. అలాగే హరీశ్ ఇతర సీనియర్ న్యాయవాదుల అభిప్రాయాలను తీసుకున్నారు. అనంతరం రెండు పిటిషన్లు పార్టీ న్యాయవాదుల ద్వారా సుప్రీంకోర్టులో దాఖలు చేయించారు. ఇదిలా ఉంటే తెలంగాణలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ తరుపున గెలిచిన 10మంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఆ పార్టీలోకి మారారు. బీఆర్ఎస్ బీ ఫారం మీద గెలిచి వేరే పార్టీలోకి వెళ్ళిన వీరందరినీ అనర్హులుగా ప్రకటించాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు పాడి కౌశిక్ రెడ్డి, కేపీ వివేకానంద హైకోర్టుకు వెళ్లారు. ఇరువైపులా వాదనలు విన్న అనంతరం.. పార్టీ మారిన ఎమ్మెల్యేలను తక్షణమే అనర్హులుగా ప్రకటించాలని స్పీకర్ కు ఆదేశాలు జారీ చేస్తూ హైకోర్ట్ సింగిల్ జడ్జ్ తీర్పునిచ్చారు. సింగిల్ జడ్జి తీర్పుపై అభ్యంతరం తెలుపుతూ.. శాసనసభ సెక్రెటరీ హైకోర్ట్ ప్రత్యేక బెంచ్ కి అప్పీల్ చేయగా పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలపై ఎప్పుడైనా చర్యలు తీసుకునే అధికారం స్పీకర్ కు ఉందని, టైమ్ బౌండ్ ఏమీ లేదని తీర్పు ఇచ్చింది. కాగా ఇప్పటి వరకు స్పీకర్ ఎలాంటి నిర్ణయం తీసుకోకపోవడంతో పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలపై సుప్రీంలో నేడు రెండు పిటిషన్లు దాఖలు చేశారు.. కారు గుర్తుపై గెలిచి హస్తం పార్టీలో చేరిన 10మందిని అనర్హులుగా ప్రకటించాలని ఈ పిటిషన్ లో కోరారు.

# క్యారెట్‌ని ఇలా వాడారంటే ముఖం వెలిగిపోవాల్సిందే..



క్యారెట్ తింటే ఆరోగ్యానికి చాలా మంచిదన్న విషయం తెలిసిందే. క్యారెట్ తింటే శరీరం కూడా హెల్దీగా ఉంటుంది. క్యారెట్‌తో అందాన్ని కూడా పెంచుకోవచ్చు. సాధారణంగా క్యారెట్‌తో ఎన్నో రకాల వంటలు తయారు చేసుకుంటూ ఉంటారు. కానీ ఇలా ఫేస్ ప్యాక్స్ వేసుకుంటే చర్మ అందం కూడా పెరుగుతుంది. క్యారెట్ తింటే ఆరోగ్యానికి చాలా మంచిదన్న విషయం తెలిసిందే. క్యారెట్ తింటే శరీరం కూడా హెల్దీగా ఉంటుంది. క్యారెట్‌తో అందాన్ని కూడా పెంచుకోవచ్చు. సాధారణంగా క్యారెట్‌తో ఎన్నో రకాల వంటలు తయారు చేసుకుంటూ ఉంటారు. కానీ ఇలా ఫేస్ ప్యాక్స్ వేసుకుంటే చర్మ అందం కూడా పెరుగుతుంది. క్లియర్ స్కిన్ కోసం క్యారెట్‌ని పేస్టులా చేసి రసం తీసుకోవాలి. ఇందులో కొద్దిగా తేనె, నిమ్మ రసం కలిపి ముఖానికి పట్టిస్తే చర్మంపై ఉండే డెడ్ స్కిన్ సెల్స్ పోయి చర్మం క్లియర్‌గా మారుతుంది. తరచూ వేసుకుంటే మచ్చలు కూడా తగ్గుతాయి. క్యారెట్‌ని ఉడికించి పేస్టులా చేయాలి. ఇందులో పచ్చి పాలు లేదా కాచిన పాలు, కొద్దిగా పసుపు కలిపి ఫేస్ ప్యాక్‌లా ముఖానికి వేసుకోవాలి. ఇది చర్మంపై ఉండే మురికిని తొలగించి మంచి గ్లోని ఇస్తుంది. నేరుగా క్యారెట్ రసాన్ని కూడా కాటన్ సహాయంతో ముఖానికి అప్లై చేయవచ్చు. ఇలా తరచూ చేసినా కొద్ది రోజులకు మంచి మార్పు వస్తుంది. క్యారెట్ రసం లేదా పేస్టులో అయినా కొద్దిగా పెరుగు కలిపి ముఖానికి పట్టించినా సాఫ్ట్ స్కిన్ మీ సొంతం అవుతుంది. ఇలా క్యారెట్‌తో చాలా రకాల ఫేస్ ప్యాక్స్ వేసుకోవచ్చు. క్యారెట్ రసం తరచూ తాగినా, రోజుకు ఒక క్యారెట్ తిన్నా చర్మ రంగులో మంచి మార్పులు వస్తుంది. అందాన్ని పెంచడంలో క్యారెట్ ఎంతో హెల్ప్ చేస్తుంది.

# ముంబై బ్రాండ్ దెబ్బతీయకండి.. మహారాష్ట్ర సీఎం కీలక వ్యాఖ్యలు

బాలీవుడ్ నటుడు సైఫ్ అలీఖాన్‌పై దాడి ఘటన మహారాష్ట్ర రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారింది. గతంలో సల్మాన్ ఖాన్ నివాసంపై కాల్పులు, ఎన్సీపీ నేత బాబా సిద్ధిఖీ హత్యోదంతం, ఇప్పుడు సైఫ్ అలీఖాన్‌పై దాడి జరగడంపై ప్రతిపక్షాలు తీవ్రంగా స్పందించాయి. ప్రముఖ వ్యక్తుల పరిస్థితే ఇలా ఉంటే ఇక సామాన్య ప్రజల సంగతేంటని ప్రశ్నించారు. ముంబైలో శాంతి భద్రతలు దిగజారాయంటూ ప్రభుత్వంపై ప్రతిపక్షాలు చేస్తున్న విమర్శలను మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ తోసిపుచ్చారు. ముంబయి నగరం సురక్షితం కాదనడం సరికాదన్నారు. ముంబై బ్రాండ్‌ను దెబ్బతీసేలా.. ఇక్కడ శాంతి భద్రతలు క్షీణించాయని రాజకీయ ప్రత్యర్థులు చేస్తున్న ఆరోపణలు నిరాధారమైనవని అన్నారు. "ఈ ఘటనకు సంబంధించి పోలీసులు పూర్తి సమాచారాన్ని ఇప్పటికే అందించారు. దీని వెనుక ఎలాంటి ఉద్దేశ్యం ఉందో కూడా చెప్పారు. నిందితులు ఎక్కడి నుంచి వచ్చారో కూడా పోలీసులు వెల్లడించారు. పోలీసులు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నారు" అని దేవేంద్ర ఫడ్నవీస్ అన్నారు.

దేశంలో ముంబై నగరం అత్యంత సురక్షితమైన మెగాసిటీగా ఫడ్నవీస్ అభివర్ణించారు. ఒక్కోసారి కొన్ని సంఘటనలు జరుగుతాయని.. దీనిని కూడా సీరియస్‌గా తీసుకోవాల్సిన అవసరముందని అంగీకరించారు. కానీ ఆ ఘటనలను ప్రస్తావిస్తూ ముంబై నగరంలో భద్రత లేదనడం సరికాదన్నారు. ఇలాంటి ప్రచారం ముంబై ప్రతిష్టను కూడా దెబ్బతీస్తుందన్నారు. ముంబైని మరింత సురక్షితంగా మార్చేందుకు తమ ప్రభుత్వం మరిన్ని చర్యలు తీసుకుంటుందని దేవేంద్ర ఫడ్నవిస్ అన్నారు.

**సైఫ్ అలీఖాన్‌పై దాడి ఘటనపై స్పందించిన సీఎం ఫడ్నవీస్ ప్రభుత్వంపై ఆదిత్య ఠాక్రే విమర్శలు**






సైఫ్‌పై జరిగిన దాడి ఘటనపై శివసేన (ఉద్ధవ్ వర్గం) ఎమ్మెల్యే ఆదిత్య ఠాక్రే రాష్ట్ర ప్రభుత్వాన్ని టార్గెట్ చేశారు. సైఫ్ అలీఖాన్ ఇంటిలో ఆయనపై కత్తి దాడి దిగ్భ్రాంతికి గురైనట్లు చెప్పారు. ఆయనకు ప్రాణాపాయం లేదన్న వార్త ఉపశమనం కలిగించిందన్నారు.

వీలైనంత త్వరగా ఆయన పూర్తిగా కోలుకుని సాధారణ స్థితికి రావాలని ప్రార్థిస్తున్నట్లు చెప్పారు. అయితే ఈ ఘటనతో మహారాష్ట్రలో శాంతిభద్రతల పరిస్థితి దిగజారినట్లు తేటతెల్లం చేస్తున్నట్లు చెప్పారు. అటు మహారాష్ట్ర కాంగ్రెస్ చీఫ్ నానా పటోల్.. సైఫ్‌పై దాడి ఘటనతో మహారాష్ట్రలో శాంతి భద్రతలు క్షీణించాయని స్పష్టం చేస్తున్నాయని ఆరోపించారు.

కాగా గుర్తు తెలియని వ్యక్తి చేతిలో ఇంట్లో దాడికి గురైన సైఫ్ అలీఖాన్‌కు వెన్నెముక, మెడ, ఎడమ చేతికి గాయాలయ్యాయి. లీలావతి ఆస్పత్రిలో ఆయన సర్జరీ చేశారు. సైఫ్‌పై దాడి చేసిన వ్యక్తికి సంబంధించిన ఫొటోలను ముంబై పోలీసులు విడుదల చేశారు. ఆ వ్యక్తి కోసం పోలీసులు ముమ్మర దర్యాప్తు చేస్తున్నారు

# కొత్త రేషన్ కార్డుకు దరఖాస్తు చేసుకోండిలా.. అర్హతలు ఇవే..!




రాష్ట్రంలోని లక్షలాది ప్రజలు ఎప్పటి నుంచో కొత్త రేషన్ కార్డుల కోసం ఎదురుచూస్తున్నారు. వారందరికీ ప్రభుత్వ శుభవార్త చెప్పింది. ఈ నెల 26 అంటే, గణతంత్ర దినోత్సవం రోజు నుంచి పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలో కొత్త రేషన్ కార్డులు జారీ కానున్నాయి. అయితే, తెలంగాణలో ఇటీవలె కొత్త రేషన్ కార్డులకు సంబంధించిన మార్గ దర్శకాలను కూడా ప్రభుత్వం విడుదల చేసింది. ఇక్కడ కొన్ని ముఖ్యమైన అంశాలను పరిశీలిద్దాం..

1. ముసాయిదా జాబితాను గ్రామసభ, వార్డులో ప్రదర్శిస్తారు. లబ్ధిదారుల పేర్లను చదివి వినిపించి చర్చించిన తర్వాత ఆమోదిస్తారు.
2. దరఖాస్తులను నిశితంగా పరిశీలించిన తర్వాత.. కుల గణన సర్వే ఆధారంగా రేషన్ కార్డులు లేని కుటుంబాల జాబితాను జిల్లా కలెక్టర్, జీహెచ్ఎంసీ కమిషనర్‌కు పంపిస్తారు.
3. మీసేవా సర్వీస్ ఫారమ్‌లపై క్లిక్ చేస్తే.. అక్కడ వివిధ విభాగాల ఫారంలు కనిపిస్తాయి.
అప్పుడు పౌర సరఫరాల శాఖ ఎంపికపై క్లిక్ చేయాలి.
4. మంత్రివర్గ ఉపసంఘం సిఫారసులకు అనుగుణంగా కొత్త రేషన్ కార్డుల లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ జరగనుంది.
5. ఆహార భద్రత కార్డుల్లో కుటుంబ సభ్యుల చేర్పులు, మార్పులు జరగనున్నాయి. అర్హత కలిగిన కుటుంబాలకు ఈ నెల 26 నుంచి కొత్త రేషన్ కార్డులు జారీ చేయనున్నారు.
6. దరఖాస్తుదారు పేరు, వయస్సు, లింగం, తండ్రి, పేరు, చిరునామా వివరాలతో సహా.. మొబైల్ నంబర్, అవసరమైన అన్ని సమాచారాన్ని దరఖాస్తు ఫారమ్‌లో పూరించాలి. అర్హత వివరాలు, జిల్లా, ప్రాంతం, కుటుంబ సభ్యుల సంఖ్య, కుటుంబం ఆదాయం మొదలైన వివరాలు నమోదు చేయాలి.
7. మండల స్థాయిలో ఎంపీడీవో, యూఎల్‌బీలో మున్సిపల్ కమిషనర్ ఈ ప్రక్రియకు బాధ్యులుగా వ్యవహరిస్తారు.
8. ఆహార భద్రతా కార్డ్ కోసం దరఖాస్తు ఆప్షన్ కనిపిస్తుంది. దానిపై క్లిక్ చేయాలి. దరఖాస్తు ఫారమ్‌ను డౌన్‌లోడ్ చేసిన తర్వాత.. ప్రింట్ అవుట్ తీసుకోవాలి.
9. రేషన్ కార్డు కోసం దరఖాస్తు చేసుకోవాలనుకుంటే.. ముందుగా దరఖాస్తు ఫారమ్ నింపాలని అధికారులు ప్రాథమికంగా చెబుతున్నారు. దరఖాస్తు ఫారం మీసేవా కేంద్రంలో లేదా మీసేవా అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంటుందని అంటున్నారు.
10. అన్ని పత్రాలను జతచేసి, దరఖాస్తు ఫారమ్‌ను నిర్ణీత రుసుముతో మీసేవా కేంద్రంలో సమర్పించాలి. అక్నాలెడ్జ్ స్లిప్ తీసుకోవడం మర్చిపోవద్దు. దరఖాస్తు చేయడానికి.. నివాస రుజువు ధ్రువీకరణ పత్రం, ఆధార్ కార్డు జిరాక్స్, దరఖాస్తుదారుడి పాస్‌పోర్ట్ సైజు ఫోటో అవసరం ఉంటుందని అధికారులు ప్రాథమికంగా చెప్పారు. దీంట్లో ప్రభుత్వం మార్పులు, చేర్పులు చేసే అవకాశం కూడా ఉంది.

## తెలంగాణ నుంచి మరో పాదయాత్రకు రాహుల్ గాంధీ శ్రీకారం.. ఎక్కడి నుంచంటే?

తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టిపిసిసి) నిర్ణయం తీసుకుంది. రాజ్యాంగాన్ని పరిరక్షించడంపై దృష్టి సారించిన పిఎసి ఏడాది పొడవునా నిరసన కార్యక్రమాన్ని కొనసాగించాలని భావిస్తోంది. ఈ నేపథ్యంలోనే తెలంగాణ ర్యాలీలో నిర్వహించ తలపెట్టిన ర్యాలీలో ఎఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ పాల్గొనాలని కోరింది. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీ పర్యటనలో భాగంగా కీలక సమావేశం జరిగింది. సీఎం రేవంత్ సహా రాష్ట్ర కాంగ్రెస్ ముఖ్య నేతలతో కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ నివాసంలో కీలక భేటీ జరిగింది. రేవంత్ రెడ్డితోపాటు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, దామోదర రాజనర్సింహ, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, సీతక్క, కొండా సురేఖ తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు. సుమారు గంటన్నరపాటు రాష్ట్రానికి సంబంధించిన వివిధ అంశాలపై కేసీ వేణుగోపాల్‌తో చర్చించారు.

బుధవారం జరిగిన సమావేశంలో తెలంగాణ ర్యాలీకి సంబంధించిన వివరాలను ఖరారు చేయాలని కోరింది. అనంతరం మీడియాతో మాట్లాడిన మహేష్ కుమార్ గౌడ్ ఖమ్మం లేదా సూర్యాపేటలో భారీ బహిరంగ సభ నిర్వహించాలని, అక్కడ రాహుల్ గాంధీ కీలక ప్రసంగం చేయాలని కోరినట్లు తెలిపారు. నెలాఖరులోగా ప్రభుత్వ సంస్థలతోపాటు ప్రభుత్వ సంస్థల్లో నామినేటెడ్ పోస్టులను భర్తీ చేస్తామని మహేష్ గౌడ్ తెలిపారు. అయితే, చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న మంత్రివర్గ విస్తరణపై వ్యాఖ్యానించడానికి నిరాకరించిన ఆయన, తుది నిర్ణయం పార్టీ హైకమాండ్, ముఖ్యమంత్రిదేనని పేర్కొన్నారు. టీపీసీసీ నూతన కార్యవర్గం ఏర్పాటుపైనా సమావేశంలో చర్చించారు. ప్రజల్లో చురుగ్గా పని చేసే నాయకులకే డీసీసీ అధ్యక్ష పదవులు వచ్చేలా చూస్తామన్నారు.

## 15 నెలల యుద్ధానికి స్వస్తి.. ఇజ్రాయెల్-హమాస్ మధ్య కుదిరిన ఒప్పందం

**ఇజ్రాయెల్ :** ఇజ్రాయెల్-హమాస్ మధ్య 15 నెలలుగా జరుగుతున్న యుద్ధానికి ఫుల్‌స్టాప్ పడింది. ఇరు దేశాలు శాంతి ఒప్పందానికి అంగీకరించాయి. గాజాలో కాల్పుల విరమణకు అంగీకరించిన ఇజ్రాయెల్ తమ దళాలను వెనక్కి తీసుకునేందుకు ఓకే చెప్పగా, తమ అధీనంలో ఉన్న బందీలను విడిచిపెట్టేందుకు హమాస్ మిలిటెంట్ గ్రూప్ అంగీకరించడంతో కథ సుఖాంతమైంది.

ఈజిప్ట్, ఖతర్, ఇజ్రాయెల్‌తో కలిసి తాము కొన్ని నెలలపాటు జరిపిన దౌత్యం అనంతరం ఇజ్రాయెల్, హమాస్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందం కుదిరినట్టు అమెరికా అధ్యక్షుడు బైడెన్ తెలిపారు. ఈ ఒప్పందంతో గాజాలో పోరాటాన్ని ఇజ్రాయెల్ నిలిపివేస్తుందని పేర్కొన్నారు. 15 నెలలపాటు హమాస్ చెరలో బందీలుగా ఉన్నవారు ఈ ఒప్పందంతో విడుదల కానున్నారు. తొలుత ఆరు వారాలపాటు కుదిరిన ఒప్పందం ఈ నెల 19 నుంచి అమల్లోకి రానుంది.

మొత్తం మూడు దశలుగా ఈ ఒప్పందం అమలవుతుంది. గాజా నుంచి ఇజ్రాయెల్ తమ దళాలను ఉపసంహరించుకోవడంతోపాటు తమ జైళ్లలో మగ్గుతున్న హమాస్ ఉగ్రవాదులను విడిచిపెట్టడం విడతల వారీగా జరగనుంది. ప్రతిగా తమ వద్ద బందీలుగా ఉన్న వారిని హమాస్ విడిచిపెట్టనుంది. ఒక్కో దశలో ఒక్కో ఒప్పందం అమలవుతుంది. ఇరు దేశాల మధ్య ఈ శాంతి ఒప్పందంలో బైడెన్ కీలకంగా వ్యవహరించారు. యుద్ధానికి శాశ్వతంగా ముగింపు పలకడంపై వచ్చే ఆరు నెలల్లో ఇజ్రాయెల్ చర్చలు జరపనుంది. అవసరమైన ఏర్పాట్లు చేయనుంది.

## పార్టీ ఫిరాయింపులపై సుప్రీం కోర్టుకు బీఆర్ఎస్

పిటిషన్ దాఖలు చేసింది. ఈ మేరకు రెండు పిటిషన్లు వేసింది. ఏడుగురు ఎమ్మెల్యేల అనర్హతపై రిట్ పిటిషన్ దాఖలు చేసింది. పోచారం శ్రీనివాస్ రెడ్డి, కాలె యాదయ్య, సంజయ్, కృష్ణమోహన్, మహిపాల్‌రెడ్డి, ప్రకాష్‌గౌడ్, గాంధీపై రిట్ పిటిషన్ వేసిన బీఆర్ఎస్.. దానం నాగేందర్, తెల్లం వెంకట్రావు, కడియం శ్రీహరిలపై స్పెషల్ లీవ్ పిటిషన్ వేసింది. దీనిపై మాజీమంత్రి హరీష్‌రావు ఢిల్లీ చేరుకుని న్యాయనిపుణులతో చర్చిస్తున్నారు.

తెలంగాణలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ తరుపున గెలిచిన ఎమ్మెల్యేల్లో 10 మంది కాంగ్రెస్‌లో చేరారు. వీరిని అనర్హులుగా ప్రకటించాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు పాడి కౌశిక్ రెడ్డి, కేపీ వివేకానంద హైకోర్టును ఆశ్రయించారు. పార్టీ మారిన ఎమ్మెల్యేలను తక్షణమే అనర్హులుగా ప్రకటించాలని స్పీకర్‌కు ఆదేశాలు జారీ చేస్తూ హైకోర్ట్ సింగిల్ జడ్జ్ తీర్పునిచ్చారు. సింగిల్ జడ్జి తీర్పుపై శాసనసభ సెక్రెటరీ హైకోర్ట్ ప్రత్యేక బెంచ్‌ని ఆశ్రయించారు. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలపై ఎప్పుడైనా చర్య తీసుకునే అధికారం స్పీకరుకి ఉందని, టైమ్ బౌండ్ ఏమీ లేదని ప్రత్యేక బెంచ్ తీర్పు ఇచ్చింది. అయితే ఇప్పటి వరకు స్పీకర్ ఎలాంటి నిర్ణయం తీసుకోక పోవడంతో పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలపై బీఆర్ఎస్ అధిష్టానం సుప్రీంకోర్టును ఆశ్రయించింది. పార్టీ మారిన ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు మాజీమంత్రి ప్రశాంత్ రెడ్డి. కరీంనగర్ జిల్లా సమీక్షా సమావేశంలో తనది కాంగ్రెస్ పార్టీ అని జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ చెప్పారని.. దీన్ని పరిగణనలోకి తీసుకుని స్పీకర్ ఆయనపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## నేడు చంద్రబాబు కేబినెట్ సమావేశం

వెలగపూడి – ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన తేంధ్రప్రదేశ్ మంత్రివర్గం సమావేశం కానుంది.. ఉదయం 11 గంటలకు సచివాలయంలో కేబినెట్ సమావేశం జరగనుంది. ఈ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకోనున్నారు. ముఖ్యంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకం అమలుతో పాటు ఇతర సంక్షేమ కార్యక్రమాలకు సంబంధించి చర్చించే అవకాశముంది. ముఖ్య మంత్రి చంద్రబాబు దావోస్ పర్యటనపై కూడా ఏపీ కేబినెట్‌లో చర్చిస్తారు. తెలంగాణ ప్రభుత్వం బానకచర్ల ప్రాజెక్ట్ పై అభ్యంతరాలు వ్యక్తం చేసిన విషయం విదితమే. కాగా.. ఎజెండా తర్వాత ఈ అంశంపై కూడా కేబినెట్ లో చర్చ జరిగే అవకాశం ఉందంటున్నారు. రైతు భరోసా హామీల అమలుపై చర్చించే అవకాశముంది. ఇక, పలు కంపెనీలకు భూములు కేటాయింపులకు ఆమోద ముద్ర వేసే ఛాన్స్ ఉంది.. మద్యం దుకాణాల్లో గీత కార్మికులకు 10శాతం కేటాయింపు అంశంపై చర్చించి ఓ నిర్ణయానికి రాబోతున్నారు.. గీత కార్మికులకు ఇచ్చే షాపులకు సంబంధించి కేబినెట్ ఆమోదం తెలిపే అవకాశముంది. మరోవైపు కేబినెట్ భేటీ అనంతరం.. మంత్రులతో తాజా రాజకీయ పరిణామాలు, ఇతర అంశాలపై కూడా ముఖ్యమంత్రి చర్చించే అవకాశం ఉంది.

## ఈ నెల 18న చంద్రబాబు ఇంటికి వెళ్తున్న అమిత్ షా

ఏపీలో కూటమి ప్రభుత్వం కొలువైన నేపథ్యంలో... రాష్ట్రంలో బీజేపీ అగ్రనేతలు, కేంద్ర మంత్రుల పర్యటనలు కొనసాగుతూ ఉన్నాయి. ఇటీవలే ప్రధాని నరేంద్ర మోదీ కూడా ఏపీలో పర్యటించి, పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. ఈ క్రమంలో కేంద్ర హెూంమంతి అమిత్ షా ఏపీకి వస్తున్నారు. ఈ నెల 18న అమిత్ షా ఏపీకి వస్తున్నారు. ఈ విషయాన్ని రాష్ట్ర బీజేపీ అధికారికంగా ప్రకటించింది. తన పర్యటనలో భాగంగా... ఈ నెల 18న (శనివారం) అమిత్ షా ఏపీకి చేరుకుంటారు. ఆ రాత్రి ఉండవల్లిలోని చంద్రబాబు నివాసంలో ఆయనతో భేటీ అవుతారు. అమిత్ షాకు చంద్రబాబు హైలెవెల్ డిన్నర్ ఇవ్వబోతున్నారు. అనంతరం విజయవాడలోని హెూటల్లో బస చేస్తారు. 19న గన్నవరం సమీపంలో నిర్మించిన ఎన్డీఆర్ఎఫ్ , ఎన్ఐడీఎం కార్యాలయాలను ఆయన ప్రారంభిస్తారు. అక్కడ ఏర్పాటు చేసిన సభలో ప్రసంగిస్తారు. ఈ కార్యక్రమం ముగిసిన తర్వాత చంద్రబాబు దావోస్ పర్యటనకు బయల్దేరుతారు.

## కేసుల విషయంలో లైడిటెక్టర్ పరీక్ష - రేవంత్‌కు కేటీఆర్ సవాల్

బయటకు వచ్చిన కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. సిఎం రేవంత్ రెడ్డిపై ఏసీబీ, ఈడీ కేసులు ఉన్నాయని చెప్పి.. తనపై కూడా ఏసీబీ, ఈడీ కేసులు నమోదు చేయించి, కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని కేటీఆర్ మండిపడ్డారు. ఈ కేసుల్లో వాస్తవాలు ఏంటో ప్రజలకు తెలియజేసేందుకు తాను లై డిటెక్టర్ పరీక్షకు సిద్ధం.. రేవంత రెడ్డి సిద్ధమా..? అని సవాల్ విసిరారు. తమపై ఉన్న కేసులకు సంబంధించి తామిరువురం ఒకేచోట కూర్చొని అధికారులు, ప్రజలు చూస్తుండగా ప్రశ్నిస్తే%ౌ% అప్పుడు దొంగ ఎవరో తేలుతుందన్నారు. జుబ్లీహిల్స్‌లోని రేవంత్ రెడ్డి ప్యాలెస్‌లో అయినా లేదా న్యాయమూర్తి ఇంట్లో అయినా లేదా కోర్టులో అయినా లైడిటెక్టర్ పరీక్షలకు తాను సిద్ధమన్నారు. మీరు సిద్ధమేనా? అని సవాల్ చేశారు. తమకు జడ్జిలు, కోర్టులపై నమ్మకం ఉందన్నారు. తాను తప్పు చేయలేదు%ౌ% చేయబోనని స్పష్టం చేశారు. తప్పు చేశానని నిరూపిస్తే ఏ శిక్షకైనా సిద్ధమన్నారు.

## సాగుకు పనికొచ్చే భూములన్నిటికీ రైతు భరోసా- తాసిల్దార్ నరేష్



**: సత్యమేవ జయతే: రేగోడు**సాగుకు పనికొచ్చే భూములన్నిటికీ రైతు భరోసాను ప్రభుత్వం అందిస్తుందని రేగోడు తాసిల్దార్ నరేష్ అన్నారు. గురువారం మండలంలోని ఆర్ ఇటిక్యాల, మర్పల్లి, గజవాడ, పోచారం, వెంకటాపురం గ్రామలలో రెవెన్యూ అధికారులు , వ్యవసాయ అధికారులు రైతు భరోసా ఫీల్డ్ పైన భూములను పరిశీలించడం జరిగిందని తాసిల్దార్ నరేష్ అన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ నరేష్, ఏవో జావిద్, వ్యవసాయ సిబ్బంది రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## మార్డి రాపర్తి గ్రామలలో పలు కుటుంబాలను పరామర్శించిన మాజీ శాసనసభ్యులు





**సత్యమేవజయతే నారాయణఖేడ్**కల్హేర్ మండలం మార్డి గ్రామానికి చెందిన జుమ్మ లచవ్వ గారు ఇటీవల మరణించిన విషయం తెలుసుకుని వారి కుమారులు సాయిగొండ విట్టల్ నారాయణ గార్లకు పరామర్శించి వారి కుటుంబసభ్యులకు సానుభూతి తెలిపి మనోధైర్యం తెలిపడంము జరిగింది ఇదే గ్రామానికి చెందిన కసగల్ల సాయవ్వ గారి కుమారుడు ప్రేమ్ ఇటీవల మరణించిన విషయం వారి ఇంటికి కూడా వెళ్ళడం జరిగింది అలాగే రాపర్తి గ్రామానికి చెందిన పునాది విట్టవ్వ మరియు నరసవ్వ ఇటీవల మరణించిన విషయం తెలుసుకుని వారి కుమారులను పరామర్శించి మనోదైర్యం తెలిపిన నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి వారితో పాటు మండల పార్టీ అద్యక్షులు రాంసింగ్ మాజీ జడ్పీటీసీ నర్సింహారెడ్డి మాజీ జిల్లా కో ఆప్షన్ మెంబర్ అలీ బిఆర్ఎస్ సీనియర్ నాయకులు జనార్ధన్ సార్ కరణం రాజు పటేల్ రాపర్తి మాజీ సర్పంచ్ శ్యామ్,పరాందామ్, ప్రశాంత్ సాగర్ భూమయ్య భీమయ్య వడ్ల వేంకట్ బొమ్మల రాంలు మెదరి రాజు పందిరి భద్రయ్య,లక్ష్మయ్య,అంజయ్య ప్రశాంత్ సాగర్ తదితరులున్నారు.

## పుట్టినరోజు వేడుకలకు హాజరై చిన్నారుడిని ఆశీర్వదించిన కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా అధ్యక్షురాలు రేగా కళ్యాణి,,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చిటమట రఘు, కాంగ్రెస్ నాయకులు...



**సత్యమేవ జయతే- ఏటూరు నాగారం** గురువారం అనగా ఈరోజున మంత్రి సీతక్క గారి ఆదేశాల మేరకు, జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ గారి సూచనల మేరకు ఏటూరునాగారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చిటమట రఘు గారి అధ్యక్షతన ఏటూరునాగారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకురాలు ఎంపెల్లి రమ గారి మనవడు మేఘన్స్ తేజ పుట్టినరోజు వేడుకలకు కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా అధ్యక్షురాలు రేగ కళ్యాణి ముఖ్య అతిథులుగా మండల కాంగ్రెస్ నాయకులతో హాజరై చిన్నారుడిని ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు చిటమట రఘు, తెలంగాణ రాష్ట్ర రవాణా శాఖ డైరెక్టర్ వసంత శ్రీనివాస్,జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎండి అయూబ్ ఖాన్, జిల్లా అధికార ప్రతినిధి ముక్కెర లాలయ్య, పిఎసిఎస్ వైస్ చైర్మన్ చెన్నూరి బాలరాజు, మండల ప్రధాన కార్యదర్శి వావిలాల ఎల్లయ్య,జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి ఎండి గౌస్ పాషా, మండల యూత్ అధ్యక్షుడు గద్దల నవీన్, టౌన్ యూత్ అధ్యక్షుడు బండారి లక్కీ,మండల మహిళా కోర్డినేటర్ గికూరు భాగ్య,మాజీ వార్డ్ మెంబెర్ చిక్కుల మానస,గ్రామ కమిటీ అధ్యక్షులు గార మహేష్,తెల్లం నాగమణి, కొమరం లక్ష్మీకాంత, పోశెట్టి అనసూర్య,బంటు ఉదయ,కొప్పుల సరిత, భరత్ తదితరులు పాల్గొన్నారు.

# నాలుగు ప్రతిష్ఠాత్మక పథకాల అమలుకు సర్వే షురూ





### అర్హులెవరూ కూడా ఎటువంటి ఆందోళన చెందవద్దు

### విడతల వారీగా లబ్ధిదారులను గుర్తిస్తాం

### రామాయణపేట, క్యాట్రీయాల్ మున్సిపాలిటీ,కట్ర్యాలలిగ్రామం లో సర్వే తీరును పరిశీలన

### జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

**సత్యమేవ జయతే:మెదక్** జిల్లా వ్యాప్తంగా రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, నూతన ఆహార భద్రతా కార్డులు మరియు ఇందిరమ్మ ఇండ్లుకు లబ్ధిదారుల ఎంపికనాలుగు ప్రతిష్ఠాత్మక పథకాల అమలుకు సర్వే ప్రారంభం అయినట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు.

గురువారం మెదక్ జిల్లా రామాయంపేటలో జిల్లా కలెక్టర్ విస్తృతంగా పర్యటించారు. రామాయంపేట మండలం కాట్రియాల్,రామాయంపేట మున్సిపాలిటీ పరిధిలో రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, నూతన ఆహార భద్రతా కార్డులు మరియు ఇందిరమ్మ ఇండ్లుకు విచారణ ప్రక్రియను జిల్లా కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి సర్వే తీరును పరిశీలిస్తూ, ఇంట్లో సభ్యులతో మాట్లాడారు. ఇంట్లో ఎంత మంది ఉంటారు? ఏం జీవనం సాగిస్తారు? పొలం ఉందా? ఎన్ని ఎకరాలు ఉంది? వంటి తదితర వివరాలను సేకరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి నిరుపేదకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించే దిశగా జిల్లా యంత్రాంగం పనిచేస్తుందన్నారు.

లబ్ధిదారుల ముసాయిదా జాబితా తయారీకి నిరుపేదల గుర్తింపుకు సర్వే ప్రక్రియలో పారదర్శకంగా వ్యవహరిస్తున్నట్లు చెప్పారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన నాలుగు పథకాల అమలుకు జిల్లాలో సర్వే ప్రక్రియ ప్రారంభమైందని తెలిపారు. ఈ సర్వేలో భాగంగా పర్యవేక్షణకు అన్ని మండలాలకు ప్రత్యేక అధికారులను నియమించగా, విచారణా బృందాలు క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ వివరాలను సేకరిస్తున్నాయని ఆయన వివరించారు. సర్వే నిర్వహణ ద్వారా పథకాల అమలకు లబ్ధిదారులను ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు. సర్వే నిర్వహణకు ప్రజల సహకారం అందించాలని ఆయన సూచించారు. ప్రభుత్వం ప్రకటించిన నాలుగు పథకాల లబ్ధి ప్రతి కుటుంబానికి అందేలా చర్యలు తీసుకోవడం ప్రధాన లక్ష్యంగా పెట్టుకున్నామని ఆయన స్పష్టం చేశారు. సర్వే తీరును పరిశీలించిన కలెక్టర్ అభినందించారు. రైతు భరోసాకు సాగులో ఉన్న భూముల వివరాలు నమోదుకు వ్యవసాయ, రెవెన్యూ అధికారులు సంయుక్తంగా సర్వేలో పాల్గొంటున్నారని తెలిపారు. వ్యవసాయానికి అనువుగా లేని భూములు అనగా నాలాలు, కన్వర్షన్ అయిన భూములు, రియల్ ఎస్టేట్ భూములు, మైనింగ్ చేస్తున్న భూములు, ప్రభుత్వం ప్రాజెక్టులు కొరకు తీసుకున్న భూములు తదితర వివరాలను ఎలాంటి పొరపాటుకు తావులేకుండా పకడ్బందీగా నమోదులు చేస్తున్నట్లు తెలిపారు. సర్వేలో ఏమైనా సమస్య వస్తుందా వస్తే కారణాలను వ్రాయాలని సూచించారు. 16 నుండి 20వ తేది వరకు సర్వే జరుగుతుందని, 21 నుండి 24వ తేది వరకు గ్రామసభలు నిర్వహించి అర్హుల జాబితాను సిద్ధం చేయనున్నట్లు తెలిపారు. నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం సర్వే, గ్రామసభలు నిర్వహించాలని సూచించారు.మొదటి విడతలో నిరుపేదలకు ప్రాధాన్యం ఉంటుందని, అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతాయన్నారు. విడతల వారీగా లబ్ధిదారులను గుర్తించడం జరుగుతుందన్నారు. అర్హులెవరూ కూడా ఎటువంటి ఆందోళన చెందవద్దన్నారు.అయోమయానికి గురికాకుండా తప్పులకు ఆస్కారం ఇవ్వకుండా పారదర్శకంగా.. అత్యంత జాగ్రత్తగా నిర్దేశిత గడువు లోగా పూర్తిచేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట రామాయంపేట ప్రత్యేక అధికారి ఇరిగేషన్ ఈ ఈ శ్రీనివాస్, రామాయంపేట తాసిల్దార్ రజని, , మండల అభివృద్ధి అధికారి , ఆయా మండలాల, గ్రామాల, ఎంపీఓలు, ఆర్ఐలు, పంచాయతీ కార్యదర్శులు, సర్వేయర్ లు, ఇతర సంబంధిత అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం 48వ డివిజన్లో డివిజన్ కార్పొరేటర్ తోట గోవిందమ్మ గారితో రేషన్ కార్డుల లబ్ధిదారుల సర్వే

**సత్యమేవ జయతే- ఖమ్మం** ఖమ్మం 48వ డివిజన్ లో తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రతిష్టాత్మక పథకం నిరుపేద కుటుంబాల రేషన్ కార్డుల జారి ప్రక్రియలో భాగంగా ఖమ్మం కార్పొరేషన్ అధికారులు అర్హులైన లబ్ధిదారుల సర్వేను డివిజన్ కార్పొరేటర్ తోట గోవిందమ్మ గారి పర్యవేక్షణలో ఈరోజు ప్రారంభించడం జరిగింది. ఈ సర్వే నిమిత్తం అధికారులు మాట్లాడుతూ సర్వే పారదర్శకంగా ఎటువంటి అపోహలకు గురికాకుండా అర్హులైన లబ్ధిదారులకు తగు సమాచారాన్ని ఇచ్చి వారి ఇంటి వద్దనే పూర్తి సమాచారాన్ని సేకరిస్తామని లబ్ధిదారులు ఎటువంటి ఆందోళన చెందావలసిన అవసరం లేదని తెలియజేస్తూ ఈ సర్వే కార్యక్రమానికి ప్రజలందరూ పూర్తిస్థాయిలో సహకరించాలని కోరారు. ఈ సర్వే కార్యక్రమంలో డివిజన్ ఎక్స్ కార్పొరేటర్ తోట రామారావు, ఎక్స్ కౌన్సిలర్ వంగాల వెంకట్, డివిజన్ అధ్యక్షులు చేతి కృష్ణ, మైనారిటీ నాయకులు బాబా, డివిజన్ బాధ్యులు కిషన్ నాయక్, తోకల ప్రభాకర్ గుత్తి నవీన్, బాబి నిమ్మల నవీన్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



# ప్రభుత్వ పథకాలు అర్హులకు అందేలా చర్యలు తీసుకోవాలి.








### ప్రభుత్వ పథకాలు అర్హులకు అందేలా చర్యలు తీసుకోవాలి.

### -రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ

**సత్యమేవ జయతే- మెహబూబ్ నగర్** ప్రభుత్వ పథకాలు అర్హులకు అందేలా చర్యలు తీసుకోవాలని తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అధికారులను ఆదేశించారు. గురువారం రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల పథకాల అమలు పై మహబూబ్ నగర్ జిల్లా కలెక్టర్ గారి కార్యాలయం లో మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా ప్రజాప్రతినిధుల సమన్వయ సమావేశం లో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు కూడా ఈ సమావేశంలో పాల్గొన్నారు.

ఈ సమాజంలో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి మాట్లాడుతూ మంత్రిఉమ్మడి పాలమూరు పరిధిలోని ఐదు జిల్లాల్లో ప్రతి నియోజకవర్గంలో రెండు గ్రామాల్లో ఆయన పర్యటిస్తానని అన్నారు. ఇందిరమ్మ కమిటీలు, జిల్లా అధికారులు ప్రజాప్రతినిధులు గ్రామ సభలో పాల్గొని క్షేత్రస్థాయిలో పరిశీలనకు వచ్చిన అంశాలను ప్రభుత్వం దృష్టికి తీసుకురావాలని ప్రభుత్వ అధికారులను ఆదేశించారు.సమస్యలు పరిష్కరించేందుకు ప్రజా ప్రతినిధులు, అధికారులు చొరవ చూపాలని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా అమలు చేయబోయే నాలుగు సంక్షేమ పథకాలను పారదర్శకంగా అమలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు.

ప్రభుత్వ పథకాలు అర్హులకు ందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలి సూచించారు.ఈ సమన్వయ సమావేశంలో ఎం.ఎల్.సి కూచు కుళ్ళ దామోదర్ రెడ్డి, శాసన సభ్యులు జాన పల్లి అనిరుధ్ రెడ్డి(జడ్చర్ల), జి.మధు సూదన్ రెడ్డి(దేవరకద్ర), కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి( నాగర్ కర్నూల్), వాకిటి శ్రీ హరి (మక్తల్), మేఘా రెడ్డి (వన పర్తి), రాష్ట్ర మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్, స్పెషల్ ఆఫీసర్ జి.రవి నాయక్, జిల్లా కలెక్టర్ లు విజయేందిర బోయి(మహబూబ్ నగర్), బదావత్ సంతోష్(నాగర్ కర్నూల్), బి.ఎం.సంతోష్ (గద్వాల) ఆదర్శ్ సురభి (వన పర్తి), అదనపు కలెక్టర్ లు, జిల్లా అధికారులు, మండల ప్రత్యేక అధికారులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి పథకాల అమలు కు సంబంధించి ప్రణాళిక ప్రకారం ప్రత్యేక బృందాల సర్వేలు పకడ్బందీగా నిర్వహించాలి

### సంగారెడ్డి జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి

**సత్యమేవ జయతే- సదాశివపేట్** ఈ నెల 26 నప్రారంభించుకోబోతున్న నాలుగు పథకాల అమలుకు సంబంధించి క్షేత్రస్థాయి పరిశీలనలో ఖచితమైన ప్రణాళిక ప్రకారం పకడ్బందీగా ప్రభుత్వం నిర్దేశించిన టైమ్ లైన్ లోగా పూర్తి చేయాలనీ జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అన్నారు . గురువారం సదాశివపేట మండలం ఆరూర్ గ్రామంలో రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, నూతన రేషన్ కార్డుల మంజూరు, ఇందిరమ్మ ఇండ్ల , సర్వే ప్రక్రియను జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు క్షేత్రస్థాయి లో పరిశీలించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, నూతన రేషన్ కార్డుల మంజూరు, ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపు పథకాలను ప్రతిష్టాత్మకంగా అమలు చేసేందుకు నిర్ణయించింది. అర్హులైన ప్రతి ఒక్కరికి పథకాల అమలు కు సంబంధించి ప్రణాళిక ప్రకారం ప్రత్యేక బృందాల సర్వేలు పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు, క్షేత్రస్థాయిలో ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు పారదర్శకంగా అందించేందుకు జిల్లా యంత్రాంగం అహర్నిశలు కృషి చేయాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ సూచించారు. ఈ పథకాలు అమలు కై నేటి నుండి 20 వరకు క్షేత్రస్థాయిలో సర్వే నిర్వహిస్తారని, గ్రామ సభలు ఈ నెల 21 నుండి 24 వరకు, డేటా ఎంట్రీ ఈ నెల 21 నుండి 25 వరకు, ఏర్పాటు చేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు . ప్రభుత్వం ఈనెల 26వ తేదీన గణతంత్ర దినోత్సవం సందర్భంగా అమలు చేస్తున్న పథకాలలో అర్హులైన లబ్ధిదారుల జాబితాను రూపొందించడంలో క్షేత్రస్థాయి అధికారులు సమన్వయంతో పని చేయాలని తెలిపారు. ప్రజా సంక్షేమ పథకాల అమలు ద్వారా జిల్లాలోని అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి పథకాల ఫలాలు అందేలా అధికారులు కృషి చేయాలని తెలిపారు.అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్లు, రైతు భరోసా ను అందించేందుకు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. రైతు భరోసా పథకానికి అర్హులైన వారి జాబితా తయారు చేయాలని, సాగుకు యోగ్యంగా ఉండే భూముల వివరాలతో జాబితా తోపాటు , సాగుకు యోగ్యం కానీ భూములు వివరాలను కూడా తయారు చేయాలని అన్నారు . రేషన్ కార్డుల కొరకు వచ్చిన దరఖాస్తుదారుల పూర్తి వివరాలను నమోదు చేయాలని, నూతన కార్డుల కొరకు అర్హత గల వారి జాబితాను రూపొందించాలని, రేషన్ కార్డుల కొరకు పేర్ల తొలగింపులు, చేర్పులు, వారి ఆదాయ వివరాలు నమోదు చేయాలని తెలిపారు. గ్రామీణ ప్రాంతాలలో ఉన్నవారి వార్షిక ఆదాయం 1 లక్ష 50 వేల రూపాయలు, పట్టణ ప్రాంతాల వారికి 2 లక్షల రూపాయలకు మించి ఉండకూడదని తెలిపారు. భూమిలేని నిరుపేదలు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో కనీసం 20 రోజులపాటు పని దినాలు ఉన్న వారి వివరాలతో అర్హుల జాబితా రూపొందించాలని, ఉపాధి హామీ కూలీల ఆధార్ కార్డును అనుసంధానం చేయడం జరిగిందని తెలిపారు. ఈకార్యక్రమంలో ఆర్ డి ఓ రవీందర్ రెడ్డి , తహసీల్దార్ సరస్వతి , ఎంపీడీఓ లక్ష్మి ,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు .







# 13 మంది ఏఎస్ఐ లకు ఎస్ఐలుగా పదోన్నతి..

### పదోన్నతి ద్వారా మరింత బాధ్యత పెరుగుతుంది

### - పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్


**సత్యమేవ జయతే- రామగుండం** రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధి లో ఏఎస్ఐ గాపనిచేస్తూ ఎస్ఐ గా పదోన్నతి పొందిన 13 మంది అధికారులకు రామగుండం పోలీస్ కమీషనర్ శ్రీనివాస్ ,(ఐజి) వారి కార్యాలయంలో అభినందించి వారి ర్యాంక్ పదోన్నతి చిహ్నంను అలకరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ.... పోలీసు శాఖలో పదోన్నతి ద్వారా స్థాయితో పాటు బాధ్యత పెరుగుతుందని, పెరిగిన బాధ్యతను క్రమశిక్షణాయుతంగా నిర్వహిస్తూ ప్రజలలో పోలీస్ శాఖ పట్ల నమ్మకాన్ని, గౌరవాన్ని పెంచే విధంగా ఉండాలని సీపీ అన్నారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు కష్టపడి పనిచేసి పోలీసుశాఖకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. ప్రజలకు సేవ చేయడంలో ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని, కష్టపడి పని చేస్తే ఎప్పటికైనా మంచి గుర్తింపు లభిస్తుందని, ఇప్పటివరకు ఎలాంటి క్రమశిక్షణతో విదులు నిర్వహించారో అదేవిధంగా మిగతా సర్వీస్ పూర్తి చేసి మరిన్ని పదోన్నతులు పొందాలని సూచించారు. ప్రతి ఒక్కరు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని, ఆరోగ్యంగా ఉన్నప్పుడే కుటుంబ సభ్యులతో ఆనందంగా ఉంటాం, మానసికంగా శారీరకంగా ఒత్తిడిని దూరం చేయడానికి ప్రతి ఒక్కరూ శ్రమించాలని, మనం ఆరోగ్యంగా ఉంటే ఏదైనా సాధించవచ్చు అని ఈ సందర్భంగా సీపీ తెలియజేశారు ఈ కార్యక్రమంలో అడిషనల్



డిసిపి అడ్మిన్ సి రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్ర రావు, ట్రాఫిక్ ఏసీపీ నర్సింహులు, ఏఆర్ ఏ సి పి ప్రతాప్, సుందర్ రావు , రామగుండం పోలీస్ కమీషనరేట్ పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షులు బోర్లాకుంట పోచలింగం పాల్గొన్నారు.

## పార్కింగ్ స్థలం లేకపోతే కార్లు అమ్మొద్దు

## -మహారాష్ట్ర ప్రభుత్వం కొత్త రూల్



**సత్యమేవ జయతే- మహారాష్ట్ర** రాష్ట్రంలో పెరుగుతున్న వాహనాల రద్దీని అరికట్టడానికి కొత్త ప్రతిపాదనను తెరపైకి తీసుకువచ్చిన మహారాష్ట్ర ప్రభుత్వంఇకపై పార్కింగ్ స్థలం ఉన్న వారికి మాత్రమే కార్లు అమ్మాలనే నిబంధనలను అమలులోకి తీసుకురావడానికి చర్యలు తీసుకుంటున్నట్లు ప్రకటించిన రవాణా శాఖ మంత్రి ప్రతాప్ సర్నాయక్కార్లు కొనుగోలు చేసేటప్పుడు కొనుగోలుదారులు పార్కింగ్ స్థలానికి సంబంధించిన పత్రాలు సమర్పించాలని.. త్వరలో ఈ నిబంధన అమల్లోకి వస్తుందని అన్నారుఈ ప్రతిపాదనపై ప్రజల నుంచి విమర్శలు వచ్చే అవకాశం ఉందని.. మధ్యతరగతి ప్రజలు కార్లు కొనుగోలు చేయకూడదని తాము చెప్పట్లేదని.. అయితే దానికి అనుగుణంగా తగిన పార్కింగ్ స్థలాలను ఏర్పాటు చేసుకోవాలని అన్నారు..

## ఫిబ్రవరి 7న జరిగే లక్ష డప్పులు వేయి గళాల ఉద్యమం.



**సత్యమేవ జయతే - హైదరాబాద్** ఫిబ్రవరి 7న జరిగే లక్ష డప్పులు వేయి గళాల ఉద్యమానికి తన మద్దతును (బీసీల ప్రతినిధులు )తీన్మార్ మల్లన్న. వట్టె జానయ్య యాదవ్ గారితో కలిసి ప్రకటించిన %=% కృష్ణయ్య గారు

ఈరోజు హైదరాబాద్ లో జరిగిన సమావేశం లో ఆయన మాట్లాడుతూ ఫిబ్రవరి 7జరిగే లక్ష డప్పులు వేయి గళాల ఉద్యమానికి బీసీ ప్రజానీకం అంత తమకు మద్దతుగా ఉంటామని పిలుపునిచ్చారు ఈకార్యక్రమంలో బీసీ టైమ్స్ సూర్య గారు.సర్పంచ్ ల ఫోరమ్ అధ్యక్షులు బుమన్న గారు. గుజ్జ సత్యనారాయణ గారు. బైకాన్ శ్రీశైలం యాదవ్ గారు. తమ్మడబోయిన అర్జున్ గారు. తదితరులు పాల్గొన్నారు

## సీనియర్ కాంగ్రెస్ నాయకులను పరామర్శించిన డీసీసీ ప్రధాన కార్యదర్శి మరియు జిల్లా నాయకులు



**సత్యమేవజయతే నారాయణఖేడ్**నారాయణఖేడ్ మండలం పంచాగామ గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు వడ్ల సత్తయ్య చారి అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలుసుకోనీ వారి పార్థివా దేహానీకి నివాళులు తెలిపి వారి కుమారుడు బ్రహ్మయ్య చారికీ మరియు కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం కల్పించి అంత్యక్రియలో పాల్గొన్న పట్లోల చంద్రశేఖర్ రెడ్డి డీసీసీ ప్రధాన కార్యదర్శి పట్లోల సుధాకర్ రెడ్డి జిల్లా నాయకులు వారితో పాటు గ్రామస్తులు ఇతర నాయకులు పాల్గొన్నారు

## ఎస్బిఐ ఏటీయం వాహానం పై దాడి





**సత్యమేవజయతే నాగల్గిద్దా**కర్ణాటక రాష్ట్రంలోని బీదర్ లోని కలెక్టర్ కార్యాలయానికి కూతవేటు దూరంలో పట్టపగలే ఎస్బిఐ బ్రాంచ్ ఏటిఎంలో డబ్బులు పెట్టడానికి వాహనంలో డబ్బులు తీసుకొచ్చిన సిబ్బందిపై మోటారు బైక్ పై వచ్చిన దుండగులు ముఖం పై కారం పొడి చల్లి వారిపై కాల్పులు జరిపినారు ఈ కాల్పుల్లో ఓ సెక్యూరిటీ గార్డు మరణించారు మిగతా వారికి బుల్లెట్ గాయాలయ్యాయి అనంతరం దుండగులు 93లక్షల నగదు పెట్టెతో బైక్ పై పారిపోయినారు నిందితుల కోసం పోలీసులు గాలింపు చర్యలు చేపట్టినారు.

## ఏఎస్ఐ.ఎం ఏ . సాజిద్ కు సబ్ ఇన్స్పెక్టర్ పదోన్నతి

### - జిల్లాఎస్పీ చెన్నూరి రూపేష్




**సత్యమేవ జయతే -సంగారెడ్డి**ఉమ్మడి మెదక్ జిల్లాలో 1999లో కానిస్టేబుల్ గా విధుల్లో చేరిన ఎంఏ సాజీద్ వివిధ పోలీస్ స్టేషన్లో కానిస్టేబుల్ గా విధులు నిర్వహించి ప్రభుత్వ పదోన్నతి ఏఎస్ఐ గా ప్రమోషన్ పొంది విధులు నిర్వహించిన ఎంఏ సాజిత్ కు గురువారం సంగారెడ్డి జిల్లా పోలీస్ సూపర్డెంట్ సబ్ ఇన్స్పెక్టర్ గా గుర్తింపు పత్రం అందజేశారు.

### అచ్చంపేటలో ఉద్రిక్తత



**సత్యమేవ జయతే - అచ్చంపేట**నేడు ఉమామహేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల ప్రారంభం సందర్భంగా ప్రభలో పాల్గొనేందుకు వెళ్లిన అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గువ్వల బాలరాజు గారిని అడ్డుకున్న పోలీసులు..అచ్చంపేట మున్సిపల్ మాజీ చైర్మన్ నరసింహ గౌడ్ మరియు పార్టీ కార్యకర్తల అడ్డగింత, రోడ్డుపై బైఠాయింపు., జైశ్రీరామ్ నినాదాలు..10 సంవత్సరాల పాటు అచ్చంపేట శాసనసభ్యుడిగా ఉన్న నన్ను గుడిలోకి రానివ్వకుండా పోలీసులతో అడ్డగించిన అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణ అయ్యప్ప స్వామి మాలలో ఉండి కూడా దేవుడి సన్నిధిలో నీచ రాజకీయాలు చేయడం సిగ్గుచేటు ఖాకి బట్టలు వేసుకున్న పోలీసులు కాంగ్రెస్ పార్టీకి కొమ్ము కాస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేసిన అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ గువ్వల బాలరాజు గారు..

# సూదిని జైపాల్ రెడ్డి జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పుష్పాంజలు ఘటించిన సీఎం రేవంత్ రెడ్డి




**సత్యమేవ జయతే- న్యూఢిల్లీ** తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలక పాత్ర పోషించిన స్వర్గీయ సూదిని జైపాల్ రెడ్డి గారి జయంతి సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ఢిల్లీలోని అధికార నివాసంలో ఆ మహానేత చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు.
తెలంగాణ పల్లె నుంచి ఢిల్లీ దాకా సాగిన జైపాల్ రెడ్డి గారి రాజకీయ ప్రస్థానంలో నైతిక విలువలకు కట్టుబడ్డారని గుర్తుచేసుకున్నారు.ముఖ్యమంత్రి గారితో పాటు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి గారు, ఎంపీ సురేష్ కుమార్ షెట్కార్ గారు, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ గారు, ఎమ్మెల్యేలు గడ్డం వినోద్ గారు, రామ్మోహన్ రెడ్డి గారు, పలువురు నాయకులు జైపాల్ రెడ్డి గారికి నివాళులు అర్పించిన వారిలో ఉన్నారు.

# మోడీ కప్ సీజన్ 2 క్రికెట్ టోర్నమెంట్ ముగింపు వేడుకల్లో పాల్గొన్న నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు

**సత్యమేవజయతే నారాయణఖేడ్**నారాయణఖేడ్ పట్టణంలో బుధవారం తహసిల్ మైదానంలో మోడీ కప్ సీజన్ 2 క్రికెట్ టోర్నమెంట్ వేడుకలలో మాజీ శాసనసభ్యులు విజయపాల్ రెడ్డి పాల్గొని గెలుపొందిన క్రీడాకారులను బహుమతులను ప్రధానం చేశారు. మొదటి బహుమతి గాను రూ.55555 రెండవ బహుమతి రూ.25555 అందజేశారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ క్రీడాకారులు స్నేహపూర్వకంగా క్రీడలు ఆడాలి , క్రీడలలో గెలుపు ఓటములు సహజమని గెలిస్తే పొంగిపోవద్దని ఓటమిపాలైతే కృంగిపోద్దని అన్నారు. క్రీడలు ఆడడం వల్ల మానసిక ప్రశాంతతతో పాటు శారీరక ఆరోగ్యం ఎంతో అవసరమని వారన్నారు. క్రీడల్లో గెలుపొందిన మొదటి విజేతగా నిలిచిన బిఎస్ వీర్ శెట్టి టీంమ్ నీ మరియు రెండో బహుమతి నిలిచిన వినయ్ టీంమ్ ని సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆనంద్ స్వరూప్ షేట్కర్, స్థానిక ఎస్సై శ్రీశైలం, బిజెపి సీనియర్ నాయకులు అరుణ్ రాజ్ శేరికార్ ,సీనియర్ కాంగ్రెస్ నాయకులు బిఎస్ విరిశెట్టి. కౌన్సిలర్లు సద్దాం, మాజీ ఎంపీటీసీ ముజామిల్, న్యాయవాది బసవరాజ్, పత్రి రామకృష్ణ, విలాస్ రావు, కాంగ్రెస్ యువ నాయకులు బియస్ సాయి, తదితరులు పాల్గొన్నారు



# స్థలాలు మారుతున్నాయి, కాలాలు మారుతున్నాయి, రాష్ట్రాలు మరియు ప్రభుత్వాలు మారుతున్నాయి, కానీ దళితుల పరిస్థితి మాత్రం మారడం లేదు.”



**సత్యమేవ జయతే - రాజస్థాన్** రాజస్థాన్‌లోని బార్మర్ జిల్లా గుడామలానీ పోలీస్ స్టేషన్ పరిధిలోని భాఖర్‌పురా గ్రామంలో దళిత యువకుడితో జరిగిన ఈ అమానవీయ సంఘటన రాష్ట్రంలో శాంతిభద్రతలపై లోతైన ప్రశ్నలను, లేవనెత్తుతుంది. యువకుడి చేతులు, కాళ్లు కట్టేసి చెట్టుకు తలకిందులుగా వేలాడదీసి అతి కిరాతకంగా కొట్టిన తీరు మానవాళికి అవమానం కలిగించడమే కాకుండా దళితులపై అఘాయిత్యాలు ఆగడం లేదు.
ప్రతి ఎన్నికల్లోనూ ప్రతి రాజకీయ పార్టీ దళితుల హక్కుల గురించి, వారి అభ్యున్నతి గురించి గొప్పగా మాట్లాడతారు. కానీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ హామీలు బూటకమని తేలిపోతుంది. దళితులపై జరుగుతున్న అఘాయిత్యాలు, దోపిడీలు, వివక్షలు, సమాజంలో పెనువేసుకున్న అసమానతలను ఎత్తిచూపుతున్నాయి.రాజకీయ పార్టీల విధానాలలో నిజమైన సంకల్పం ఉంటే తప్ప, దళిత సమాజానికి “అభివృద్ధి” మరియు “న్యాయం” అనే వాదనలు కేవలం ఖాళీ పదాలుగానే మిగిలిపోతాయి. అధికారంలో ఉన్న వ్యక్తులు తమ హక్కులను కేవలం ఓటు బ్యాంకు కోణంలోనే కాకుండా మానవత్వం కోణంలో చూడటం ప్రారంభించినప్పుడే దళితులకు న్యాయం జరుగుతుంది లేదా దళితులు అధికారంలోకి రావాలి.
ఇప్పుడు సమాజం మేల్కోవలసిన సమయం ఆసన్నమైంది, లేకపోతే వ్యవస్థను మార్చాలనే ఈ కల ఎప్పుడూ నెరవేరదు. నినాదాలతో దళితులు తప్పుదారి పట్టించాల్సిన అవసరం లేదు, కానీ అధికారాన్ని చేజిక్కించుకోవాల్సిన అవసరం ఉంది, ఎందుకంటే మన గౌరవనీయులైన బాబా సాహెబ్ “రాజకీయ అధికారం ద్వారా అన్ని సమస్యలను పరిష్కరించడం సాధ్యమవుతుంది” అని అన్నారు.

# సంగారెడ్డి జిల్లాకు చెందిన 24 మంది ఏ.ఎస్ఐ లకు సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ గా పదోన్నతి కల్పించిన మల్టీ జోన్- %XX% ఐజి, వి.సత్యనారాయణ

## పదోన్నతి పొందిన ఎస్ఐ లను అభినందించిన జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్

**సత్యమేవ జయతే- సంగారెడ్డి** సంగారెడ్డి జిల్లాకు చెందిన 24-మంది ఏ.ఎస్ఐ లకు ఎస్ఐ లుగా పదోన్నతి కలిస్తూ గౌరవ మల్టీ జోన్- %××% ఐజి వి.సత్యనారాయణ ఉత్తర్వులు వెలువరిచారని జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్ అన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. గత 30 సంవత్సరాలకు పైగా పోలీసు శాఖలో విధులు నిర్వహించి, సుధీర్ఘ సర్వీస్ లో ఎలాంటి రిమార్క్ లేకుండా సబ్-ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ గా పదోన్నతి పొందిన అధికారులందరిని జిల్లా ఎస్పీ అభినందించి, ఎస్ఐ ర్యాంక్ చిహ్నాంను అలకరించి శుభాకాంక్షలు తెలియజేశారు. పదోన్నతి ద్వారా స్థాయితో పాటు బాధ్యత మరింత పెరుగుతుందని, పెరిగిన బాధ్యతను క్రమశిక్షణతో నిర్వహిస్తూ ప్రజలలో పోలీస్ శాఖ పట్ల ఉన్న నమ్మకాన్ని, గౌరవాన్ని మరింత పెంచే విధంగా చూడాలని, సర్వీసులో మరిన్ని ఉత్తమ సేవలను అందించి తెలంగాణ రాష్ట్ర పోలీసు శాఖకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు.




ప్రతి ఒక్కరు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించి, రోజు వ్యాయామం చేయాలన్నారు. మనం ఆరోగ్యంగా ఉన్నప్పుడే ఎలాంటి విధులనైనా సమర్ధవంతంగా నిర్వహించగలమని, కుటుంబ సభ్యులతో ఆనందంగా ఉండగలమని అన్నారు. మానసికంగా శారీరకంగా ఒత్తిడిని దూరం చేయడానికి శారీరక శ్రమ, యోగా అవసరమని ఎస్పీ అన్నారు.



# ప్రమాదవశాత్తు కిరాణం షాపు దగ్ధం

**సత్యమేవజయతేనారాయణఖేడ్**నారాయణఖేడ్ మండలం పంచాగామలో గురువారం ఉదయం మణికంఠ కిరాణం జనరల్ స్టోర్ దుకాణంలో షార్ట్ సర్క్యూట్ తో ప్రమాదవశాత్తు మంటలు చెలరేగాయి. ఈ షార్ట్ సర్క్యూట్ తో దుకాణంలో ఉన్న కిరాణ వస్తువులు,ఫ్రిడ్జ్ మరియు 2లక్షల రూపాయల నగదు తదితర సామాగ్రి పూర్తిగా దగ్ధమయ్యాయని బాధితుడు శంకర్ తెలిపారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం



**సత్యమేవ జయతే - శ్రీరంగాపూర్**శ్రీరంగాపూర్ మండల కేంద్రంలోని గత నాలుగు రోజుల క్రితం అనారోగ్యంతో హాస్పిటల్లో మృతి అంబేద్కర్ కాలనీ వాసి %ూ% ,రాజు, %ూ/శ్రీూ% ,మశన్న , మృతి చెందిన విషయం తెలుసుకున్న అంబేద్కర్ కాలనీవాసులు ఉద్యోగస్తులు మరియు ఉపాధి కార్మికులు ప్రతి ఒక్కరు తోచినంత సహాయం చేయడం జరిగింది. ఇట్టి మొత్తం 6700 రూపాయలు వారి కుటుంబ సభ్యులకు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు మరియు కాలనీ ఉద్యోగస్తులు విద్యార్థిని విద్యార్థులు కాలనీ పెద్దలు అందరూ కలిసి వారి కుటుంబానికి అందజేయడం జరిగింది

# 25న సంగారెడ్డిలో జరిగే భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని పోస్టర్లు విడుదల

## -సిపిఎం పార్టీ కొండాపూర్ మండల కార్యదర్శి కే రాజయ్య




**సత్యమేవ జయతే- కొండాపూర్** 25న సంగారెడ్డిలో జరిగే భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని పోస్టర్లు సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కే రాజయ్య ఆధ్వర్యంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా మండల కార్యదర్శి కే రాజయ్య మాట్లాడుతూ జనవరి 25న సిపిఎం పార్టీ నాలుగో మహాసభలు సంగారెడ్డి పట్టణ కేంద్రంలో . ఈ మహాసభలకు కేంద్ర కమిటీ పొలిట్ బ్రో సభ్యురాలు బృందకరత్ బీవీ రాఘవులు రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం వస్తున్నారు కాబట్టి రైతులు కూలీలు అసంఘటిత కార్మికులు వ్యవసాయ కూలీలు ఈ యొక్క రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు బాబురావు ప్రశాంత్ వెంకయ్య తదితరులు పాల్గొన్నారు

# పెండింగ్ పనులను త్వరగా పూర్తి చేయాలి ఖేడ్ ఎంఐఎం అధ్యక్షులు




**సత్యమేవజయతేనారాయణఖేడ్** నారాయణఖేడ్ మున్సిపాలిటీ పరిధిలోని వార్డులలో సీసీ రోడ్లు నిర్మాణ పనులు,మురికి కాలువల, వీధి దీపాలు సమస్యలు పరిష్కరించాలని కోరుతూ, నారాయణఖేడ్ ఎంఐఎం అధ్యక్షులు న్యాయవాది మోహీద్ పటేల్ మున్సిపల్ కమిషనర్ జె.జెగ్జీవన్ కు పెండింగులో ఉన్న పనులను పూర్తి చేయాలని గురువారం వినతిపత్రం అందజేశారు. ఆయా వార్డులలో పెండింగులో ఉన్న సీసీ రోడ్డు, మురికి కాలువల నిర్మాణ పనులు త్వరగా చేయాలని, ప్రతి వార్డులో పారిశుద్ధ్య పనులు చేపట్టాలని కోరారు. ఈ సందర్భంగా మోహీద్ పటేల్ మాట్లాడుతూ నారాయణఖేడ్ మునిసిపాలిటీ పరిధిలోని వార్డులు, కాలనీలు, పారిశుద్ధ్య పనులు, సౌకర్యాలు కల్పించడం లో నారాయణఖేడ్ మున్సీపాలిటీ చైర్మన్, వైస్ చైర్మన్, కొందరు వార్డు కౌన్సిలర్లు విఫలమయ్యారు,అని అన్నారు.

# పెండింగ్ పనులను త్వరగా పూర్తి చేయాలి ఖేడ్ ఎంఐఎం అధ్యక్షులు



**సత్యమేవజయతేనారాయణఖేడ్** నారాయణఖేడ్ మున్సిపాలిటీ పరిధిలోని వార్డులలో సీసీ రోడ్లు నిర్మాణ పనులు,మురికి కాలువల, వీధి దీపాలు సమస్యలు పరిష్కరించాలని కోరుతూ, నారాయణఖేడ్ ఎంఐఎం అధ్యక్షులు న్యాయవాది మోహీద్ పటేల్ మున్సిపల్ కమిషనర్ జె.జెగ్జీవన్ కు పెండింగులో ఉన్న పనులను పూర్తి చేయాలని గురువారం వినతిపత్రం అందజేశారు. ఆయా వార్డులలో పెండింగులో ఉన్న సీసీ రోడ్డు, మురికి కాలువల నిర్మాణ పనులు త్వరగా చేయాలని, ప్రతి వార్డులో పారిశుద్ధ్య పనులు చేపట్టాలని కోరారు. ఈ సందర్భంగా మోహీద్ పటేల్ మాట్లాడుతూ నారాయణఖేడ్ మునిసిపాలిటీ పరిధిలోని వార్డులు, కాలనీలు, పారిశుద్ధ్య పనులు, సౌకర్యాలు కల్పించడం లో నారాయణఖేడ్ మున్సీపాలిటీ చైర్మన్, వైస్ చైర్మన్, కొందరు వార్డు కౌన్సిలర్లు విఫలమయ్యారు,అని అన్నారు.

# ప్రభుత్వ పథకాలపై ఫిర్యాదుల

# స్వీకరణకు టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు : జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు.

### ప్రజలు తమ సమస్యలపై టోల్ ఫ్రీ నెంబర్లు ఫిర్యాదు చేయవచ్చు.

**సత్యమేవ జయతే -సంగారెడ్డి** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న ఇందిరమ్మ ఇల్లు, ఇందిరమ్మ రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా , నూతన ఆహార భద్రత కార్డుల మంజూరు లో సమస్యల ఫిర్యాదు కోసం సంగారెడ్డి కలెక్టరేట్లో టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి ఒక ప్రకటనలో తెలిపారు.

తెలంగాణ ప్రభుత్వం జనవరి 26 నుండి చేపట్టనున్న నాలుగు ప్రతిష్టాత్మక పథకాల కు సంబంధించిన సర్వే పిర్యాదులు , అభ్యంతరాలకు ప్రత్యేక టోల్ ఫ్రీ నెంబర్ 08455-272233 ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రభుత్వ పథకాలు ప్రజలకు సులభంగా సేవలు అందించడానికి ఈ నెంబర్ ఏర్పాటు చేయబడిందని తెలిపారు . పిర్యాదుదారులు ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ఈ నెంబర్‌కు ఫోన్ చేయడం ద్వారా తమ సమస్యలను తెలియజేయవచ్చు అన్నారు. ఈ అవకాశాన్ని జిల్లా ప్రజలు అందరూ సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కోరారు. ఈ టోల్ ఫ్రీ నెంబర్ 08455-272233



ద్వారా ప్రజల సమస్యలకు వేగంగా పరిష్కారం పొందే అవకాశముందని కలెక్టర్ వివరించారు. టోల్ ఫ్రీ నెంబర్ వినియోగించుకొని ప్రజలు ప్రభుత్వ సేవలను సులభతరంగా పొందవచ్చని కలెక్టర్ స్పష్టం చేశారు.

# జనవరి 26 నుండి రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు

### చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి

**సత్యమేవ జయతే మేడ్చల్ జిల్లా**జనవరి 26 రిపబ్లిక్ దినోత్సవం నుండి రాష్ట్రంలో రైతులకు ఎకరాకు రూ 6 వేల రైతు భరోసా, అర్హులైన ఇళ్ల స్థలం ఉన్న నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్ల ఇచ్చే కార్యక్రమాలను ప్రభుత్వం అమలుపరుస్తుందని తెలంగాణ ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి అన్నారు. మేడ్చల్ మున్సిపల్ పరిధిలో రూ.44 కోట్ల నిధులతో అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు.తెలంగాణ ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి తో ఎంపీ ఈటెల రాజేందర్, ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి, మున్సిపల్ చైర్పర్సన్ దీపిక నర్సింహారెడ్డి, మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, నియోజకవర్గ ఇన్చార్జ్ వజ్రేష్ యాదవ్ తో కలిసి కేంద్ర మాజీ మంత్రి దివంగత నేత సూదిని జైపాల్ రెడ్డి జయంతి సందర్భంగా చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు.రూ. 38 కోట్ల అమృత్ పథకం నిధుల తో 5 మంచినీటి ట్యాంకులు, రూ. 6 కోట్ల నిధులతో అంతర్గత సిసి రోడ్లు మరియు యూజీడీలు, రూ. 25 లక్షల నిధులతో తుమ్మ చెరువు కట్టకు కంచె తదితరాలను చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా



ఆయన మాట్లాడుతూ...జనవరి 26 నుండి సీఎం రేవంత్ రెడ్డి గత ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం 6 గ్యారెంటీలలో ఎకరాకు 6000 రూపాయల రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు తదితర కార్యక్రమాలను అమలు చేయబోతున్నా మనీ మహేందర్ రెడ్డి అన్నారు.రాష్ట్రంలో సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు దేశంలో ఎక్కడ లేని విధంగా తెలంగాణ రాష్ట్రం లో సాగుతున్నా యని మహేందర్ రెడ్డి వెల్లడించారు.

# వ్యవసాయ భూమి, వ్యవసాయేతర భూమి వివరాలు సేకరించాలని కలెక్టర్ ఆదేశాలు

**సత్యమేవ జయతే మేడ్చల్ జిల్లా** జిల్లాలో క్షేత్రస్థాయి పర్యటనలు జరిపి వ్యవసాయానికి యోగ్యమైన భూమియేనా కాదా అనేది కచ్చితంగా గుర్తించి, వివరాలను జాగ్రత్తగా డాటా ఎంట్రీ చేయించాలని కీసర తహసీల్దారును మేడ్చేల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరు గౌతం ఆదేశించారు.

గురువారం కీసర ఎంఆర్ఓ కార్యాలయంలో గ్రామాలలో సర్వే నంబర్ల వారిగా వ్యవసాయ, వ్యవసాయేతర భూమలను గుర్తించే క్షేత్రస్థాయి పర్యటనల వివరాలను జిల్లా అదనపు కలెక్టరు విజయేందర్ రెడ్డితో కలిసి జిల్లా కలెక్టరు పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టరు మాట్లాడుతూ జిపిఆర్ మ్యాప్ ద్వారా పరిశీలిస్తూ క్షేత్రస్థాయి పర్యటనలు జరిపి వ్యవసాయ యోగ్యమైనదా, వ్యవసాయ యోగ్యం కానిదా అని కచ్చితంగా గుర్తించాలని తెలిపారు. గ్రామాల వారీగా నిర్వహించే తనిఖీల నివేదికలను క్షుణ్ణంగా పరిశీలించి సమగ్ర నివేదికను తయారు చేసి డాటా ఎంట్రీకి ఇవ్వాలన్నారు. క్షేత్రస్థాయిలో తప్పనిసరిగా పరిశీలన జరగవలసిందేనని కలెక్టరు స్పష్టం చేసారు. అవసరమైన చోట సర్వేయర్లద్వారా సమాచారం సేకరించి లే అవుట్లు, నాలాగా మార్చిన భూములను, ఇండస్ట్రీలకు సంబంధంచన వివరాలను జాగ్రత్తగా సేకంచాలని కలెక్టరు సిబ్బందికి సూచించారు.



అనంతరం కలెక్టరు మ్యాప్ ద్వారా చీర్యాల, గోధుమకుంట గ్రామాల సర్వే నంబర్ల ద్వారా కలెక్టరు పరిశీలించి అవసరమైన సలహాలను, సూచనలను వివరించారు.

ఈ కార్యక్రమంలో లా ఆఫీసర్ చంద్రావతి, కీసర తహాసీల్దారు అశోక్ కుమార్, ఆర్ ఐలు, తహాసీల్దారు కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# జెపి దర్గా ఉర్సు ఉత్సవాల్లో పోలీసుల ఓవరాక్షన్..!

### ఖద్దర్ వేసుకున్న నాయకులకే అనుమతి

### -పాసులు జారీ చేసిన పట్టించుకోని పోలీసులు

### మీడియాకు నో ఎంట్రీ..

### కొత్తూరు ఎస్సై జి. శ్రీనివాస్ ఓవర్ యాక్షన్

### -ఎస్సై ముందే పాసు చింపేసి వెళ్లిపోయిన మైనార్టీ నాయకులు

### -ఎమ్మెల్యేకు ఫోన్ చేసి అనుమతి అడగండి అంటూ ఎస్ఐ దురుసు వ్యవహారం

### - విషయం తెలుసుకొని సారి చెప్పిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

**సత్యమేవ జయతే- కొత్తూరు** జహంగీర్ పీర్ దర్గా ఉర్సు ఉత్సవాల సందర్భంగా కొత్తూరు ఎస్సై జి. శ్రీనివాస్ ఓవరాక్షన్ చేశారు. పోలీసు ఉన్నతాధికారులే స్వయంగా జారీ చేసిన పాసులు ఉన్నవారికి కూడా లోపలికి అనుమతించకుండా అడ్డు తగిలారు. అంతేకాదు మీడియా ప్రతినిధులు గందోత్సవం కవరేజ్ కోసం రాగా వారిని కూడా లోపలికి అనుమతించలేదు. ఎమ్మెల్యే గంధోత్సవ కార్యక్రమాన్ని కవరేజ్ చేయాలని ఎస్సై జి. శ్రీనివాస్ కు పలువురు జర్నలిస్టులు అక్కడ అనుమతి కోసం అడుగగా బారికేడ్ అడ్డంపెట్టి ఎమ్మెల్యేకు ఫోన్ చేసుకోండి ఆయన ఫోన్ చేస్తే లోపలికి పంపిస్తా అంటూ నిర్లక్ష్యంగా సమాధానం చెప్పడం గమనార్హం. అంతేకాదు అక్కడికి వచ్చిన షాద్ నగర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ భర్త, కొందుర్గు మండల పార్టీ అధ్యక్షుడు కృష్ణారెడ్డిని సైతం సదరు



అధికారి బయటికి పంపించేశారు లోపలికి అనుమతించలేదు. పోలీసుల జారీచేసిన ఉపాసన తీసుకొని వచ్చిన ఓ మైనార్టీ నాయకుడు పాసు ఎందుకు ఇచ్చారు ఎందుకు లోపల ప్రార్థనలకు వదలడం లేదని ప్రశ్నించగా ఎస్సై జి శ్రీనివాస్ నిర్లక్ష్యంగా సమాధానం చెప్పారు. దీంతో సదరు వ్యక్తి అక్కడే ఆ పాస్ చింపి ఎస్సై ముందే పడేశాడు. ఖద్దరు చుక్కలకు విలువ ఇస్తూ నాయకులను లోపలికి వదిలేసిన ఎస్సై జి శ్రీనివాస్ మీడియా ప్రతినిధులు అదేవిధంగా పాస్ లభించిన మైనార్టీ నాయకులకు మాత్రం బయటనే నిలబెట్టాడు ఎవరిని లోపలికి వదలకపోవడం గమనార్హం. కొంతమంది ఎస్ఓటి పోలీసులు మీడియా ప్రతినిధులను గుర్తుపట్టి లోపలికి వెళ్లాలని చెప్పగా సదర్ ఎస్ఐ మాత్రం తనకు ఇష్టం లేదన్న చందంగా వ్యవహరించాడు. గందోత్సవం ప్రార్థనల సందర్భంగా కొంతమంది పోలీసులు చేసిన ఓవర్ యాక్షన్ పోలీస్ శాఖకు అప్రతిష్ట తెచ్చిపెట్టింది. సమన్వయంతో వ్యవహరించాల్సిన పోలీసులే కొంతమంది భద్రత పేరిట ముఖాలు చూసి బొట్లు పెట్టినట్టు వ్యవహరించడం శోచనీయం.

**-విషయం తెలిసి సారీ చెప్పిన ఎమ్మెల్యే శంకర్**

మీడియాకు జరిగిన ఇబ్బంది పరిస్థితిని స్వయంగా తెలుసుకున్న స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మీడియా సమావేశంలో పోలీసు శాఖ తరపున సారి చెప్పారు. సదరు ఎస్ఐ దురుసుతనంపై ఉన్నతాధికారులు ఎలా స్పందిస్తారు వేచి చూడాలి. ఇదిలా ఉండగా భారికేట్స్ ఏర్పాటు చేసిన సందర్భంగా దర్గా మరియు మసీదులోకి వెళ్లేందుకు అనేక ఇబ్బందులు ఎదురయ్యాయని భక్తులు ఆవేదన వ్యక్తం చేశారు. మసీదులో నమాజ్ చదవడానికి వెళ్లకుండా అడ్డంగా భారికేట్స్ ఏర్పాటు చేయడం నమాజ్ చదువుతామని వెళ్తున్న వారిని పోలీసులు అడ్డుకున్న పరిస్థితులు అక్కడ కనిపించాయి..

### యస్సీ వర్గీకరణకు మా పూర్తి మద్దతు: ఎమ్ఎల్సి తీన్మార్ మల్లన్న గారు.వట్టె జానయ్య యాదవ్ గారు

### ఫిబ్రవరి 7న జరిగే లక్ష డప్పులు వేయి గళాలు ఉద్యమం లో మేము పాల్గొంటాం వట్టె జానయ్య యాదవ్ గారు



**సత్యమేవ జయతే - హైదరాబాద్** హైదరాబాద్: ఈరోజు హైదరాబాద్ లోని క్యూ న్యూస్ ఆఫీస్ లో మార్నింగ్ విత్ తీన్మార్ మల్లన్న కార్యక్రమానికి %వీ=ూా% జాతీయ అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ గారిని ఆహ్వానించి తమ పూర్తి మద్దతును ప్రకటించి ఫిబ్రవరి 7న జరిగే లక్ష డప్పులు వేయి గళాలు కార్యక్రమంలో అందరం కలిసి పాల్గొంటామని చెప్పడం జరిగింది ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు జైహింద్ గౌడ్ గారు. తమ్మడబోయిన అర్జున్ గారు. సంగెం సూర్యారావు గారు తదితరులు పాల్గొన్నారు

# మేడ్చల్ లో ప్రభుత్వ డయాలసిస్ సెంటర్ ప్రారంభం



**సత్యమేవ జయతే మేడ్చల్ జిల్లా**మల్కాజ్గిరి లోక్‌సభ నియోజకవర్గానికి చెందిన పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్, మేడ్చల్ నియోజకవర్గ ఎమ్మెల్యే చామకూర మల్లా రెడ్డి నేడు సామాజిక ఆరోగ్య కేంద్రం (%జఎజ%) మేడ్చల్ నందు ప్రభుత్వ డయాలిసిస్ సెంటర్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. టి. రఘునాథ్ స్వామి , డిప్యూటీ జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి డా. శోభ రాణి , హాస్పిటల్ మెడికల్ సూపరింటెండెంట్ డా. గురు భార్గవ్ స్థానిక ప్రజాప్రతినిధులు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ.... ఈ డయాలిసిస్ సెంటర్ ప్రారంభంతో మేడ్చల్ పరిసర ప్రాంతాల ప్రజలకు అధునాతన వైద్య సేవలు అందుబాటులోకి రానున్నాయి అని తెలిపారు.

# బావిలో శవమై తేలిన బాలిక మృతి దేహం.. కుటుంబములో చోటు చేసుకున్న విషాద ఛాయలు

### మృతి పట్ల పలు అనుమానాలు



**సత్యమేవ జయతే- రాయికోడ్** రాయికోడ్ మండల కేంద్రం లోని సంగాపూర్ గ్రామములో విషాద ఛాయలు చోటు చేసుకున్నాయి.గత వారం రోజుల నుంచి సంగాపూర్ గ్రామానికి చెందిన వైష్ణవి (10) అనే బాలిక కనబడకుండా పోయింది.గురువారం సంగపూర్ ఊరబావిలో బాలిక శవమై తేలడంతో అక్కడున్న స్థానికులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో పోలీస్ లు ఘటన స్థలానికి చేరుకుని బావిలో నుండి పోలీసులు శవాన్ని వెలికి తీయగా వైష్ణవి గా గుర్తించారు.అనంతరం పోస్టుమార్టం నిమిత్తం జహీరాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం బాలిక బావిలో పడి మృతి చెందడంతో ముఖమంత కుళ్ళిపోయి గుర్తు పట్టలేనంతగా మారిపోయిందన్నారు. పోస్టుమార్టం రిపోర్ట్ ద్వారా విచారణ చేపట్టి నిందుతులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తామన్నారు.

# వ్యవసాయానికి యోగ్యం కానీ భూముల సర్వే



**సత్యమేవజయతేనారాయణఖేడ్**నారాయణఖేడ్ మండలంలోని జుజాల్ పూర్,బాణాపూర్ జగన్నాథ్పూర్,పిప్రి గ్రామాలలో రెవెన్యూ మరియు వ్యవసాయ శాఖా సంయుక్తంగా క్షేత్ర సందర్శన చేయడం జరిగింది రైతు భరోసా కి సంబందించి పీల్డ్ వెరిఫికేషన్ చెయ్యడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో నవీన్ ,డిప్యూటి ఎమ్మార్వో రాజు పటేల్, టిఎన్జివో అధ్యక్షుడు ఈశ్వర్, గిర్దావర్ మాధవ్ రెడ్డి,ఏఈఓ రాందాస్ ,అసిస్టెంట్ అనీల్ రెడ్డి, జగన్నాథ్ పూర్ కార్యదర్శి రాజశేఖర్ రెడ్డి జగన్నాథ్ పూర్ మరియు జుజాల్ పూర్ మాజీ సర్పంచులు ప్రకాష్ పాటిల్,పి.జైపాల్ రెడ్డి నాయకులు సుభాష్ రెడ్డి,శివరాజ్ పాటిల్,మన్నె రాజు,షాదుల్ తదితర గ్రామాల ప్రజలు పాల్గొన్నారు

సత్యమేవ జయతే



### వివాహితను హతమార్చి గొయ్యి తీసి పూడ్చి పెట్టిన భర్త, అత్త, మామ, ఆడపడుచు శవాన్ని పూడ్చిన బొందపై కట్టెల పొయ్యి పెట్టి పిండి వంటలు చేసిన కుటుంబసభ్యులు

### ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన ఘటన





**సత్యమేవ జయతే -మహబూబాబాద్** మెహబూబాబాద్ పట్టణం సిగ్నల్ కాలనీలోని ఓ ఇంటి ఆవరణలో వివాహితను హత మార్చి గొయ్యి తీసి పూడ్చి పెట్టిన భర్త, అత్త, మామ, ఆడపడుచు పోలీసులకు ఫిర్యాదు చేసిన స్థానికులుపోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని పాతిపెట్టిన చోట తవ్వగా.. బయటపడిన మృతదేహంఇంటికి తాళం వేసి పరారైన మృతురాలి భర్త, అత్త, మామ, ఆడపడుచుకాటి లక్ష్మి అత్త, కాటి రాములు మామ, దుర్గ ఆడపడుచు, ఆడపడుచు భర్త మహేందర్, గోపి చనిపోయిన మహిళ భర్తచనిపోయిన మహిళ నాగమణి(35)కి ఇద్దరు కుమారులు

## వ్యవసాయానికి యోగ్యం కానీ భూముల సర్వే



**సత్యమేవజయతేబినారాయణఖేడ్**నారాయణఖేడ్ మండలంలోని జుజాల్ పూర్,బాణాపూర్ జగన్నాథ్పూర్,పిప్రి గ్రామాలలో రెవెన్యూ మరియు వ్యవసాయ శాఖా సంయుక్తంగా క్షేత్ర సందర్శన చేయడం జరిగింది రైతు భరోసా కి సంబందించి పీల్డ్ వెరిఫికేషన్ చెయ్యడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో నవీన్ ,డిప్యూటి ఎమ్మార్వో రాజు పటేల్, టిఎన్జివో అధ్యక్షుడు ఈశ్వర్, గిర్దావర్ మాధవ్ రెడ్డి,ఏఈఓ రాందాస్ ,అసిస్టెంట్ అనీల్ రెడ్డి, జగన్నాథ్ పూర్ కార్యదర్శి రాజశేఖర రెడ్డి జగన్నాథ్ పూర్ మరియు జుజాల్ పూర్ మాజీ సర్పంచులు ప్రకాష్ పాటిల్,పి.జైపాల్ రెడ్డి నాయకులు సుభాష్ రెడ్డి,శివరాజ్ పాటిల్,మన్నె రాజు,షాదుల్ తదితర గ్రామాల ప్రజలు పాల్గొన్నారు

## జాతీయ రహదారి భద్రతా మాసం ప్రారంభం...



**సత్యమేవ జయతే - గుంటూరు** కలెక్టరేట్‌లో జాతీయ రహదారి భద్రతా మాసోత్సవ కార్యక్రమం జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి %ట్రా% సతీష్ కుమార్, జాయింట్ కలెక్టర్ భార్గవ్ తేజ్,ఉపరవాణా శాఖ అధికారి సీతారామి రెడ్డి నిర్వహించారు.. ఈ సందర్భంగా రోడ్డు భద్రత అవగాహన బ్రోచర్‌లు, కరపత్రాలు మరియు బ్యానర్‌లను ఆవిష్కరించారు. రహదారి వినియోగదారులందరికీ రోడ్డు భద్రతపై అవగాహన కల్పించాలని కలెక్టర్ అన్ని విభాగాలను ఆదేశించారు.

## రావి పత్రంపైన బహ్మానందం చిత్రం



**సత్యమేవజయతేనారాయణఖేడ్**హైదరాబాద్ లోని హాస్య నటుడు బ్రహ్మానందం గారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి ఖేడ్ లీఫ్ ఆర్టిస్ట్ శివ రావి ఆకు పైన వేసిన బహ్మానందం చిత్రం గురువారం బహుకరించడం జరిగింది . అనంతరం బ్రహ్మానందం మాట్లాడుతూ ఇటువంటి లీఫ్ పైన చిత్రాల వేయడం చాలా అరుదైన విషయమని, నా చిత్రానికి నాకు ఇవ్వడం చాలా ఆనందదాయకమని లీఫ్ ఆర్టిస్ట్ శివని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఇందులో శివ కుమార్ వడ్ల పవన్, నవీన్, బాలు, దుర్గ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంలో ఆరు గ్యారంటీలు ఎప్పుడు అమలు చేస్తారు.

### రాయికోడ్ మండలం బిఆర్ఎస్ పార్టీ యువనాయకుడు. కర్చల్ దాడువై పవన్ కుమార్.

**సత్యమేవ జయతే- రాయికోడ్** ప్రజాస్వామ్యంలో విమర్శలు ప్రతి విమర్శలు సహజం , కానీ కాంగ్రెస్ వచ్చాక దాడులు విష సంస్కృతి ప్రోత్సహిస్తున్నది. ఇదేనా మీ సోకాల్డ్ ఇందిరమ్మ రాజ్యం. ఇదేనా మీ సోకాళ్ళు ప్రజా పాలన. యధా రాజా తథా ప్రజా అన్నట్టుంది కాంగ్రెస్ పార్టీ తీరు. కాంగ్రెస్ నాయకులు ప్రజాస్వామ్యానికి వ్యతిరేకంగా భౌతిక దాడులకు దిగుతున్నారు. పదేళ్ల టిఆర్ఎస్ పాలన ప్రశాంతంగా ఉన్న తెలంగాణ. ఏడాది కాంగ్రెస్ పాలనలో అశాంతి అలజడి నెలకొంది. కాంగ్రెస్ పార్టీ వాళ్ళు, గులాబీ శ్రేణుల ఓపికను పరీక్షించుకుందాం అని చూస్తున్నారు. దమ్ము సత్తా ధైర్యం ఉన్న బిఆర్ఎస్ ఉద్యమకారులు మేము ఇలాంటి ఉడత ఊపులు తాటాకు చప్పట్లకు భయపడే



వాళ్ళం కాదు. లాటి దెబ్బలు కొత్త కాదు జైలు కొత్త కాదు కేసులు కొత్త కాదు బిఆర్ఎస్ నాయకులకు. హెూంశాఖ దగ్గర పెట్టుకొని ఇలా రౌడీయిజం చేస్తున్నారు. ఆరు గ్యారంటీలు అమలు చేయండి. కేసీఆర్ కంటే నాలుగు అభివృద్ధి పనులు ఎక్కువ చేయండి అభినందిస్తాం.

కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయాలని వివిధ రూపాల్లో బిఆర్ఎస్ పార్టీ నాయకత్వం ఆదేశము అనుగుణంగా నియోజక వర్గాల్లో నిరసన తెలుపుతుండగ కాంగ్రెస్ పార్టీ హామీలు అమలు చేయడం చేత కాక ప్రతిపక్ష బిఆర్ఎస్ నేతలపైన కక్షసాధింపులు చేస్తున్నారు. పదేళ్ల బిఆర్ఎస్ ప్రభుత్వం లో ఎవరి పైన కూడా దాడులు చేయలేదు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక చేతకాని దద్దమ్మ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసేదాకా ప్రజా క్షేత్రంలో బిఆర్ఎస్ పార్టీ నిలదిస్తానే ఉంటుంది అని బిఆర్ఎస్ యువనాయకుడు పవన్ కుమార్ తెలిపారు.

# టీచర్ దౌర్జన్యం

### అత్యాయత్నానికి పాల్పడ్డారని పోలీసులకు ఫిర్యాదు

### కేసు నమోదు చేసి విచారణ చేపట్టిన పోలీసులు

**సత్యమేవ జయతే:మెదక్** పిల్లలకు విద్యాబుద్దులు నేర్పాల్సిన టీచర్ దౌర్జ్యానికి పాల్పడ్డాడు. ఈ ఘటన మెదక్ పట్టణంలో గురువారం మెదక్ పట్టణంలో చోటుచేసుకుంది. మెదక్ పట్టణ సిఐ నాగరాజు తెలిపిన వివరాల ప్రకారం మెదక్ పట్టానికి చెందిన వ్యాపారి లింగమూర్తి, ప్రభుత్వ పాఠశాలలో టీచర్ గా పనిచేస్తున్న నరేందర్ రెడ్డి ల మధ్య వ్యాపార సంబంధాల్లో పంచాయితీ జరుగుతోంది. ఈ క్రమంలో లింగమూర్తి తన షాపు లో ఉన్న వెంకటేశం, అన్న కొడుకు ఐనా అఖిల్ మహేష్ పై నరేందర్ రెడ్డి అనుచరులు దాడికి పాల్పడ్డారని తన పిర్యాదులో లింగమూర్తి పేర్కొన్నట్లు సిఐ తెలిపారు.బావ వెంకటేశం, అన్న కొడుకు అఖిల్ మహేష్ పై నరందర్ రెడ్డి అనుచరులు హత్యాయన్యానికి పాల్పడ్డట్లు లింగమూర్తి పిర్యాదు చేశారన్నారు. ఈ మేరకు నమోదు చేసుకోని దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ నాగరాజు తెలిపారు. బాధ్యులు ఎవరైనా కఠి చర్యలు తీసుకున్నామని హెచ్చరించారు.

# ఐదు రోజుల తర్వాత తెరుచుకున్న మార్కెట్ యార్డు

### విక్రయాలకు కుప్పలు

### తెప్పలుగా వచ్చిన పత్తి, మిరప

సత్యమేవ జయతే - వరంగల్ వరంగల్ : సంక్రాంతి సందర్భంగా ఐదు రోజుల సెలవు అనంతరం వరంగల్ ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ పునః ప్రారంభమైంది. వరుస సెలవుల అనంతరం మార్కెట్ యార్డు తెరుచుకోవడంతో తమ పంటలను విక్రయించేందుకు రైతులు భారీగా తరలివచ్చారు. వేల సంఖ్యలో పత్తి, మిర్చి బస్తాలతో మార్కెట్ కళకళలాడుతోంది. ముఖ్యంగా పత్తి పంట భారీగా వచ్చింది. రైతులు భారీగా తరలిరావడంతో అందుకనుగుణంగా అధికారులు కూడా ఏర్పాట్లు చేశారు.




మార్కెట్‌లో ధరలిలా..

ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ లో ధరలు ఇలా ఉన్నాయి. సుమారు 5,000 మిర్చి బస్తాలు అమ్మకానికి వచ్చి ఉంటాయని అధికారులు అంచనా వేశారు. మిర్చి ధరలు నిలకడగా ఉన్నట్లు మార్కెట్ అధికారులు తెలిపారు. మిర్చి తేజాలు క్వింటాకు రూ.14800, వండర్ హాట్ క్వింటాకు రూ.13000, యూఎస్ క్వింటాకు రూ.15000 పలుకుతున్నట్లు అధికారులు తెలిపారు. పత్తి ధర క్వింటాకు రూ.7421గా ఉంది.



**సత్యమేవజయతేనారాయణఖేడ్** సిర్గాపూర్ మండలం బొక్కస్

## బాధితులను పరామర్శ



గ్రామానికి చెందిన తిప్పని భూమవ్వ, తిప్పని శాంతమ్మ ఇటీవలి మరణించినందున వారి ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులతో మాట్లాడి వారికి సానుభూతి వ్యక్తపరిచినారు అలాగే మోహన్ రెడ్డి,మల్ రెడ్డి గార్లకు ఇటీవల కంటి ఆపరేషన్ జరిగిన విషయం తెలుసుకొని వారి ఇంటికి వెళ్ళి ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకున్న నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి వారితోపాటు మాజీ ఎంపీపీ మహిపాల్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి నరసింహారెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు రాంసింగ్, జిల్లా కో ఆప్షన్ సభ్యులు డాక్టర్ అలీ, మాజీ సర్పంచ్ విజయ్ కుమార్, మాజీ ఉపసర్పంచ్ రామన్న, నాయకులు ఓజనాథ్ రావు పటేల్, ప్రహల్లాద్ రావు పటేల్,కృష్ణారెడ్డి, జ్ఞాను పటేల్, కిష్టారెడ్డి, రాజు పటేల్, ఏశప్ప, పోచయ్య, శంకర్, నవనాథ్ రావు పటేల్, లక్ష్మణ్, వీరయ్య, శంకర్, శ్రీను, సాగర్ తదితరులు ఉన్నారు.

### కంది మండలం ఇంద్రకరణ్ విలేజ్ లో టిఆర్ఎస్ కప్ సీజన్ 2 క్రికెట్ టోర్నమెంట్ ముగింపు.




**సత్యమేవ జయతే : సంగారెడ్డి బ్యూరో :** సంగారెడ్డి జిల్లా : కంది 99 మండలంలోని ఇంద్రకరణ్ గ్రామం క్రికెట్ లీగ్ సోమవారం జనవరి 13, 14 తేదీలలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే చింత ప్రభాకర్ గారు, మరియు గ్రంథాలయ చైర్మన్ ఎక్స్ నారాహరి రెడ్డి గారు, అలాగే టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పుర్ర మైపాల్ గారి టీమ్ ఇంద్రకరణ్ గారు నిర్వహించారు. మూడు రోజుల టోర్నమెంట్ క్రికెట్ లీవ్ లో ఆహ్లదకర వాతావరణంలో మూడు రోజులు నిర్వహించడం జరిగింది. అందులో ఫస్ట్ సెకండ్ ప్రైజులు ఫస్ట్ ప్రైజ్ క్రింద 12,345 రూపాయలుగా, క్యాష్ మనీ చెక్కు రూపంలో అందించడం జరిగింది. ఈ సందర్భంగా పుర్ర మైపాల్ మాట్లాడుతూ యువత ఎల్లప్పుడు అటల పోటీల్లో ముందంజ ఉంటూ సమాజంలో ప్రతి పౌరుడు కనీస ధర్మంగా వాటర్ పోటీల్లో ముందంజలో ఉంటూ మానసిక శరీరక, దృఢత్వం కోసం ఆటలు ఎంతో మేలు చేస్తాయని, ఆరోగ్యపరంగా ప్రతి మహిళ, మరియు యువత ఆదర్శప్రాయాన్ని వెలికి తీసినప్పుడే దేశం ముందుకు పోతుందని ఆయన అన్నారు అంతేకాకుండా యువత సన్మార్గంలో నడిచి ఈదేశానికే వెన్నుముకల నిలవాలని క్రికెట్ టోర్నమెంట్ లీగ్ టూ లో సెలెక్ట్ అయిన విద్యార్థులకు బహుమతులు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మైపాల్ వర్సెస్ టీం అనేక కార్యక్రమాలు చేయడం వలన తిలకించ అందరి మన్ననాలను పొందుతూ %తీవ%రాజకీయ నాయకులకు కాకుండా యుఅన్నింట్లో స్ఫూర్తిదాయకంగా ముందుకు రావాలని కోరుకుంటూ పూర్ర మైపాల్ యాదవ్ టిఆర్ఎస్ నాయకులు కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. కార్యక్రమంలో సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్, గ్రంథాలయ మాజీ చైర్మన్ మాజీ నరహరి రెడ్డి గారు పాల్గొన్నారు. మొదటి బహుమతిగా అక్షరాల 12346 రూపాయలు చెక్కు రూపంలో అందించడం జరిగింది.

### ఇప్పుడు ఇంకా ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ కు మిగిలింది “దళితులకు మరియు వెనుకబడిన తరగతులకు రిజర్వేషన్లు అంతం అయినప్పుడే దేశానికి నిజమైన స్వేచ్ఛ స్వాతంత్ర్యం లభిస్తుంది” అని చెప్పడం మాత్రమే మిగిలింది.




**సత్యమేవ జయతే - తెలంగాణ** దేశానికి నిజమైన స్వాతంత్ర్యం 2024లోనే వచ్చింది అని ఆయన ప్రకటనలు చేసి, కోట్లాది మంది స్వాతంత్ర్య సమరయోధులను, దేశభక్తులను, అమరవీరులను, స్వాతంత్ర్య సమరయోధులను ఆర్ఎస్ఎస్ చీఫ్ ఘోరంగా అవమానించారు. సంఘ్ ప్రజలు స్వాతంత్ర్య పోరాటంలో వారి స్వంత సహకారం లేదు, అందుకే వారు ఇప్పుడు మిగిలిన వారి సహకారాన్ని తొలగించడానికి కొత్త కుట్రలు చేస్తున్నారు. వారి సంస్థ బ్రిటిష్ వారికి బ్రోకర్ మరియు ఇన్ఫార్మర్.

ఆర్ఎస్ఎస్ లక్ష్యం ఒక్కటే దళితులను , వెనుకబడిన తరగతులను , కార్మిక, వ్యవసాయ వర్గాల వారి చారిత్రక సహకారాన్ని చిన్నచూపు చూడడమే. మోహన్ భగవత్ గారు, డాలర్‌తో రూపాయి మారకం విలువ అత్యంత కనిష్ట స్థాయికి చేరినందున దేశం బానిసత్వం వైపు పయనిస్తోంది, దీనిపై దృష్టి పెట్టండి. మోహన్ భగవత్ గారు మీరు వీటికి సమాదానం చెప్పండి :-

1. దేశంలోని మెజారిటీ దళితులు మరియు వెనుకబడిన ప్రజలకు నిజమైన స్వాతంత్ర్యం ఎప్పుడు లభిస్తుంది?
2. 100 ఏళ్ల %=నా% చరిత్రలో మీ సంస్థ దళితులను మరియు వెనుకబడిన వర్గాలను మీ బానిసలుగా వాడుకోవడమే తప్ప మీ సంస్థ నాయకులుగా , నేటి వరకు ఆర్ఎస్ఎస్ అధినేతగా దళితులెవరూ ఎందుకు మారలేదో వివరించాలి?
3. ఒక మహిళ RSS చీఫ్ ఎందుకు కాలేదు?
4. కుల గణన ఎప్పుడు నిర్వహిస్తారు?
5. దళితులు మరియు వెనుకబడిన తరగతుల రిజర్వేషన్లు వారి జనాభా నిష్పత్తిలో ఎప్పుడు పెరుగుతాయో సమాదానం చెప్పండి?

వనం మహేందర్

భీమ్ ఆర్మీ (భారత్ ఏక్తా మిషన్) తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు

## ఎడిటోరియల్

# కేంద్రం ఉచ్చులో కేజ్రీవాల్..



ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు దగ్గరపడుతున్న కొద్దీ ఆమ్‌ఆద్మీ పార్టీ అధినేత కేజ్రీవాల్‌పై కేంద్ర ప్రభుత్వం ఉచ్చు బిగుస్తోంది. ఈసారి ఎలాగైనా ఆమ్‌ఆద్మీ పార్టీకి ఢిల్లీ రాష్ట్ర ప్రభుత్వ పగ్గాలు దక్కకూడదన్న గట్టిపట్టుదలతో బిజెపి పావులు కదుపుతోంది. ఢిల్లీ మద్యం పాలసీలో రూ.2026 కోట్ల వరకు ప్రభుత్వానికి నష్టం కలిగించే విధంగా స్కామ్ జరిగిందని కాగ్ నివేదిక ఇటీవల బయటపెట్టిన సంగతి తెలిసిందే. ఇప్పుడు ఈ కుంభకోణం కేసులో విచారించడానికి ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్‌కు కేంద్రం అనుమతులివ్వడం అసెంబ్లీ ఎన్నికల ముందు మరిన్ని చిక్కులు కల్పించడమే. ఢిల్లీలోని 70 అసెంబ్లీ స్థానాలను సాధించుకోడానికి బిజెపి, ఆప్, కాంగ్రెస్ పార్టీలు పోరు సాగిస్తున్నా ఇది కేజ్రీవాల్, మోడీ మధ్య ప్రత్యక్షపోరుగా సాగుతోంది. స్థానికంగా కేజ్రీవాల్‌ను ఎదుర్కొనే సరైన స్థానిక నేత ఎవరూ బిజెపికి కనిపించడం లేదు. ఇది మోడీకి చాలా ఇబ్బందిగా తయారైంది. ఢిల్లీ చాలా చిన్న రాష్ట్రమైనప్పటికీ, అసెంబ్లీ ఎన్నికలను డూ ఆర్ డై ప్రాజెక్టుగా బిజెపి చేపడుతోంది. ఇప్పటివరకు ఢిల్లీని 30 మంది ముఖ్యమంత్రులు పాలించారు. వారిలో కేజ్రీవాల్ ఒకరు. ఢిల్లీ రాష్ట్ర జిడిపి దాదాపు 130 బిలియన్ డాలర్లవరకు ఉంటోంది. ఢిల్లీ పాలనా విధానాలు దేశ జాతీయ రాజకీయాలను ప్రభావితం చేస్తున్నాయి. దీంతో ఏదెలాగైనా ఢిల్లీని కొల్లగొట్టాలని మోడీ, ఆయన నాయకుల ఆకాంక్ష. పార్టీలను కొత్తగా ఫిరాయించిన వారందరికీ ఎంపీలతో సహా బిజెపి ఈ ఎన్నికలకు టికెట్లు ఇచ్చింది. అయితే సిఎం అభ్యర్థి ఎవరో తెలియకపోయినా, మోడీ ముఖచిత్రంతో గోడలపై పోస్టర్లు ప్రత్యక్షమవుతున్నాయి. ఢిల్లీలో కూడా డబుల్ ఇంజిన్ పాలన అవసరమని బిజెపి ప్రచారం చేస్తోంది. ఇప్పటికే లెఫ్టినెంట్ గవర్నర్ ద్వారా కేంద్రం ఆప్ ప్రభుత్వ అధికారాలన్నీ హస్తగతం చేసుకుంది. అంతేకాదు ముఖ్యమంత్రి ఆతిశీకి అధికారిక కారు, ఆఫీస్ ఉన్నా, చాలావరకు లెఫ్టినెంట్ గవర్నర్ పర్యవేక్షణలో ఉంటున్నాయి. మరి అలాంటప్పుడు సమస్య ఎక్కడ? బిజెపి రైసినా హిల్స్‌ను పాలించినప్పుడు అదే సమయంలో సివిల్ లైన్స్ సెక్రటేరియట్‌కు 26 ఏళ్లపాటు బిజెపి దూరంగా ఉండవలసి వచ్చింది. దీనికి తోడు 2014 నుంచి మోడీకి కంట్లో నలుసులా కేజ్రీవాల్ తయారయ్యాడు. రానురాను ఢిల్లీ పీఠంపై బలీయమైన నాయకుడుగా కేజ్రీవాల్ తయారవుతారన్న భయం బిజెపికి పట్టుకుంది. కానీ వాస్తవానికి జాతీయస్థాయి ప్రజామోదం, విశ్వసనీయతలో మోడీ ముందు కేజ్రీవాల్ చిన్నవాడే. దశాబ్దం కన్నా ఎక్కువ కాలం మోడీ ప్రధానిగా ఉండడంతో కేజ్రీవాల్ లోయర్ డబుల్ డిజిట్స్‌కు వ్యతిరేకంగా మోడీ వ్యక్తిగత ఇమేజి రేటింగ్ 60% అధిగమించింది. జాతీయ ఎన్నికల్లో ఆ ఇమేజిని మోడీ పదేపదే నిలబెట్టుకుంటున్నారు. 2014, 2019, 2024 లోక్‌సభ ఎన్నికల్లో కాషాయం పార్టీ ఢిల్లీ రాష్ట్రంలోని మొత్తం ఏడు స్థానాలను తుడిచిపెట్టేసింది. స్థానిక ఎన్నికల్లో మాత్రం మోడీ భారీ ఎత్తున ప్రచారం సాగించినప్పటికీ, బిజెపిని కేజ్రీవాల్ మట్టి కరిపించారు. ఢిల్లీ మోడల్ పరిపాలన విధానం ఉపయోగించి కేజ్రీవాల్ పెంచుకుంటున్న సామర్థం కమలనాథుల దళాన్ని కలవరం కలిగిస్తోంది. 2012లో అవినీతికి వ్యతిరేకంగా అన్నాహజారే చేపట్టిన ఉద్యమం ద్వారా కేజ్రీవాల్ వెలుగులోకి వచ్చారు. బిజెపి ప్రధానిగా మొదట మోడీ 2013లో రంగప్రవేశం చేశారు. మోడీ దేశప్రధానిగా పరిపాలన ప్రారంబిస్తున్న సమయంలో కేజ్రీవాల్ తన పార్టీతో 2013లోనే ఢిల్లీలోని మొత్తం 70 సీట్లలో 28ని గెలవగలిగారు. కాంగ్రెస్ పొత్తుతో కేజ్రీవాల్ స్వల్పకాల ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయగలిగారు. లోక్‌సభ ఎన్నికల్లో మోడీ ప్రభంజనానికి కేజ్రీవాల్ ప్రభుత్వం నిలబడలేకపోయినాసరే అప్పటి నుంచి కేజ్రీవాల్ ఎదురులేని ముఖ్యమంత్రిగానే కాకుండా జాతీయస్థాయి పోటీ నాయకునిగా తన స్థానాన్ని సుస్థిరం చేసుకోగలిగారు. గుజరాత్‌తో సహా మిగతా రాష్ట్రాల్లో తన ముద్ర విస్తరించుకోగలిగారు. పంజాబ్‌లో మొత్తం 117 స్థానాలకు 92 స్థానాలను గెల్చుకుని ఆప్ చరిత్రను సృష్టించింది. 12 ఏళ్లలో జాతీయ హోదా కలిగిన ఐదు పార్టీల్లో ఒకటిగా ఆప్ స్థానం సంపాదించగలిగింది. చాలా రాష్ట్రాల్లో కాంగ్రెస్ స్థానాలను ఆప్ స్వాధీనం చేసుకోవడంతో కాంగ్రెస్, రాహుల్ కన్నా ఆప్‌తోనే పొత్తుగా ఉండడానికి ప్రాంతీయపార్టీలు మొగ్గుచూపుతున్నాయి. ప్రస్తుతం ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి మమతా బెనర్జీ, శరద్ పవార్, ఉద్ధవ్ థాకరే, అఖిలేష్ యాదవ్, తదితరనేతలు లిక్కర్ స్కాం సంగతి పక్కనపెట్టి కేజ్రీవాల్‌కు తమ మద్దతును ప్రకటించడం విశేషం.

# ఢిల్లీలో 2013 కథే మళ్లీనా!



ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో 2013 ఫలితాల సరళి పునరావృతమవుతుందా? మసకబారిన ఆమ్‌ఆద్మీ పార్టీ ఆప్ ప్రతిష్ఠ, మారిన రాజకీయ పరిస్థితులు కీలకంగా మారిన 30% స్వింగ్ ఓట్లు, స్పష్టంగా కనిపిస్తున్న ప్రభుత్వ వ్యతిరేకత— వెరసి ఈ సందేహానికి తావిస్తున్నాయి. 2015, 2020 లాంటి ఏకపక్ష వాతావరణం మాత్రం కనిపించడంలేదు. 2013 అంటే— అవసరమైన మెజారిటీ ఎవరికీ రాని పరిస్థితి! 32 స్థానాలతో బిజెపి అతిపెద్ద పార్టీగా అవతరించినా 8 మంది సభ్యుల కాంగ్రెస్ మద్దతుతో 28 స్థానాలు గెలిచిన 'ఆప్' సర్కార్ ఏర్పాటు చేసి, 49 రోజులు మనుగడ సాగించిన కాలమది. 70 స్థానాల అసెంబ్లీలో 36 స్థానాలు ఆపై ఎవరు తెచ్చుకుంటారు? అన్నది పెద్ద ప్రశ్న.. ఇప్పుడు. దేశమంతా ఆసక్తిగా, ప్రత్యర్థి రాజకీయ పక్షాలు ఉత్కంఠగా చూస్తున్న ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు ఫిబ్రవరి 5న జరుగనున్నాయి. పాలక 'ఆప్' కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి, విపక్షం కాంగ్రెస్.. మధ్య ముక్కోణపు పోటీ నెలకొంది. పేరుకు ముక్కోణమే అయినా ప్రధాన పోటీ ఆప్ బిజెపిల మధ్యే! చిట్టచివరి 2024 లోక్‌సభ ఎన్నికల్లో 'ఇండియా కూటమి' భాగస్వాములుగా కలిసి పోటీ చేసిన ఆప్ కాంగ్రెస్‌లు ఇప్పుడు విడివిడిగా తలపడుతున్నాయి. పైపెచ్చు, తృణమూల బెనర్జీ), సమాజ్‌వాదీ పార్టీ (అఖిలేశ్ యాదవ్) వంటి 'ఇండియా కూటమి ఇతర పక్షాలు 'ఆప్'కు బహిరంగ మద్దతు ప్రకటించాయి. ఒక రకంగా కాంగ్రెస్ ఒంటరిదైంది. షీలాదీక్షిత్ ముఖ్యమంత్రిగా మూడు పర్యాయాలు, పదిహేనేళ్లు నిరాఘాటంగా ఢిల్లీని ఏలిన కాంగ్రెస్.. ఇటు అసెంబ్లీ ఎన్నికలు గెలవక, అటు కనీసం ఒక లోక్‌సభ స్థానమైనా తన ఖాతాలో వేసుకోలేక చతికిలపడింది. 2014, 2019, 2024 మూడు లోక్‌సభ ఎన్నికల్లోనూ ఢిల్లీలోని మొత్తం ఏడు సీట్లూ గెలుస్తూ వస్తున్న బిజెపి 1998 తర్వాత ప్రతి అసెంబ్లీ ఎన్నికా ఓడిపోతోంది.ఒక పార్టీకి కట్టుబడకుండా ఎన్నికను, పరిస్థితిని బట్టి అటు ఇటు మారుతున్న దాదాపు 30 శాతం 'స్వింగ్' ఓట్లు ఢిల్లీ ఎన్నికల్లో అత్యంత కీలకమైనవి. అవి ప్రధానంగా లోక్‌సభ ఎన్నికల్లో బిజెపి, కాంగ్రెస్ పార్టీల వైపు, అసెంబ్లీ ఎన్నికలు వచ్చేసరికి 'ఆప్' వైపు మొగ్గుతున్నట్టు గత ఎన్నికల గణాంకాలు చెబుతున్నాయి. ఈ ట్రెండ్‌ను 'బ్రేక్' చేస్తామని, ఈసారి తప్పక తాము ఢిల్లీలో సర్కార్ ఏర్పాటు చేస్తామని బిజెపి ధీమా వ్యక్తం చేస్తోంది. బలంగా వీస్తున్న ప్రభుత్వ వ్యతిరేక పవనాలు, 'ఆప్'కు అంటుకున్న అవినీతి మకిలి, ఆప్ కాంగ్రెస్ విడిగా పోటీ చేస్తుండటం— వంటివన్నీ తమకు కలిసి వచ్చే అంశాలని బిజెపి చెప్పుకుంటోంది. దాదాపు అన్ని సామాజిక వర్గాల్లోనూ ఉన్న స్వింగ్ ఓట్లను ఎప్పట్లాగే, ఏ మేరకు 'ఆప్' తన వైపు తిప్పుకోగలుగుతుంది అనే దాన్ని బట్టి వారి విజయావకాశాలు ఆధారపడి ఉంటాయి. ఢిల్లీ అంతటా స్వచ్ఛంద కార్యకర్తలతో విస్తరించి ఉన్న పార్టీ ఆప్! 2014 లోక్‌సభ ఎన్నికల తర్వాత 2015 అసెంబ్లీ, 2019 లోక్‌సభ ఎన్నికల తర్వాత 2020 అసెంబ్లీ ఎన్నికలను పరిశీలిస్తే సగటున 30 శాతం ఓటు స్వింగ్ బిజెపి కాంగ్రెస్‌ల నుంచి 'ఆప్' వైపుంది. 2015 అసెంబ్లీ తర్వాత 2019 లోక్‌సభ ఎన్నికలు, అలాగే 2020 అసెంబ్లీ ఎన్నికల తర్వాత 2024 లోక్‌సభ ఎన్నికలను పరిశీలించి చూస్తే బిజెపి కాంగ్రెస్ పార్టీల వైపుకు 'ఆప్' నుంచి స్పష్టమైన ఓటు స్వింగ్ కనిపిస్తోంది. అగ్రవర్ణాల మొత్తం ఓట్లలో 30 శాతం స్వింగ్ ఓటుంటే, 2020 నుంచి 2024 ఎన్నికల నాటికి అందులో 28 శాతం ఆప్ నుంచి బిజెపి వైపు మళ్లింది. అలాగే, ఒబిసిల్లో 2530 శాతం స్వింగ్ ఓటుండగా, అందులో 31శాతం బిజెపి వైపు మళ్లింది. దళితుల్లో 4550% స్వింగ్ ఓటుంటే అందులో 47%, ముస్లింలలో 5560% స్వింగ్ ఓటుంటే, అందులో 55% ఓట్లు 'ఆప్' నుంచి బిజెపి వైపు మొగ్గినట్టు 'సిఎస్‌డిఎస్‌లోక్‌నీతి' పోస్ట్‌పోల్ సర్వే డేటా చెప్పింది.

ఢిల్లీ మహానగరంలో ఆప్‌కు 2025 శాతం బేస్ ఓటుండగా బిజెపికి 3540 శాతం బేస్ ఓటుంది. సగటున 30% తన వైపుకు ఆకట్టుకోగలుగుతున్న ఓటు వల్ల స్పష్టమైన ఆధిక్యత లభించి 'ఆప్' గెలుస్తోంది. గత మూడేసి లోక్‌సభ, అసెంబ్లీల ఎన్నికల ఓటింగ్ సరళి, స్వింగ్ తీరును గమనిస్తే ఇది తేటతెల్లమవుతోంది. 2024 లోక్‌సభ ఎన్నికల గణాంకాల మీద సగటున ఒసిల్లో 29%, ఒబిసిల్లో 29%, దళితుల్లో 41% ముస్లింల్లో 41% ఓట్లను తన వైపుకు అదనంగా ఆకట్టుకొని, స్వింగ్ మొగ్గ సాధిస్తేనే రేపటి అసెంబ్లీ ఎన్నికల్లో 'ఆప్'కు గెలుపు సాధ్యమవుతుంది. అంటే మొత్తమ్మీద 30% సగటు స్వింగ్ అన్నమాట!

### ఏ 'పరివర్తన్' వైపు మొగ్గేరో..?


ఢిల్లీ పరిపాలనలో 'పరివర్తన్', 'మార్పు' తెచ్చితీరుతామని బిజెపి అగ్రనేత, ప్రధాని నరేంద్ర మోడీ బల్లగుద్ది చెబుతున్నారు. నీతివంతమైన పాలన అందిస్తామనే నినాదంతో రాజకీయాల్లోకి వచ్చిన అర్వింద్ కేజ్రీవాల్ పదేళ్ల పాలన పూర్తి అవినీతిమయమని ప్రత్యర్థులు ప్రచారం చేస్తున్నారు. ముఖ్యంగా 'ఢిల్లీ మద్యం విధానం' స్కామ్, ఢిల్లీ మాజీ సిఎం కేజ్రీవాల్ సిఎం అధికార నివాసంగా కట్టుకున్న 'అద్దాల మేడ'పై విమర్శలు గుప్పిస్తున్నారు. 'ఆప్' అగ్రశ్రేణి నేతలైన కేజ్రీవాల్, మనీశ్ సిసోడియా, సంజయ్ సింగ్, సత్యేంద్ర జైన్‌లు అరెస్టయి బెయిల్‌పై ఉండటాన్ని ప్రస్తావిస్తున్నారు. ఇదే కేజ్రీవాల్ పాతిక సంవత్సరాల కింద రాజకీయాల్లోకి రాక ముందు "పరివర్తన్" పేరిట ఒక స్వచ్ఛంద సంస్థను నడుపుతూ 'సమాచార హక్కు' మాధ్యమంగా ఉద్యమించిన సంగతి తెలిసిందే! అప్పుడే ఆయనకు ప్రతిష్ఠాత్మక "రామన్ మెగ్‌సేసే" అవార్డు లభించింది. సుపరిపాలన, సంక్షేమ కార్యక్రమాలకు పెద్ద పీట వేసిన 'ఆప్' ఢిల్లీ ప్రభుత్వానికి కేంద్రం సహాయ నిరాకరణ చేస్తోందని ప్రచారం అందుకుంది.

లెఫ్టినెంట్ గవర్నర్ రూపంలో రాష్ట్ర ప్రభుత్వానికి అడ్డంకులు సృష్టిస్తూ రాజకీయం చేస్తోందన్నది బిజెపిపై వారిది ప్రధాన విమర్శ. ఆర్థిక అసమానతలున్న సమాజంలో విద్య, వైద్యం, ప్రభుత్వమే మెరుగ్గా నిర్వహిస్తూ, ఇతరత్రా పేదలకు సబ్సిడీలు ఇవ్వటం సర్కారు బాధ్యత అని 'ఆప్' వివరిస్తోంది. విద్యుత్, తాగునీటి సరఫరాలో తమ ప్రభుత్వం ఇచ్చే సబ్సిడీ 'ఉచితాల' కింద రాదంటూ— రేవడీ పే చర్చా' చేపట్టి పేద, మధ్య తరగతి వర్గాలను ఆకట్టుకునే యత్నం చేస్తోంది. సగటున, ప్రతి ఇంటికి నెలకు రూ. 2464 మేర ప్రయోజనం కల్పిస్తున్నట్టు ప్రచారం చేపట్టింది. 'ఆప్' ప్రభుత్వపు పథకాలు నిలిచేవి కావు, కేవలం జనాకర్షక పథకాలు అంటూనే, తాము అధికారంలోకి వస్తే అవి రద్దు కావు, కొనసాగుతాయి అనటం ద్వారా బిజెపి, కాంగ్రెస్‌ల వాదనల్లోని డొల్లతనం ఇట్టే బట్టబయలవుతోంది. తాము అధికారంలోకి వస్తే నిరుద్యోగులకు నెలకు రూ. 8500/ ఇస్తామని, అది ఉచితంగా కాకుండా శిక్షణలో, కంపెనీలు పరిశ్రమల్లో పనితో ముడిపెడతామని కాంగ్రెస్ పార్టీ ప్రకటించింది. ఎవరి ఓటు బ్యాంకు వారికి, అసెంబ్లీ లోక్‌సభ ఎన్నికల్ని బట్టి అనుకూలమైన స్వింగ్ వారికి ఉన్నందున— ఎన్నికల ప్రచారంలో ఆయా పార్టీలు చేస్తున్న ప్రచారాంశాలు, వాటి వివరణలు (న్యారెటివ్స్) ప్రాధాన్యత సంతరించుకుంటున్నాయి. ఒక రకంగా అవే మొగ్గను నిర్ణయిస్తాయేమో?

### నిలువకుంటే— ఎదురీతే!

ఇన్నాళ్లు 'ఆప్', దాని ప్రారంభకుడు అర్వింద్ కేజ్రీవాల్ కున్న రాజకీయ ప్రత్యేకతలు ఎన్నికల రాజకీయాల్లో స్పష్టమైన ఆధిక్యతను ఇస్తూ వస్తున్నాయి. అందువల్లే 'ఢిల్లీ మోడల్' పరిపాలన వారికి వరుస మూడు (2013, 2015, 2020) విజయాలను, ప్రభుత్వాలను ఇవ్వగలిగింది. 2022 లో పంజాబ్ రాష్ట్రంలోని 'ఆప్' అధికారంలోకి రాగలిగింది. కాని ఇటీవలి కాలంలో ఆ ప్రత్యేకతకు గండిపడుతోంది. 'లిక్కర్ స్కామ్', అద్దాల మేడ అవినీతి' కారణంగా ఆప్ ప్రతిష్ఠ కొంత మేర మసకబారింది. అయితే ఇది.. ప్రత్యర్థుల ప్రచారాలకు, కేంద్ర ప్రభుత్వ నిర్వహణలోని దర్యాప్తు సంస్థలకు, మీడియా కథనాలకు మాత్రమే పరిమితమైందా? లేక ఢిల్లీ ఓటర్లలోకీ వెళ్లిందా? అన్నది రేపటి ఎన్నికలతో గాని స్పష్టం కాదు. ప్రత్యర్థుల ప్రచారాలను ప్రజలు ఎంత మేర నమ్ముతున్నారు అన్నది తుది ఫలితాన్ని తేలుస్తుంది. ఇదివరకటి ఎన్నికల సరళి, లోక్‌సభ అసెంబ్లీ ఎన్నికల నడుమ మారుతున్న 'స్వింగ్'ను బట్టి చూస్తే— 'ఆప్'కు అనుకూల పరిస్థితులుండాలి. కాని ఇటీవలి హర్యానా, మహారాష్ట్ర ఎన్నికల్లో బిజెపి, దాని మిత్రపక్షాల "ఎన్నికల వ్యవహారదక్షత" ఇప్పుడు ఢిల్లీలో దూకుడు చూస్తే— సందేహాలు తప్పవు. గణాంకాలు మాత్రం 'ఆప్' వైపే ఉన్నాయి. 2013 ఎన్నికల నుంచి 'ఆప్' వరుసగా, నిరవధికంగా గెలుస్తున్న స్థానాలు 26 ఉన్నాయి. ఇప్పటి వరకు ఏ ఎన్నికలోనూ ఆప్ గెలవనిది ఒక సీటు మాత్రమే! 2008 (నియోజకవర్గాల పునర్విభజన తర్వాతి) నుంచి బిజెపి వరుసగా అన్ని ఎన్నికల్లో ఓడిపోతున్న స్థానాలు 23 ఉంటే, అలా కాంగ్రెస్ ఓడిపోతున్న స్థానాలు 25 ఉన్నాయి. గణాంకాలు గత చరిత్ర ఎంత ఘనంగా ఉన్నా— 'ఆప్' తన ప్రత్యేకతలు ప్రజాహృదయాల్లో నిలుపుకోకుంటే మాత్రం 'ఎదురీత' తప్పదు!

# భక్తి -వ్యాపారం!



తిరుపతి తొక్కిసలాటలో ఆరుగురి ప్రాణాలు పోయాయి. ఈ ఆలయానికి ఉన్న జాతీయ, అంతర్జాతీయ పేరు ప్రఖ్యాతుల వల్ల ఈ సంఘటన మరింత సంచలనమైంది. దీనికి కొద్ది రోజుల ముందు 'మా ఆలయాలను మాకే అప్పగించండి' అని విజయవాడలో శంఖారావం పూరించిన పీఠాధిపతులు, మతాధిపతులు మాత్రం మరణించిన ఈ భక్తుల కుటుంబాల్లో ఒక్కరిని కూడా పరామర్శించిన దాఖలా లేదు.వైకుంఠ దర్శనం కొద్దిమంది పుజారులు, అగ్రకులాల్లోని సంపన్నులు మాత్రమే చేసేదిగా వుండేది. ప్రజలకు అంతగా తెలిసేది కాదు. అయితే ప్రచార ప్రభావంతో తొలి ఏకాదశి రోజున తెల్లవారుజామునే రాష్ట్రంలో అనేక చిన్న, పెద్ద దేవాలాయాల ముందు ఏడాదికేడాది భారీ క్యూలైన్లు పెరిగిపోతున్నాయి. దీనివల్ల ఆలయాలకు ఆదాయంతో పాటు, అనేక వ్యాపారాలు పెరిగాయి. ప్రాంతీయ ఆలయాల దగ్గరే ఇంతగా జనం పెరుగుతుంటే, అంతర్జాతీయంగా పేర్గాంచిన తిరుమల మాత్రం ఎందుకు వెనుకబడుతుంది. అక్కడికి భక్తుల రద్దీ భారీగా పెరిగింది. అందుకే ఒక్క రోజు జరగాల్సిన వైకుంఠ దర్శనాన్ని గత ఇరవైఐదు సంవత్సరాల క్రితం నుండి ఆ మరుసటి రోజు ద్వాదశి రోజుకు పెంచి దేశ, విదేశాల్లో ప్రచారం చేశారు. మరింతగా రద్దీ పెరగడంతో ఈ ద్వారాన్ని ఏకంగా పది రోజుల వరకు తెరచి వుంచాలని గత ప్రభుత్వ కాలంలో టిటిడి నిర్ణయించింది. అప్పటి వరకు రోజుకు పది వేల మందికి మాత్రమే వున్న దర్శన భాగ్యాన్ని ప్రస్తుత కూటమి ప్రభుత్వం 60 నుండి 75 వేల మందికి పెంచింది. అంటే పది రోజుల్లో ఏడు లక్షల మంది వైకుంఠ ద్వారం ద్వార దర్శనం చేసుకోవచ్చు. ఇలా ఒక్క రోజు జరగాల్సిన వైకుంఠ దర్శనం రెండు రోజులకు, ఆ తర్వాత పదిరోజులకు పెరగడం సమ్మతమా, అసమ్మతమా అని వేదవేదాంగ పండితులు టీవీల్లో చర్చోప చర్చలు చేశారు, చేస్తున్నారు. జనం మాత్రం పెద్ద సంఖ్యలో తిరుపతికి వస్తున్నారు. ఒక్క వైకుంఠ దర్శనమే కాదు, పుష్కరాలకు, కుంభమేళాలకు, అయ్యప్ప, భవానీ, వెంకటేశ్వర మాలలు, ప్రవచన సభలకు, స్వస్థత సభలకు ఇలా ఒక్కటేమిటి భక్తి కార్యాలన్నింటికీ జనం పెద్ద సంఖ్యలో వెళ్తున్నారు.ప్రపంచీకరణ విధానాలు ఒకవైపు ఉపాధి అవకాశాలు తగ్గించి, మరోవైపు ఆశలు, భ్రమలు పెంచి ప్రజలను అప్పుల ఊబిలో ముంచేశాయి. ఈ స్థితి నుండి బయట పడటానికి ప్రజలు ఒకవైపు రాజకీయ పార్టీలను, మరోవైపు మత విశ్వాసాలను ఆశ్రయిస్తున్నారు. పార్టీల హామీలను నమ్మి మోసపోవడం, కనిపించని దైవం కరుణిస్తుందేమోనని ఆశపడి మరింతగా అప్పుల్లో కూరుకుపోవడం, తొక్కిసలాటల్లో చనిపోవడం పెరిగింది. తిరుపతి తొక్కిసలాటలో ప్రాణాలు కోల్పోయి, గాయపడి ప్రజలు ఇబ్బందులు పడుతుంటే సాక్షాత్తు ముఖ్యమంత్రి ఎదురుగానే టిటిడి ధర్మకర్తలు, అధికారులు వాదోపవాదాలు చేసుకోవడం, ఉచిత దర్శనాల టోకెన్లు అడుక్కునేవారిలాగా చూస్తున్నారని పాలక మండలి సభ్యులు వాపోవడం, కొత్తగా హైందవ ధర్మ సంరక్షణ భుజకీర్తులు ధరించిన పవన్ కల్యాణ్ క్షమాపణలు చుట్టూ తిప్పడం, ఓ పత్రికాధిపతి కొత్తపలుకులు చూసిన ఏ తెలుగువారికైనా వందల ఏళ్ళనాటి వేమన 'ఆత్మశుద్ధి లేని ఆచార మదియేల, భాండశుద్ధి లేని పాకమేల? చిత్తశుద్ధి లేని శివపూజలేలరా?' పద్యం గుర్తుకు వస్తుంది. ~శాస్త్ర విజ్ఞానం పెరిగేకొద్దీ ఆరాధన, విశ్వాసం తగ్గిపోవాలి. కానీ ఆచరణలో అందుకు విరుద్ధంగా జరుగుతున్నట్లు కనిపిస్తుంది. ప్రజల మనస్సుల్లో తరతరాలుగా నాటుకున్న విశ్వాసాన్ని వ్యాపార సరుకుగా మార్చి కంపెనీలు, రాజకీయాలకు వాడుకొని పాలక పార్టీలు లాభపడుతున్నాయి. ప్రత్యేక దర్శనాలు, పుష్కరాలు, మేళాలు, ఇస్తమాలు, స్వస్థత సభలకు లక్షల సంఖ్యలో జనాన్ని పోగేస్తున్నారు. అసౌకర్యాల నడుమ జరుగుతున్న తొక్కిసలాటల్లో ప్రజలు ప్రాణాలు కోల్పోతున్నారు. ఇప్పటి వరకు దేశంలో జరిగిన కొన్ని ప్రధాన తొక్కిసలాటల్లో చనిపోయిన వారిలో అత్యధికులు పేదలు, శూద్రులు, దళితులు, గిరజనులు మాత్రమే. 1954 ఫిబ్రవరి 3న అలహాబాద్ కుంభమేళాలో దాదాపు 800 మంది, 1986 ఏప్రిల్ 14 హరిద్వార్‌లో 46 మంది, 1996 జులై 15న మధ్యప్రదేశ్ ఉజ్జయిని ఘటనలో 60 మంది, 1999 జనవరి 14న శబరిమలై దుర్ఘటనలో 53 మంది, 1996 సెప్టెంబరు 18న కోల్‌కతాలో 35 మంది, 2003 ఆగస్టు 27న నాసిక్ కుంభమేళాలో 29 మంది, 2005 జనవరి 25న మహారాష్ట్ర సతారాలో 300 మంది, 2008 సెప్టెంబరు 30న రాజస్థాన్‌లోని చాముండి ఆలయ దుర్ఘటనలో 249 మంది, అదే ఏడాది ఆగస్టు 3న హిమాచల్‌ప్రదేశ్‌లో నైనాదేవి ఆలయం వద్ద 162 మంది, 2010 మార్చి 4న ఉత్తరప్రదేశ్ రాంజానకీ ఆలయంలో చోటు చేసుకున్న దుర్ఘటనలో 63 మంది, 2011 జనవరి 14న శబరిమలై సంఘటనలో106 మంది మృత్యువాత పడ్డారు. 2013 అక్టోబరు 14న మధ్యప్రదేశ్‌లో దేవీ నవరాత్రుల సందర్భంగా 115 మంది, అదే ఏడాది అలహాబాద్ కుంభమేళాలో 37 మంది, 2015 జులై 14న రాజమండ్రి గోదావరి పుష్కరాల్లో 30 మంది మరణించారు. ముస్లిం, క్రైస్తవ మత కార్యక్రమాల్లో కూడా ఇలాంటి మరణాలు అనేకం జరిగాయి.

%ప్రజల్లో భక్తిభావాలు చాలా కాలంగా వున్నా, ప్రపంచీకరణ విధానాలు ప్రారంభమైన 1991 తర్వాత వాటిని వ్యాపారంగా మార్చడం పెరిగింది. 2000 తర్వాత పూర్తిగా మతపరమైన కార్యక్రమాలు మాత్రమే ప్రసారం చేసే ఛానళ్లు దేశంలోనూ, రాష్ట్రంలోనూ పెరిగాయి. దుబారుకి చెందిన వ్యాపారవేత్త కిషోర్ మెహతా దేశంలో ఇలాంటి ఛానల్‌ను మొదట ప్రారంభించాడు. ఆ తర్వాత బాబా రాందేవ్, పండిట్ రవిశంకర్‌జీ లాంటి వారు రంగ ప్రవేశం చేశారు. రాందేవ్ సంస్కార్ ఇన్‌ఫో టివి ప్రై లిమిటెడ్, ఆశా బ్రాడ్‌కాస్టింగ్ లిమిటెడ్ పేరుతో ఆస్తా టీవీ, సంస్కార్ టీవీ, అరిహంత్ టీవీ, ఆస్తా భజన టీవీ, సంత్సంగ్ టీవీ, ఆస్తా తెలుగు, కన్నడ, తమిళం ఛానళ్లు ఇలా విస్తరించాయి. ఇందులో భక్తిభావం ఎంతోకానీ ఆదాయ పుష్టి మాత్రం ఎక్కువే. ఒక నెలకు రోజుకు ఒకసారి పది సెకన్ల వ్యాపార ప్రకటనకు ఆస్తా టీవీ రూ.80 వేలు, సంస్కార్ టీవీ రూ.1,15,000 తీసుకుంటుందని ప్రముఖ జర్నలిస్టు జ్యోతేంద్ర దూబే పరిశోధించి ప్రకటించారు. సంస్కార్ టీవీ 33.4 కోట్ల టర్నోవర్‌పై 8.7 కోట్ల లాభాన్ని అంటే 26 శాతం లాభం సంపాదించింది. మన రాష్ట్రంలో భక్తి టీవీ తుమ్మల నరేంద్ర చౌదరి రచన టెలివిజన్ నెట్‌వర్క్ పేరుతో ప్రారంభించాడు. ఆ తర్వాత అనేకమంది భక్తి వ్యాపారంలో మునిగి తేలుతున్నారు. వ్యాపారానికి మతంతో పని లేదనేందుకు చక్కటి ఉదాహరణ 'జీ ఎంటర్‌టైన్‌మెంట్ నెట్‌వర్క్'. ఈ సంస్థ 2003లో 'జీ జాగరణ్' అనే హిందూ మత భక్తి ఛానల్‌ని, 2010లో 'జీ సలామ్' అనే ఇస్లాం భక్తి ఛానల్‌ను ప్రారంభించింది. ఎవరికి ఏం కావాలో అది చూయించడం అందరికీ మాత్రం కంపెనీల ప్రకటనలను ప్రచారం చేసి దేశీయ చిన్న, మధ్యతరహా కంపెనీలను దివాళా తీయించడం. టీవీలు మాత్రమే కాదు, యూట్యూబ్ ఛానళ్లు, పత్రికలు అనేకం భక్తి పేరుతో అత్యధిక లాభాల్లో నడుస్తున్నాయి.కేంద్రంలో బిజెపి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఇది మరింతగా పెరిగింది. రాందేవ్ పతంజలి వ్యాపారం వేల కోట్లకు పెరిగింది. దేరా బాబా లాంటి వారు శత కోటీశ్వరులయ్యారు.


# గాజాలో కాల్పుల విరమణ ఒప్పందానికి ఇజ్రాయెల్, హమాస్ అంగీకారం- అమెరికా, ఖతార్ ఏం చెబుతున్నాయంటే..






దాదాపు 15 నెలల యుద్ధం తర్వాత గాజాలో కాల్పుల విరమణ, బందీల విడుదల విషయంలో ఇజ్రాయెల్, హమాస్ ఒక ఒప్పందానికి వచ్చాయని మధ్యవర్తులైన అమెరికా, ఖతార్ తెలిపాయి.ఈ ఒప్పందం నుంచి అమల్లోకి వస్తుందని ఖతార్ ప్రధానమంత్రి షేక్ మొహమ్మద్ బిన్ అబ్దుల్ రహమాన్ అల్ థాని చెప్పారు. ఈ ఒప్పందాన్ని ఇజ్రాయెల్ మంత్రివర్గం ఆమోదించిందన్నారు."ఇది గాజాలో యుద్ధాన్ని ఆపుతుంది. దీని వల్ల పాలస్తీనీయులకు అవసరమైన మానవీయ సాయం అందుతుంది. బందీలను వారి కుటుంబ సభ్యులను కలుపుతుంది" అని అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ అన్నారు.ఈ ఒప్పందానికి మద్దతిచ్చిన జో బైడెన్‌కు ఇజ్రాయెల్ ప్రధానమంత్రి నెతన్యాహు ధన్యవాదాలు తెలిపారు. ఇది పాలస్తీనా ప్రజల మనో ధైర్యానికి దక్కిన ఫలితమని హమాస్ నాయకుడు ఖలీల్ అల్–హయ్యా అన్నారు.అనేక మంది పాలస్తీనీయులు, ఇజ్రాయెల్ బందీల బంధువులు ఈ వార్త విని వేడుకలు చేసుకున్నారు.అయితే గాజాలో దాడులు మాత్రం ఆగలేదు. తాజా ఒప్పందం గురించి ఖతార్ ప్రకటన చేసిన తర్వాత కూడా ఇజ్రాయెల్ చేసిన వైమానిక దాడిలో 20 మంది ప్రజలు చనిపోయారని హమాస్ నాయకత్వంలోని పౌర రక్షణ సంస్థ తెలిపింది.ఈ ఆరోపణల మీద ఇజ్రాయెల్ సైన్యం నుంచి ఎలాంటి ప్రకటన రాలేదు. 2023 అక్టోబర్ 7న హమాస్ ఇజ్రాయెల్ భూభాగంలోకి చొచ్చుకు వచ్చి దాదాపు 1200 మందిని చంపి, 251 మందిని బందీలుగా పట్టుకెళ్లింది. దీంతో హమాస్‌ను అంతమొందిస్తామంటూ ప్రకటించిన ్రజాయెల్.. ిగజాలో యుద్ధం ప్రారంభించింది.ఈ యుద్ధం వల్ల గాజాలో ఇప్పటి వరకు 46,700 మందికి పైగా చనిపోయారని హమాస్ నాయకత్వంలోని ఆరోగ్యశాఖ తెలిపింది.ఇజ్రాయెల్ దాడులతో 23 లక్షల మంది నిర్వాసితులయ్యారని, భారీగా విధ్వంసం జరిగిందని హమాస్ చెబుతోంది. గాజాలో ప్రజలకు ఆహారం, ఇంధనం, ఔషధాలు, వసతితో పాటు అనేక మందికి అత్యవసర సాయం అవసరమని హమాస్ అంటోంది.హమాస్ దగ్గర ఇంకా 94 మంది బందీలు ఉన్నారని, అందులో 34 మంది చనిపోయినట్లు అనిపిస్తోందని ఇజ్రాయెల్ చెబుతోంది. వీరితో పాటు యుద్ధానికి ముందు హమాస్ వద్ద ఉన్న నలుగురు ఇజ్రాయెలీలలో ఇద్దరు చనిపోయారని తెలిపింది.తొలి దశ (మొదటి ఆరు వారాలు) కాల్పుల విరమణ ప్రారంభం కావడానికి ముందు ఇరు వర్గాలు ప్రశాంతంగా ఉండాలని ఖతార్ ప్రధానమంత్రి కోరారు. ఇజ్రాయెల్‌లోని జైళ్లలో ఉన్న పాలస్తీనా ఖైదీలకు బదులుగా హమాస్ చెరలో ఉన్న 33 మంది బందీలను విడుదల చేస్తారని అన్నారు. బందీల్లో మహిళలు, పిల్లలు, వృద్ధులు ఉన్నారు.గాజాలో జన సాంద్రత ఎక్కువగా ఉన్న తూర్పు ప్రాంతం నుంచి ఇజ్రాయెల్ సైన్యాన్ని ఉపసంహరించుకుంటుంది. నిరాశ్రయులైన పాలస్తీనీయులు తిరిగి తమ ఇళ్లకు చేరుకుంటారు. ఇకపై ఇక్కడికి ప్రతి రోజూ మానవీయ సాయం కింద సరుకులు తీసుకొచ్చే లారీలు రానున్నాయి.రెండో దశ చర్చల్లో భాగంగా మిగతా బందీల విడుదల, గాజా నుంచి ఇజ్రాయెల్ బలగాల పూర్తి ఉపసంహరణ, ప్రశాంతత పునరుద్ధరణ గురించి మాట్లాడతారు. ఈ చర్చలు జనవరి 16 నుంచి ప్రారంభం అవుతాయి.మూడోది, చివరి దశ చర్చల్లో భాగంగా గాజా పునర్నిర్మాణం, మిగిలిన బందీల శరీరాల అప్పగింతపై చర్చిస్తారు."రెండు, మూడు దశలకు సంబంధించి స్పష్టమైన కార్యాచరణ సిద్ధంగా ఉంది" అని షేక్ మొహమ్మద్ చెప్పారు. చర్చించాల్సిన అంశాలు ఖరారైన తర్వాత రెండు రోజుల్లో చర్చలకు సంబంధించిన ఒప్పందాన్ని వెల్లడిస్తామని ఆయన అన్నారు.ఈ చర్చల్లో మధ్యవర్తులుగా ఉన్న ఖతార్, అమెరికా, ఈజిప్టు దేశాలు ఈ ఒప్పందంలోని అంశాలు అమల్లోకి వచ్చేలా చూస్తాయని ఆయన చెప్పారు.కాల్పుల విరమణ ఒప్పందానికి సంబంధించిన ప్రణాళిక 8 నెలల క్రితమే సిద్ధమైందని అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ చెప్పారు."మేము ఈ వార్తను స్వాగతిస్తున్నప్పటికీ, అక్టోబర్ 7న హమాస్ దాడిలో మరణించినవారి కుటుంబాలను కూడా గుర్తుంచుకుంటాం. అలాగే యుద్ధంలో ప్రాణాలు కోల్పోయిన అమాయక ప్రజలను కూడా.." అని ట్రంప్ ఒక ప్రకటనలో చెప్పారు.తర్వాత జరిగిన ఓ ప్రెస్ కాన్ఫరెన్స్‌లో మాట్లాడిన బైడెన్, ఈ ఒప్పందం కుదరడంలో కాబోయే అధ్యక్షుడు డోనల్డ్ ట్రంప్ అందించిన సాయాన్ని గుర్తుచేశారు. సోమవారం తాను ప్రమాణ స్వీకారం చేయడానికి ముందే బందీలను విడుదల చేసేలా ట్రంప్ ఇరు పార్టీల మీద ఒత్తిడి తెచ్చారని బైడెన్ చెప్పారు."కొన్ని రోజులుగా మేమంతా ఒక బృందంగా పని చేస్తున్నాం" అని బైడెన్ అన్నారు.కాల్పుల విరమణ ఒప్పందం కుదిరిన విషయాన్ని ముందుగా డోనల్డ్ ట్రంప్ ప్రకటించారు. ఆ తర్వాత వైట్ హౌస్, ఖతార్ ప్రకటన చేశాయి."బందీల విడుదలకు మద్దతిచ్చినందుకు ధన్యావాదాలు" అంటూ ఇజ్రాయెల్ ప్రధానమంత్రి బెంజమిన్ నెతన్యాహు కార్యాలయం ట్రంప్‌కు ధన్యవాదాలు తెలిపింది."బందీలంతా స్వదేశానికి చేరుకునేందుకు ప్రధానమంత్రి కట్టుబడి ఉన్నారు" అని ఆ ప్రకటనలో పేర్కొంది."ప్రస్తుత ఒప్పందంలో పేర్కొనాల్సిన పూర్తి వివరాలపై కసరత్తు జరుగుతోందని, అది పూర్తైన తర్వాతే ఒప్పందం బయటకు వస్తుంది" అని ఇజ్రాయెల్ ప్రధాని కార్యాలయం తెలిపింది.ు అనుభవించిన బాధను మర్చిపోం, క్షమించం' అని గాజా చీఫ్ ఖలీల్ అల్ హయ్యా అన్నారుమర్చిపోము, క్షమించముఈ ఒప్పందాన్ని ఇజ్రాయెల్ మంత్రి వర్గం ఆమోదించిన తర్వాత ఇజ్రాయెల్ ప్రభుత్వం విడుదల చెయ్యబోయే పాలస్తీనా ఖైదీల జాబితాను ప్రకటిస్తారు. వారి కుటుంబ సభ్యులు ఏదైనా చెప్పాలనుకుంటే 48 గంటల్లోపు దరఖాస్తు చేసుకోవచ్చు. ఇజ్రాయెల్ జైళ్లలో ఉన్న పాలస్తీనా ఖైదీల్లో కొంత మంది హత్య, తీవ్రవాదం వంటి నేరాలకు గాను యావజ్జీవ కారాగార శిక్ష అనుభవిస్తున్నారు."శత్రువుతో పోరాటంలో ఇది ఒక మైలు రాయి. మన ప్రజల స్వేచ్ఛ, పునరాగమనం లక్ష్యంగా సాగుతున్న యుద్ధంలో కీలక మలుపు" అని హమాస్ తరపున చర్చల్లో పాల్గొన్న గాజా చీఫ్ ఖలీల్ అల్– హయ్యా చెప్పారు."గాజా పునర్నిర్మాణం, బాధను తొలగించడం, గాయాలను మాన్పడం" పై హమాస్ దృష్టి పెడుతుందని చెప్పారు.అదే సమయంలో గాజాలో పాలస్తీనీయులు అనుభవించిన బాధను గుర్తు చేస్తూ.. "మేం మర్చిపోం, మేం క్షమించం" అని అన్నారు.కాల్పుల విరమణ ఒప్పందం కుదిరిందని తెలియగానే సెంట్రల్ గాజా పట్టణం దీర్ అల్ బలా, ఖాన్ యూనిస్‌లో పాలస్తీనా జండాలు ఎగరవేస్తూ ప్రజలు వేడుక చేసుకుంటున్న ఫొటోలు ఆన్‌లైన్‌లో కనిపించాయి.బందీల బంధువులు కూడా తమ వారు విడుదల అవుతారని హర్షం వ్యక్తం చేశారు. దాదాపు 15 నెలల యుద్ధం తర్వాత గాజాలో కాల్పుల విరమణ, బందీల విడుదల విషయంలో ఇజ్రాయెల్, హమాస్ ఒక ఒప్పందానికి వచ్చాయని మధ్యవర్తులైన అమెరికా, ఖతార్ తెలిపాయి.ఈ ఒప్పందంనుంచి అమల్లోకి వస్తుందని ఖతార్ ప్రధానమంత్రి షేక్ మొహమ్మద్ బిన్ అబ్దుల్ రహమాన్ అల్ థాని చెప్పారు. ఈ ఒప్పందాన్ని ఇజ్రాయెల్ మంత్రివర్గం ఆమోదించిందన్నారు."ఇది గాజాలో యుద్ధాన్ని ఆపుతుంది. దీని వల్ల పాలస్తీనీయులకు అవసరమైన మానవీయ సాయం అందుతుంది. బందీలను వారి కుటుంబ సభ్యులను కలుపుతుంది" అని అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ అన్నారు.ఈ ఒప్పందానికి మద్దతిచ్చిన జో బైడెన్‌కు ఇజ్రాయెల్ ప్రధానమంత్రి నెతన్యాహు ధన్యవాదాలు తెలిపారు. ఇది పాలస్తీనా ప్రజల మనో ధైర్యానికి దక్కిన ఫలితమని హమాస్ నాయకుడు ఖలీల్ అల్–హయ్యా అన్నారు.అనేక మంది పాలస్తీనీయులు, ఇజ్రాయెల్ బందీల బంధువులు ఈ వార్త విని వేడుకలు చేసుకున్నారు.అయితే గాజాలో దాడులు మాత్రం ఆగలేదు. తాజా ఒప్పందం గురించి ఖతార్ ప్రకటన చేసిన తర్వాత కూడా ఇజ్రాయెల్ చేసిన వైమానిక దాడిలో 20 మంది ప్రజలు చనిపోయారని హమాస్ నాయకత్వంలోని పౌర రక్షణ సంస్థ తెలిపింది.ఈ ఆరోపణల మీద ఇజ్రాయెల్ సైన్యం నుంచి ఎలాంటి ప్రకటన రాలేదు.గాజాలో కాల్పుల విరమణ ఒప్పందం కొలిక్కి వచ్చిందనే సంకేతాలు, షరతులు ఇవేనా?2023 అక్టోబర్ 7న హమాస్ ఇజ్రాయెల్ భూభాగంలోకి చొచ్చుకు వచ్చి దాదాపు 1200 మందిని చంపి, 251 మందిని బందీలుగా పట్టుకెళ్లింది. దీంతో హమాస్‌ను అంతమొందిస్తామంటూ ప్రకటించిన ఇజ్రాయెల్.. గాజాలో యుద్ధం ప్రారంభించింది.ఈ యుద్ధం వల్ల గాజాలో ఇప్పటి వరకు 46,700 మందికి పైగా చనిపోయారని హమాస్ నాయకత్వంలోని ఆరోగ్యశాఖ తెలిపింది.ఇజ్రాయెల్ దాడులతో 23 లక్షల మంది నిర్వాసితులయ్యారని, భారీగా విధ్వంసం జరిగిందని హమాస్ చెబుతోంది. గాజాలో ప్రజలకు ఆహారం, ఇంధనం, ఔషధాలు, వసతితో పాటు అనేక మందికి అత్యవసర సాయం అవసరమని హమాస్ అంటోందిహమాస్ దగ్గర ఇంకా 94 మంది బందీలు ఉన్నారని, అందులో 34 మంది చనిపోయినట్లు అనిపిస్తోందని ఇజ్రాయెల్ చెబుతోంది. వీరితో పాటు యుద్ధానికి ముందు హమాస్ వద్ద ఉన్న నలుగురు ఇజ్రాయెలీలలో ఇద్దరు చనిపోయారని తెలిపింది.తొలి దశ (మొదటి ఆరు వారాలు) కాల్పుల విరమణ ప్రారంభం కావడానికి ముందు ఇరు వర్గాలు ప్రశాంతంగా ఉండాలని ఖతార్ ప్రధానమంత్రి కోరారు. ఇజ్రాయెల్‌లోని జైళ్లలో ఉన్న పాలస్తీనా ఖైదీలకు బదులుగా హమాస్ చెరలో ఉన్న 33 మంది బందీలను విడుదల చేస్తారని అన్నారు. బందీల్లో మహిళలు, పిల్లలు, వృద్ధులు ఉన్నారు.గాజాలో జన సాంద్రత ఎక్కువగా ఉన్న తూర్పు ప్రాంతం నుంచి ఇజ్రాయెల్ సైన్యాన్ని ఉపసంహరించుకుంటుంది. నిరాశ్రయులైన పాలస్తీనీయులు తిరిగి తమ ఇళ్లకు చేరుకుంటారు. ఇకపై ఇక్కడికి ప్రతి రోజూ మానవీయ సాయం కింద సరుకులు తీసుకొచ్చే లారీలు రానున్నాయి.రెండో దశ చర్చల్లో భాగంగా మిగతా బందీల విడుదల, గాజా నుంచి ఇజ్రాయెల్ బలగాల పూర్తి ఉపసంహరణ, ప్రశాంతత పునరుద్ధరణ గురించి మాట్లాడతారు. ఈ చర్చలు జనవరి 16 నుంచి ప్రారంభం అవుతాయి.మూడోది, చివరి దశ చర్చల్లో భాగంగా గాజా పునర్నిర్మాణం, మిగిలిన బందీల శరీరాల అప్పగింతపై చర్చిస్తారు."రెండు, మూడు దశలకు సంబంధించి స్పష్టమైన కార్యాచరణ సిద్ధంగా ఉంది" అని షేక్ మొహమ్మద్ చెప్పారు. చర్చించాల్సిన అంశాలు ఖరారైన తర్వాత రెండు రోజుల్లో చర్చలకు సంబంధించిన ఒప్పందాన్ని వెల్లడిస్తామని ఆయన అన్నారు.ఈ చర్చల్లో మధ్యవర్తులుగా ఉన్న ఖతార్, అమెరికా, ఈజిప్టు దేశాలు ఈ ఒప్పందంలోని అంశాలు అమల్లోకి వచ్చేలా చూస్తాయని ఆయన చెప్పారు. కాల్పుల విరమణ ఒప్పందానికి సంబంధించిన ప్రణాళిక 8 నెలల క్రితమే సిద్ధమైందని అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ చెప్పారు."మేము ఈ వార్తను స్వాగతిస్తున్నప్పటికీ, అక్టోబర్ 7న హమాస్ దాడిలో మరణించినవారి కుటుంబాలను కూడా గుర్తుంచుకుంటాం. అలాగే యుద్ధంలో ప్రాణాలు కోల్పోయిన అమాయక ప్రజలను కూడా.." అని ట్రంప్ ఒక ప్రకటనలో చెప్పారు.తర్వాత జరిగిన ఓ ప్రెస్ కాన్ఫరెన్స్‌లో మాట్లాడిన బైడెన్, ఈ ఒప్పందం కుదరడంలో కాబోయే అధ్యక్షుడు డోనల్డ్ ట్రంప్ అందించిన సాయాన్ని గుర్తుచేశారు. సోమవారం తాను ప్రమాణ స్వీకారం చేయడానికి ముందే బందీలను విడుదల చేసేలా ట్రంప్ ఇరు పార్టీల మీద ఒత్తిడి తెచ్చారని బైడెన్ చెప్పారు."కొన్ని రోజులుగా మేమంతా ఒక బృందంగా పని చేస్తున్నాం" అని బైడెన్ అన్నారు.కాల్పుల విరమణ ఒప్పందం కుదిరిన విషయాన్ని ముందుగా డోనల్డ్ ట్రంప్ ప్రకటించారు. ఆ తర్వాత వైట్ హౌస్, ఖతార్ ప్రకటన చేశాయి."బందీల విడుదలకు మద్దతిచ్చినందుకు ధన్యావాదాలు" అంటూ ఇజ్రాయెల్ ప్రధానమంత్రి బెంజమిన్ నెతన్యాహు కార్యాలయం ట్రంప్‌కు ధన్యవాదాలు తెలిపింది."బందీలంతా స్వదేశానికి చేరుకునేందుకు ప్రధానమంత్రి కట్టుబడి ఉన్నారు" అని ఆ ప్రకటనలో పేర్కొంది."ప్రస్తుత ఒప్పందంలో పేర్కొనాల్సిన పూర్తి వివరాలపై కసరత్తు జరుగుతోందని, అది పూర్తైన తర్వాతే ఒప్పందం బయటకు వస్తుంది" అని ఇజ్రాయెల్ ప్రధాని కార్యాలయం తెలిపింది%ఫొటో క్యాప్షన్,'గాజాలో పాలస్తీనీయులు అనుభవించిన బాధను మర్చిపోం, క్షమించం' అని గాజా చీఫ్ ఖలీల్ అల్ హయ్యా అన్నారు.మర్చిపోము, క్షమించముఈ ఒప్పందాన్ని ఇజ్రాయెల్ మంత్రి వర్గం ఆమోదించిన తర్వాత ఇజ్రాయెల్ ప్రభుత్వం విడుదల చెయ్యబోయే పాలస్తీనా ఖైదీల జాబితాను ప్రకటిస్తారు. వారి కుటుంబ సభ్యులు ఏదైనా చెప్పాలనుకుంటే 48 గంటల్లోపు దరఖాస్తు చేసుకోవచ్చు.

## సౌత్ కొరియా : అభిశంసనకు గురైన అధ్యక్షుడి అరెస్ట్, రక్షణ కంచెను కత్తిరించి మరీ లోపలకు వెళ్లిన పోలీసులు



దక్షిణ కొరియాలో అరెస్ట్ అయిన తొలి సిట్టింగ్ అధ్యక్షుడిగా యూన్ సుక్ యోల్ రికార్డులకెక్కారు. ఆయనను అదుపులోకి తీసుకునేందుకు విచారణాధికారులు ఏకంగా రక్షణ కంచెను కత్తిరించి లోపలకు వెళ్లాల్సి వచ్చింది.దీంతో దర్యాప్తు అధికారులు, అధ్యక్షుడి వ్యక్తిగత భద్రత సిబ్బంది మధ్య కొన్ని వారాలుగా ఏర్పడిన ప్రతిష్ఠంభన ముగిసింది.సౌత్ కొరియాలో సైనిక చట్టాన్ని అమలు చేసేందుకు యోల్ చేసిన ప్రయత్నం దేశంలో అల్లకల్లోలం రేపింది. యోల్‌ను పార్లమెంట్ అభిశంసించింది. తిరుగుబాటుకు ప్రయత్నించారనే ఆరోపణల మీద ఆయనపై విచారణ జరుగుతోంది.సాంకేతికంగా ప్రస్తుతం ఆయన దక్షిణ కొరియా అధ్యక్షుడిగానే ఉన్నారు. ఆయన అభిశంసన చెల్లుతుందా లేదా అనే విషయాన్ని రాజ్యాంగ ధర్మాసనం నిర్ణయించనుంది.యోల్‌ను అరెస్ట్ చేసేందుకు దర్యాప్తు అధికారులు గడ్డకట్టించే చలిలో ఆయన ఇంట్లోకి వెళ్లేందుకు ప్రయత్నాలు మొదలుపెట్టారు. నిచ్చెన మీదుగా గోడపైకెక్కి కట్టర్లతో ఇనుప కంచెను కట్ చేసి ఆయన నివాసంలోకి వెళ్లారు. అరెస్టును అడ్డుకునేందుకు అధ్యక్షుడి వ్యక్తిగత భద్రతా సిబ్బంది బారికేడ్లను ఏర్పాటు చేశారు.యూన్‌ను అరెస్ట్ చేసేందుకు ఉన్నత స్థాయి అధికారుల బృందం జనవరి 3న ప్రయత్నించింది. అయితే ఇనుప కంచెలు, బస్సులను అడ్డుగా పెట్టి వారిని అడ్డుకున్నారు.బుధవారం చీకటి పడటానికి ముందు దర్యాప్తు బృందం ఆ ప్రాంతానికి వచ్చింది. తమకు అడ్డుగా ఉన్న బస్సులను ఎక్కేందుకు నిచ్చెనలు, ఇనుప కంచెలను కత్తిరించడానికి కట్టర్లు తెచ్చుకుంది. ఈ ఆపరేషన్‌లో వెయ్యి మంది అధికారులు పాల్గొన్నారు. అధ్యక్షుడి నివాసంలోకి వెళ్లేందుకు వారు గోడలు దూకాల్సి వచ్చింది.కొన్ని గంటల తర్వాత యూన్‌ను అరెస్ట్ చేసినట్లు వారు చెప్పారు.తనను అరెస్ట్ చేయడానికి కొద్దిసేపటి ముందు యూన్ ఓ మూడు నిమిషాల నిడివిగల వీడియో ఒకటి విడుదల చేశారు. విచారణకు తాను వ్యతిరేకం అయినప్పటికీ విచారణాధికారులకు సహకరిస్తానని తెలిపారు. తనపై జారీ అయిన అరెస్ట్ వారెంట్‌కు చట్టబద్ధత లేదని ఆయన మొదటి నుంచి వాదిస్తున్నారు.అగ్నిమాపక పరికరాలతో అధికారులు నిబంధనలను ఉల్లంఘించి తన ఇంటి భద్రతా వలయాన్ని దాటి ఎలా దాడికి వచ్చారో తాను ప్రత్యక్షంగా చూశానని చెప్పారు."విచారణ అక్రమం అయినప్పటికీ, ఉన్నత స్థాయి అధికారుల విచారణకు హాజరవుతాను. అనవసరమైన రక్తపాతాన్ని ఆపేందుకే ఈ నిర్ణయం తీసుకున్నాను" అని ఆయన చెప్పారు.చేసేందుకు ఆయన నివాసంలోకి వెళుతున్న దర్యాప్తు బృందాలు.యూన్ అరెస్ట్ చట్ట విరుద్ధం అని పీపుల్ పవర్ పార్టీ ఖండించింది. బుధవారం నాటి సంఘటన "విచారకరమైనది" అని ఫ్లోర్ లీడర్ క్వియోన్ సెంగా డాంగ్ అభివర్ణించారు.యూన్ అరెస్టు "దక్షిణ కొరియాలో న్యాయం బతికే ఉందని చెప్పడానికి ఉదాహరణ" అని ప్రతిపక్ష డెమోక్రటిక్ పార్టీ ఫ్లోర్ లీడర్ పార్క్ చాన్–డే చెప్పారు."రాజ్యాంగ, ప్రజాస్వామ్య, చట్ట పునరద్ధరణకు ఇది మొదటి అడుగు" అని ఆయన పార్టీ సమావేశంలో అన్నారు.ప్రస్తుతం దేశ తాత్కాలిక అధ్యక్షుడిగా ఆర్థిక మంత్రి చోయ్ సాంగ్–మోక్ ఉన్నారు.యూన్‌ను సీఐఓ కార్యాలయం నుండి 5 కిలోమీటర్ల దూరంలో ఉన్న జియోంగ్గి ప్రావిన్స్‌లోని సోల్ డిటెన్షన్ సెంటర్‌లో నిర్బంధిస్తారని భావిస్తున్నారు. అయితే అరెస్టు చేసిన 48 గంటలలోపు కోర్టు కస్టడీ వారంట్ జారీ చేయకపోతే ఆయనను విడుదల చేయాల్సి ఉంటుంది. అప్పుడు ఆయన తిరిగి అధ్యక్ష నివాసానికి రావచ్చు.దక్షిణ కొరియా రాజకీయాల్లో అధ్యక్షుడిని అరెస్ట్ చేయడం సంచలనమే అయినా ఆ దేశంలో సంక్షోభం ఇంకా ముగియలేదు.బుధవారం యూన్ ఇంటికి మద్దతుదారులు భారీ సంఖ్యలో రావడంతో దేశంలో ఏకాభిప్రాయం లేదని స్పష్టం అవుతోంది. ఆయన అరెస్ట్ పట్ల వ్యతిరేకులు సంబరాలు చేసుకుంటుంటే, అరెస్ట్ చట్ట వ్యతిరేకమని మద్దతుదారులు అంటున్నారు.

## బంగారు గనిలోంచి 78 మృతదేహాల వెలికితీత, అసలేం జరిగిందంటే..



దక్షిణాఫ్రికాలోని ఓ పాడుబడిన బంగారు గనిలోంచి 78 మంది కార్మికుల మృత దేహాలను వలంటీర్లు బయటికి తీసుకొచ్చారు. మరో 200 మందిని కాపాడారు.అంతకుముందు ఈ గనిలో ఉన్న భయంకరమైన పరిస్థితిని చూపించే వీడియోలు ఆందోళన కలిగించాయి.అక్రమ తవ్వకాలు చేపట్టేందుకు వెళ్లిన అనేక మంది కొన్ని నెలల తరబడి ఈ గని లోపలే నివసిస్తున్నారని కథనాలు వచ్చాయి.గతేడాది దేశవ్యాప్తంగా అక్రమ మైనింగ్‌కు వ్యతిరేకంగా పోలీసులు ఆపరేషన్ మొదలు పెట్టినప్పటి నుంచి వారు అక్కడే ఉంటున్నారు.ఇటీవల బయటకు వచ్చిన వీడియోల్లోని ఒక దాంట్లో గని లోపల మృతదేహాలను కవర్లలో చుట్టినట్లు కనిపించింది. అయితే ఈ వీడియోను బీబీసీ స్వతంత్రంగా వెరిఫై చేయలేదు. మరో వీడియోలో బక్కచిక్కిన శరీరాలతో కొంతమంది అక్కడ తిరుగుతున్న దృశ్యాలున్నాయి.గనిలో ఉన్న వారిని రక్షించాలని కోర్టు వారం రోజుల క్రితం ఆదేశించడంతో చాలా ఆలస్యంగా సోమవారం నుంచి సహాయక చర్యలు ప్రారంభమయ్యాయి.ప్రభుత్వం ఈ సహాయక చర్యలు ప్రారంభించకముందే 1,500 మందికి పైగా కార్మికులు గని నుంచి బయటికి వచ్చారని పోలీసులు చెప్పారు.ఇప్పుడు ఇక ఈ గనిలో ఎవరూ లేరని సహాయక చర్యల్లో పాల్గొన్న వలంటీర్లు చెప్పారని పోలీసులు తెలిపారు. %గతేడాది కొంతమంది గని కార్మికులు ఎలాంటి అనుమతి లేకుండా ఉద్దేశపూర్వకంగా స్టిల్‌ఫొంటైన్ గనిలోకి ప్రవేశించారు. వారి విషయంలో కఠిన నిర్ణయం తీసుకున్న అధికారులు వారికి ఆహారం, నీటి సరఫరాను నిలిపివేశారు."వాళ్లు బయటకు వచ్చేలా చేస్తాం" అని నవంబర్‌లో ఒక మంత్రి చెప్పారు.దక్షిణాఫ్రికాలో అక్రమంగా గనులు తవ్వేవారిని 'జామాజామా' అంటారు. ఈ కార్మికుల మీద ప్రభుత్వం చర్యలు ప్రారంభించిన తర్వాత వంద మందికిపైగా మరణించినట్లు కథనాలు వచ్చాయి. ఈ గని జోహెన్నెస్‌బర్గ్‌కు 145 కిలోమీటర్ల దూరంలో ఉంది.

అయితే మృతుల సంఖ్యను అధికారులు అధికారికంగా ప్రకటించడంలేదని, ఎంతమంది చనిపోయారో తెలుసుకునే ప్రయత్నం జరుగుతోందని ప్రభుత్వ ప్రతినిధి ఒకరు బీబీసీతో చెప్పారు.

కార్మిక సంఘాలు విడుదల చేసిన ఒక వీడియోలో వందల మంది చొక్కాలు కూడా లేకుండా మట్టిలో నేల మీద కూర్చుని ఉండటం కనిపిస్తోంది. వారి ముఖాలను కనిపించకుండా బ్లర్ చేశారు. వారికి నీరు, ఆహారం కావాలని ఓ వ్యక్తి చెప్పడం అందులో వినిపిస్తోంది."గని లోపల చనిపోయిన వారి మృతదేహాలను చూపించడం మేం మొదలుపెట్టాం" అని కూడా ఆయన చెప్పారు."వీళ్లు మాత్రమే కాదు, ఇక్కడి ప్రజలు ఎలాంటి ఇబ్బందులు పడుతున్నారో మీరు చూస్తున్నారా? మాకు సాయం కావాలి" అనే మాటలు కూడా వీడియోలో వినిపించాయి.మరో వీడియోలో "ఆకలి వల్ల ఇక్కడివాళు చనిపోయేలా ఉన్నారు" అని మరో వ్యక్తి చెబుతున్నారు. ఇప్పటికే 96 మంది చనిపోయారని చెబుతూ తమకు ఆహారం, ఇతర వస్తువులు అందించాలంటూ ఆయన వేడుకున్నారు.ఈ దృశ్యాలను శనివారం (జనవరి 11న) చిత్రీకరించారని కార్మి సంఘం తెలిపింది.బంగారం: భారత్ సహా పలుదేశాలు భారీగా కొనుగోళ్లు చేస్తున్నాయి, ఏంటి కథ...ఈ వీడియోలు అండర్‌గ్రౌండ్‌లో పరిస్థితులు "చాలా భయానకంగా ఉన్నట్లు" సూచిస్తున్నాయని కార్మిక సంఘం నాయకులు అన్నారు.

# స్పైడీ ఎంట్రీతో ఢిల్లీ జట్టుకు గుడ్ న్యూస్! మరి కింగ్ వస్తాడా?

రిషబ్ పంత్ రంజీ ట్రోఫీలో ఢిల్లీ తరపున ఆడతారని డీడీసీఏ ధృవీకరించింది. భారత మాజీ ఆటగాళ్లు రెడ్ బాల్ క్రికెట్‌కు వారి భాగస్వామ్యాన్ని సూచిస్తున్నారు. ఈ సీజన్‌లో ఢిల్లీ జట్టుకు పంత్ వంటి ఆటగాళ్ల చేరిక కీలకమవుతుందని భావిస్తున్నారు. ఇక విరాట్ కోహ్లీ పాల్గొనడంపై ఇంకా స్పష్టత లేదు. 2012లో చివరిసారిగా రంజీ ట్రోఫీ ఆడిన కోహ్లీ, ప్రస్తుతం తన రెడ్ బాల్ ఫామ్ పునరుద్ధరించేందుకు ఈ టోర్నీలో ఆడతారా అనే ఉత్కంఠ క్రికెట్ అభిమానుల మధ్య పెరిగింది. భారత క్రికెట్ అభిమానులందరికీ ఒక మంచి వార్త అందింది. ఢిల్లీలో రంజీ ట్రోఫీ సీజన్ పురోగమించుతున్నప్పటికీ, ప్రస్తుత చాంపియన్నైన సౌరాష్ట్రతో పోటీపడతుండటంతో ఈ మ్యాచ్ మీద భారీ ఆసక్తి నెలకొంది. వికెట్‌కీపర్ రిషబ్ పంత్ రంజీ ట్రోఫీకి అందుబాటులో ఉంటారని డీడీసీఏ కార్యదర్శి అశోక్ శర్మ ప్రకటించారు. జనవరి 23న రాజ్‌కోట్‌లో సౌరాష్ట్రతో ఢిల్లీ తలపడనున్న కీలక మ్యాచ్‌లో పంత్ జట్టుకు చేరనున్నారు. 2017-2018 సీజన్ తర్వాత రంజీ ట్రోఫీలో పంత్ ప్రత్యక్షం కావడం ప్రత్యేక ఆకర్షణగా మారింది. విరాట్ కోహ్లీ కెప్టెన్‌గా, వికెట్ కీపర్‌గా రిషభ్ పంత్ కీలక పాత్ర పోషిస్తున్నందువల్ల ఢిల్లీకి బలమైన జట్టు ఉంది, ఇది సౌరాష్ట్ర ఆధిపత్యానికి సవాలు చేస్తుందని ఆశిస్తున్నారు. ఈ మ్యాచ్‌లో సీనియర్ ఆటగాళ్లతో పాటు యువ ఆటగాళ్ల మేళవింపుతో ఆసక్తికర పోటీ ఎదురవుతుంది. ఇక విరాట్ కోహ్లీ పాల్గొనడంపై ఇంకా స్పష్టత లేదు. 2012లో చివరిసారిగా రంజీ ట్రోఫీ ఆడిన కోహ్లీ, ప్రస్తుతం తన రెడ్ బాల్ ఫామ్ పునరుద్ధరించేందుకు ఈ టోర్నీలో ఆడతారా అనే ఉత్కంఠ క్రికెట్ అభిమానుల మధ్య పెరిగింది. మరోవైపు, భారత మాజీ ఆటగాళ్లు సునీల్ గవాస్కర్, రవిశాస్త్రి కూడా కోహ్లీ, రోహిత్ శర్మ వంటి ప్రముఖులు రెడ్ బాల్ క్రికెట్ ఆడాలని సూచిస్తున్నారు. ఢిల్లీ జట్టు ప్రస్తుతం గ్రూప్-డిలో నాలుగో స్థానంలో ఉంది. రిషబ్ పంత్ లాంటి ఆటగాళ్ల లభ్యత జట్టుకు గణనీయమైన బలం చేకూర్చనుంది. కోహ్లీ, పంత్ హాజరవుతారా లేదా అన్నది



రంజీ ట్రోఫీ మ్యాచ్‌లను మరింత రసవత్తరంగా మార్చనుంది. రిషభ్ పంత్ పాత్రతో ఢిల్లీకి మరింత బలం చేకూరనుంది. వికెట్ కీపర్-బ్యాట్స్‌మన్ సౌరాష్ట్రతో మ్యాచ్‌లో ఆడతానని ప్రకటించారు. రిషభ్ చివరిసారి 2017/18 సీజన్‌లో రంజీ ట్రోఫీ ఆడారు, అక్కడ ఢిల్లీ జట్టును ఫైనల్‌కు తీసుకెళ్లి, అయినప్పటికీ విజయ్ మాల్యా ట్రోఫీని విదర్భ కైవసం చేసుకుంది. ఇశాంత్ శర్మ లాలా బంతి క్రికెట్ నుండి తప్పుకుంటున్నట్టు ఢిల్లీ జట్టుకు తెలియజేశారు. 2022 తర్వాత నుంచి టీమ్ ఇండియా తరపున ఆయన ఆడలేదు, ఇది ఆయన అంతర్జాతీయ కెరీర్ ముగిసిందని సూచిస్తుంది. రాబోయే రెండో రౌండ్‌లో ఢిల్లీ పేస్ దాడిని సిమర్‌జీత్ సింగ్ నడిపించనున్నారని భావిస్తున్నారు. ప్రకారం, బీసీసీఐ భారత జాతీయ జట్టు ఆటగాళ్లను ఖాళీ సమయాల్లో దేశవాళీ క్రికెట్‌లో పాల్గొనాలని సూచించింది. భారత జట్టు కెప్టెన్ రోహిత్ శర్మ కూడా ముంబయి తరఫున జమ్మూ కశ్మీర్‌పై ఆడతానని సంకేతాలు ఇచ్చారు, మరియు ఆయన రాష్ట్ర జట్టు అభ్యాసం సెషన్లలో చేరారు. 12 సంవత్సరాల తర్వాత రంజీ ట్రోఫీలో విరాట్ కోహ్లీ తిరిగి అడుగుపెడుతున్నారు. ఆయన చివరిసారి ఈ టోర్నమెంట్‌లో నవంబర్ 2012లో ఉత్తర ప్రదేశ్‌పై ఆడారు. ఢిల్లీ తరఫున చివరి మ్యాచ్ 2013లో %చీఖూ% సాల్వే ట్రోఫీలో ఆడారు.

# ప్రపంచంలోనే 3వ అతిపెద్ద స్టార్టప్ ఎకో సిస్టమ్‌గా భారత్.. తొమ్మిదేళ్ల ప్రస్థానంలో కీలక మైలురాయి



భారతదేశంలో అభివృద్ధి చెందుతున్న స్టార్టప్ పర్యావరణ వ్యవస్థ, స్టార్టప్ ఇండియా, రాష్ట్ర-స్థాయి విధానాలు, అలాగే పెరుగుతున్న ప్రతిభ, డిజిటల్ కనెక్టివిటీ వంటి ప్రభుత్వ కార్యక్రమాలతో మౌలిక సదుపాయాలు బలమైన మద్దతు పలుకుతున్నాయి. భారతీయ స్టార్టప్‌లు దేశీయ సవాళ్లను పరిష్కరించడమే కాకుండా ప్రపంచ సమస్యలను పరిష్కరిస్తున్నాయి. సరిగ్గా తొమ్మిదేళ్ల క్రితం భారత ప్రభుత్వం ప్రారంభించిన "స్టార్టప్ ఇండియా" దేశాన్ని 3వ అతిపెద్ద స్టార్టప్ వ్యవస్థ (గా తీర్చిదిద్దింది. వ్యాపార, పారిశ్రామిక రంగాలతో పాటు వివిధ రంగాల్లో సరికొత్త ఆలోచనలు, ఆవిష్కరణలతో ముందుకొచ్చే యువతను ప్రోత్సహించడం కోసం ఏర్పడిన స్టార్టప్ ఇండియా 2025 జనవరి 16 నాటికి తొమ్మిదేళ్ల ప్రస్థానాన్ని పూర్తిచేసుకుని 10వ ఏటలోకి అడుగు పెడుతోంది. ఈ సందర్భంగా జనవరి 16ను కేంద్ర ప్రభుత్వం నేషనల్ స్టార్టప్ డే (గా పేర్కొంటూ.. తొమ్మిదేళ్ల ప్రయాణంలో అధిగమించిన మైలురాళ్లు, సాధించిన విజయాలను వెల్లడించింది. భారత ప్రభుత్వం "స్టార్టప్ ఇండియా" పేరుతో సరికొత్త ఆలోచనలతో వచ్చే యువతకు ఆర్థిక వనరులు కల్పించడం, వివిధ శాఖల నుంచి అనుమతులు కల్పించడంలో సహకరిస్తూ ప్రోత్సహిస్తూ వచ్చింది. దీనికి తోడు ప్రపంచంలోనే అత్యధిక జనాభా కలిగిన భారత్‌లో ఇంజనీరింగ్, సైన్స్ రంగాల్లో చదువుకున్న యువత కూడా పెద్ద సంఖ్యలో ఉండడం కలిసొచ్చింది. సాంకేతిక పరిజ్ఞానం కల్గిన మానవ వనరులే భారతదేశానికి ఒక ఆస్తిలా మారాయి. వీటన్నింటికీ మించి ప్రపంచంలోని ఏ ఇతర దేశంతో పోల్చినా సరే ఇక్కడ తక్కువ ఖర్చుతో కంపెనీలను ఏర్పాటు చేయడం, తక్కువ ఖర్చుతోనే మానవ వనరులను పొందగల్గడం భారత్‌లోనే సాధ్యపడుతోంది. ఇవన్నీ ప్రస్తుతం భారత్‌ను స్టార్టప్ ఎకోసిస్టమ్‌లలో 2-3 స్థానాల్లో నిలబెడుతోంది. మొదటి స్థానంలో అమెరికా కొనసాగుతుండగా.. 2-3 స్థానాల్లో భారత్, యునైటెడ్ కింగ్‌డమ్ అటూ ఇటుగా కొనసాగుతున్నాయి. ఆ తర్వాతి స్థానాల్లో కెనడా, జెర్మనీ ఉన్నాయి.

ి పార్ట్‌మెంట్ ఫర్ ప్రమోషన్ ఆఫ్ ఇండస్ట్రీ అండ్ ఇంటర్నల్ ట్రేడ్ (-ఞూ××ు-) గణాంకాల ప్రకారం 9 సంవత్సరాల క్రితం భారతదేశంలో కేవలం 500 స్టార్టప్ కంపెనీలు మాత్రమే ఉండేవి. ఇప్పుడు 1.59 లక్షల స్టార్టప్ కంపెనీలు, వాటిలో 100కు పైగా యూనికార్న్ కంపెనీలతో ప్రపంచస్థాయిలో భారతదేశం దూసుకుపోతోంది. ఈ తొమ్మిదేళ్లలో 16 లక్షలకు పైగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలను సృష్టించిన రంగంగా రికార్డుల్లో నిలిచింది. జొమాటో, ఓలా, జీరోదా, జెప్టో, బ్లింకిట్, కంట్రీ డిలైట్ వంటి నిత్యజీవితంలో ఉపయోగించే అనేక రకాల ఈ-కామర్స్, ఫిన్‌టెక్ యాప్స్ అన్నీ స్టార్టప్‌లే అన్న విషయం మరువరాదు. ఇవన్నీ స్థానిక మార్కెట్లో అనేక సవాళ్లను పరిష్కరించి ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొదాయి. దేశ ముఖచిత్రాన్ని మార్చేసి, ఆర్థిక పురోగతిలో భాగమయ్యాయి.

స్టార్టప్ ఇండియాలో కొన్ని విశేషాలు

--- భారత్‌లో స్టార్టప్‌ల సంఖ్య 1,59,157

--- 2024 అక్టోబర్ నాటికి మొత్తం 73,151 గుర్తింపు పొందిన స్టార్టప్‌లలో కనీసం ఒక మహిళా డైరెక్టర్ ఉన్నారు.

--- ఈ 9 సంవత్సరాలలో, గుర్తింపు పొందిన స్టార్టప్‌లు 16.67 లక్షల ఉద్యోగాలను సృష్టించాయి

ఏయే రంగాల్లో సృష్టించిన ఉపాధి ఎంత?

-- ఐటీ సేవలు --- 2.04 లక్షలు

--- హెల్త్ కేర్ అండ్ లైఫ్ సైన్సెస్ --- 1.47 లక్షలు

--- వృత్తిపరమైన, వాణిజ్య సేవలు -- 94, 060

-- విద్య -- 90, 414

-స్టార్టప్ ఇండియా చొరవ ప్రత్యేకత ఏమిటి?

--- వ్యాపారాన్ని సులభంగా చేయడం: ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానాలతో వ్యాపారాలను ప్రారంభించడం సులభతరం చేయడం

--- పన్ను ప్రయోజనాలు: స్టార్టప్ ప్రారంభించే వారికి వరుసగా మూడు ఆర్థిక సంవత్సరాలు పన్ను ప్రయోజనాలు లభిస్తాయి.

--- నిధుల మద్దతు: స్టార్టప్‌ల కోసం రూ. 10,000 కోట్ల విలువైన నిధుల నిధి అందుబాటులో ఉంది.

--- వివిధ రంగాలకు ప్రత్యేక విధానాలు: బయోటెక్నాలజీ, వ్యవసాయం, పునరుత్పాదక ఇంధనం వంటి రంగాలకు సంబంధించిన కేంద్రీకృత విధానాలు.

'డెవలప్డ్ ఇండియా యంగ్ లీడర్స్ డైలాగ్'లో భారతదేశ స్టార్టప్ ఎకోసిస్టమ్‌ను మరింత విస్తరించాలని ప్రధానమంత్రి మోదీ కోరుకున్నారు. నేటి భారతదేశం కొత్త ఉత్సాహంతో ముందుకు సాగుతోందని ఆయన అన్నారు. నేడు భారతదేశం ప్రపంచంలో ఐదవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా నిలిచిందని, అదే సమయంలో నేడు ప్రపంచంలోనే నంబర్ వన్ ఫిన్‌టెక్ ఎకో సిస్టమ్ భారతదేశంలో ఉందని తెలిపారు. ప్రపంచంలోనే మూడవ అతిపెద్ద స్టార్టప్ ఎకోసిస్టమ్‌గా భారత్ నిలవడం గర్వంగా ఉందని తెలిపారు. అలాగే భారతదేశం ప్రపంచంలో రెండవ అతిపెద్ద మొబైల్ తయారీ దేశంగా కొనసాగుతోదని వెల్లడించారు. భవిష్యత్తులో భారతదేశం ప్రపంచ అభివృద్ధికి కేంద్రంగా మారుతుందని, ఇది ప్రపంచ వృద్ధి ఇంజిన్‌గా నిలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## రూ.200 నోట్లు రద్దు అవుతున్నాయా..? కీలక ప్రకటన చేసిన ఆర్బీఐ!



200 నోట్లకు సంబంధించి రిజర్వ్ బ్యాంక్ కీలక ప్రకటన చేసింది. ఆర్‌బీఐ నోటిఫికేషన్ కూడా జారీ చేసింది. మార్కెట్లో నకిలీ 200 రూపాయల నోట్లు వస్తున్నాయని, నకిలీ నోట్లను అరికట్టేందుకు చర్యలు చేపడుతున్నామని ఆర్బీఐ తెలిపింది. కొందరు 200 రూపాయల నోట్లను రద్దు చేస్తున్నట్లు..ప్రస్తుతం రూ.2000 నోట్లను రిజర్వ్ బ్యాంక్ ఉపసంహరించుకుంటున్నట్లు ప్రకటించిన విషయం తెలిసిందే. ఇప్పటికే 98 శాతంకుపైగా నోట్లు బ్యాంకులకు చేరగా, మిగిలితా నోట్లు ఇంకా మార్కెట్లో ఉన్నాయి. అయితే గతంలో పెద్ద నోట్లను రద్దు చేసిన తర్వాత రూ.500,రూ.200 నోట్లను తీసుకువచ్చింది ఆర్బీఐ. అయితే ఇటీవల నుంచి రూ.200 నోట్లు ఆర్బీఐ రద్దు చేస్తున్నట్లు సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఇటీవల 2 వేల రూపాయల నోట్లను ఉపసంహరించుకుంటున్నట్లుగానే ఇప్పుడు 200 నోటు విషయంలో కూడా ప్రభుత్వం ఇదే అడుగు వేయవచ్చని వార్తలు వస్తున్నాయి. ప్రస్తుతం మార్కెట్‌లో 500 మరియు 200 రూపాయల నోట్లు ఎక్కువగా చెలామణిలో ఉన్నాయి. దాదాపు ప్రతి ఒక్కరి జేబులో 200 లేదా 500 రూపాయల నోటు ఉండటం మీరు గమనించి ఉంటారు. దీనికి సంబంధించి రిజర్వ్ బ్యాంక్ కీలక ప్రకటన చేసింది. ఆర్‌బీఐ నోటిఫికేషన్ కూడా జారీ చేసింది. మార్కెట్లో నకిలీ 200 రూపాయల నోట్లు వస్తున్నాయని, నకిలీ నోట్లను అరికట్టేందుకు చర్యలు చేపడుతున్నామని ఆర్బీఐ తెలిపింది. కొందరు 200 రూపాయల నోట్లను రద్దు చేస్తున్నట్లు పుకార్లు సృష్టిస్తున్నారని, అలాంటిదేమి లేదని స్పష్టం చేసింది. ఇలాంటి వార్తలను ప్రజలు నమ్మవద్దని సూచించింది. 2000 రూపాయల నోట్లపై నిషేధం తర్వాత దేశంలో నకిలీ 200, 500 రూపాయల నోట్ల చెలామణి నిరంతరం పెరుగుతోందని ఆర్‌బిఐ తెలిపింది. ఇలాంటి పరిస్థితిని క్యాచ్ చేసుకోవడానికి కేటుగాళ్లు రంగంలోకి దిగి నోట్లను రద్దు చేస్తున్నట్లు పుకార్లు సృష్టిస్తున్నారని ఆర్బీఐ తెలిపింది. లావాదేవీల సమయంలో ప్రజలు మరింత జాగ్రత్తగా ఉండాలని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా హెచ్చరించింది. ఇటీవల తెలంగాణలో 200 రూపాయల నోట్లకు కలర్ జిరాక్సులు తీయించి చలామణి చేస్తున్న ముఠాను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. మీ జేబులో ఉన్న 200 రూపాయల నోటు నకిలీదో కాదో తెలుసుకోవడం ఎలా? దీన్ని తెలుసుకోవడానికి, మీరు దానిని గుర్తించాలి. 200 రూపాయల నోటుకు ఎడమవైపు దేవనాగరి లిపిలో 200 అని రాసి ఉంది. మధ్యలో మహాత్మా గాంధీ చిత్రం ఉంటుంది. అలాగే '%=దీ×%', 'భారత్', 'ఇండియా', '200' చాలా చిన్న అక్షరాలతో అంటే మైక్రో ఫాంట్‌లో రాసి ఉంటుందని తెలిపింది. కుడి వైపున అశోక స్తంభం చిహ్నం ఉంటుందని తెలిపింది. నకిలీ నోట్ల వ్యాప్తిని అరికట్టేందుకు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా విజ్ఞప్తి చేసింది. లావాదేవీల సమయంలో నోట్లను సరిగ్గా చెక్ చేసుకోవాలని సూచించింది. ఎవరైనా నకిలీ నోటును గుర్తించినట్లయితే, వెంటనే దానిని స్థానిక పరిపాలన లేదా సంబంధిత బ్యాంకు అధికారులకు తెలియజేయాలని %=దీ×% తెలిపింది.

## మహిళలకు ఆ ప్రభుత్వం గుడ్‌న్యూస్.. పెళ్లికి తులం బంగారం!



పలు రాష్ట్రాల్లో మహిళల కోసం ప్రభుత్వాలు ఎన్నో పథకాలను ప్రవేశపెడుతున్నాయి. నిరుపేద మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు ఉండేందుకు పథకాలను రూపొందిస్తున్నాయి. అయితే ఆ రాష్ట్ర ప్రభుత్వం మహిళల కోసం అరుంధతి గోల్డ్ స్కీమ్‌ను తీసుకువచ్చింది. పెళ్లి కోసం తులం బంగారం అందజేస్తుంది..అస్సాం ప్రభుత్వం మహిళలు, పిల్లల కోసం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తుంది. అలాంటి ఒక పథకం అరుంధతి బంగారు పథకం. ఈ పథకం కింద ఒక మహిళకు వివాహ సమయంలో 10 గ్రాముల బంగారం ఇస్తారు. అయితే ఇందుకు సంబంధించిన అర్హతలను ప్రభుత్వం ఖరారు చేసింది. వివాహ సమయంలో ఏ యువతులు ఈ పథకాన్ని పొందవచ్చు లేదా ఎలా దరఖాస్తు చేయాలి? అనే వివరాలు చూద్దాం.

అరుంధతి బంగారు పథకం:

మహిళల సంక్షేమం కోసం అస్సాం ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల్లో అరుంధతి బంగారు పథకం ఒకటి. రాష్ట్రంలో బాల్య వివాహాలు, భ్రూణహత్యలు, వరకట్న ఆచారాలు మొదలైన దుర్మార్గపు పద్ధతులను అరికట్టేందుకు ప్రభుత్వం ఈ పథకాన్ని అమలు చేసింది. ఈ పథకం కింద ప్రభుత్వం యువతి వివాహ సమయంలో ఆశీర్వాదంగా రూ.40 వేలు అందజేస్తుంది. దీని సహాయంతో తల్లిదండ్రులు తమ కుమార్తెలకు బంగారం కొనుగోలు చేయవచ్చు.

ప్రయోజనం:

సమాజంలో బాల్య వివాహాలు, భ్రూణహత్యలు, వరకట్నం మొదలైన వాటిని నిరోధించవచ్చు.

కుటుంబాలు ఆర్థికంగా స్థిరంగా లేని బాలికలకు ఆర్థిక ఉపశమనం.

ప్రతి వధువుకు 10 గ్రాముల బంగారం అందజేత.

అర్హతలు:వివాహ నమోదు సమయంలో వధూవరులకు వరుసగా 21, 18 సంవత్సరాల వయస్సు ఉండాలి. దరఖాస్తుదారుడి వివాహం తప్పనిసరిగా ప్రత్యేక వివాహాల చట్టం కింద నమోదు చేసి ఉండాలి. వివాహ రిజిస్ట్రేషన్ కోసం దరఖాస్తు చేసుకున్న రోజున దరఖాస్తుదారు కుమార్తె అరుంధతి బంగారు బహుమతి పథకం కింద ప్రయోజనాల కోసం దరఖాస్తు చేసుకోవాలి.

దరఖాస్తుదారు కుమార్తె తల్లిదండ్రుల వార్షిక ఆదాయం రూ.5 లక్షల లోపు ఉండాలి.

ఈ ప్రయోజనం దరఖాస్తుదారుడి కుమార్తె మొదటి వివాహానికి మాత్రమే వర్తిస్తుంది.

రాష్ట్రంలోని గిరిజన సంఘాలు, టీ తెగ ప్రజలు మినహా అన్ని వర్గాల వధూవరుల కనీస విద్యార్హత హైస్కూల్ లీవింగ్ సర్టిఫికేట్ పరీక్షలో ఉత్తీర్ణులై ఉండాలి లేదా తత్సమానం అర్హత ఉండాలి.

అస్సాంలోని చాలా టీ ఎస్టేట్‌లలో హైస్కూల్ సౌకర్యాలు లేనందున, రాబోయే ఐదు సంవత్సరాలకు గిరిజన సంఘాలతో సహా టీ గిరిజనులకు కనీస విద్యార్హత అవసరం లేదు.

కుల, మతాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ ఈ పథకం ద్వారా లబ్ధి పొందనున్నారు.

ఎలాంటి పత్రాలు కావాలి?

వయస్సు రుజువు

డొమెలికా సర్టిఫికేట్

మొబైల్ నంబర్

ఆదాయ ధృవీకరణ పత్రం

బ్యాంకు ఖాతాలు

గ్రామాధికారి సర్టిఫికేట్

ఆధార్ కార్డు

పాస్‌పోర్ట్ ఫోటో

వివాహ పత్రిక

ఎలా దరఖాస్తు చేయాలి?

ముందుగా అధికారిక వెబ్‌సైట్‌కి వెళ్లండి .

అప్లైపై క్లిక్ చేయండి

అవసరమైన సమాచారం ఇవ్వండి.

సమర్పించే ముందు ఫారమ్ ప్రింటవుట్ తీసుకోండి.

ఆపై సంతకం చేసి, అన్ని పత్రాలతో పాటు సంబంధిత వివాహ నమోదు అధికారి కార్యాలయంలో సమర్పించండి.

## కేంద్ర బడ్జెట్ లో వేతన జీవులకు
# భారీ ఊరట..80సీపై కీలక నిర్ణయం




కేంద్ర బడ్జెట్ ను పార్లమెంటులో ప్రవేశపెట్టే సమయం దగ్గర కొచ్చే కొద్దీ, దానిపై అంచనాలు విపరీతంగా పెరిగిపోతున్నాయి. బడ్జెట్ లో అందించే మినహాయింపులు, రాయితీలపై చర్చ ఎక్కువగా జరుగుతోంది. ముఖ్యంగా ఆదాయపు పన్ను చెల్లించే వారు పన్ను రాయితీలు పెంచుతారని ఆశగా ఎదురు చూస్తున్నారు. కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ ఫిబ్రవరిలో బడ్జెట్ ప్రవేశపెట్టనున్నారు. ఈసారి ఆదాయపు పన్ను చట్టంలోని 80సీ పరిధిని పెంచుతారనే వార్తలు బలంగా వినిపిస్తున్నాయి.

%ఖఅఅశీఅ ఎబఎస్త్రవ్%: కేంద్ర బడ్జెట్ లో వేతన జీవులకు భారీ ఊరట..80సీపై కీలక నిర్ణయం

%ఆదాయపు పన్ను చెల్లించేవారందరూ ప్రతి ఏటా ఆదాయపు పన్ను రిటర్న్స్ (ఐటీఆర్) సమర్పించాలి. ఆ ఆర్థిక సంవత్సరంలో వారి సంపాదన, ఖర్చులు తదితర వివరాలన్నీ దానిలో ఉంటాయి. వాటిని పరిశీలించిన అనంతరం ఎంత పన్ను చెల్లించాలో ఆ శాఖ అధికారులు నిర్ణయిస్తారు. ఈ క్రమంలో పన్ను చెల్లింపుదారుడికి కొన్ని రాయితీలు అందిస్తాయి. వాటిలో 80 సీ కింద పలు తగ్గింపులు ఉంటాయి. వ్యక్తిగత పన్ను చెల్లింపుదారులతో పాటు హిందూ అవిభక్త కుటుంబాలు (హెచ్ యూఎఫ్ లు) కొన్ని పెట్టుబడులు, ఖర్చులను దీని ద్వారా క్లెయిమ్ చేసుకోవచ్చు.

ఆదాయపు పన్ను చెల్లింపులో పాత, కొత్త విధానాలు అనే రెండు రకాలు ఉన్నాయి. వీటిలోని పాత విధానంలో 80 సీ సెక్షన్ మినహాయింపులు ఎక్కువగా ఉంటాయి. దీనికింద పెట్టే పెట్టుబడులకు రూ.1.50 లక్షల వరకూ మినహాయింపు లభిస్తుంది. చాన్నాళ్లుగా ఈ పరిమితి పెరగనందున ఈసారి తప్పకుండా పెంచుతారని ఆర్థిక వేత్తలు భావిస్తున్నారు.

ఆదాయపు పన్ను చట్టంలోని 80సీ సెక్షన్ కింద కొన్ని రకాల పెట్టుబడులు, ఖర్చులకు మినహాయింపులు లభిస్తాయి.

మ్యూచువల్ ఫండ్స్ లో ఈక్విటీ లింక్డ్ సేవింగ్ స్కీములు (ఈఎల్ఎస్ఎస్)
పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్ (పీపీఎఫ్)
నేషనల్ సేవింగ్స్ సర్టిఫికెట్ (ఎన్ఎస్సీ)
ఎంప్లాయిస్ ప్రావిడెంట్ ఫండ్స్ (ఈపీఎఫ్) విరాళం
60 శాతం కనీస కేటాయింపుతో యూనిట్ లింక్డ్ ఇన్స్యూరెన్స్ ప్లాన్లు (యూఎల్ఐపీ)
సుకన్య యోజన పథకం కట్టుబడి
సీనియర్ సిటిజన్ సేవింగ్స్ స్కీమ్ (ఎస్సీఎస్ఎస్)
బ్యాంకుల్లో ఐదేళ్ల పన్ను ఆదా ఫిక్స్ డ్ డిపాజిట్లు
80సీ పరిధిలోకి వచ్చే ఖర్చులు
ఇద్దరు పిల్లలకు ట్యూషన్ ఫీజు
ఇంటిరుణాలపై అసలు మొత్తం తిరిగి చెల్లించడం
జీవిత బీమా పాలసీలకు చెల్లించిన ప్రీమియాలు
నేషనల్ పెన్షన్ సిస్టమ్ (ఎన్ పీఎస్) వంటి పెన్షన్ పథకాలకు చెల్లించిన విరాళాలు.

ఆదాయపు పన్ను రిటర్న్స్ దాఖలు చేసినప్పుడు మన ఆదాయం వివరాలతో పాటు పైన తెలిపిన పెట్టుబడులు, ఖర్చులను క్లెయిమ్ చేసుకోవచ్చు. ఆ శాఖ అధికారుల పరిశీలన అనంతరం నిబంధనల మేరకు పన్ను చెల్లింపుదారుడికి రాయితీలు వర్తింపజేస్తారు. 80 సీ సెక్షన్ కింద మినహాయింపు పరిధి 2014 నుంచి రూ.1.50 లక్షలుగా కొనసాగుతోంది. ప్రస్తుతం పెరిగిన జీవన వ్యయం, ఖర్చులు తదితర వాటికి అనుగుణంగా మినహాయింపును పెంచే అవకాశం ఉంది.

# వ్యాపారం

## మార్క్ జూకర్‌బర్గ్ షాకింగ్ నిర్ణయం..
## మెటాలో భారీగా ఉద్యోగ కోతలు!




మెటా అధినేత మార్క్ జూకర్‌బర్గ్ మరో షాకింగ్ నిర్ణయం తీసుకున్నారు. గతేడాది వేలాది మంది ఉద్యోగులను ఇంటికి పంపించిన మెటా.. ఈ ఏడాది కూడా భారీగా లేఆఫ్ లకు ఉపక్రమించనుంది. ఈ మేరకు ఇప్పటికే జూకర్ బర్గ్ ప్రకటన కూడా జారీ చేశారు. తక్కువ పనితీరు కనబరుస్తున్న ఉద్యోగులను దాదాపు 5 శాతం మందిని తొలగించనున్నట్లు ప్రకటించారు..దిగ్గజ టెక్ సంస్థ మెటా సీఈవో మార్క్ జూకర్‌బర్గ్ షాకింగ్ నిర్ణయం తీసుకున్నారు. కొత్త ఏడాదిలో మెటాలో భారీగా కోతలు విధించేందుకు సిద్ధమయ్యారు. మెటా ప్లాట్‌ఫామ్‌లలో తక్కువ పనితీరు కనబరుస్తున్న వారిని గుర్తించినట్లు, వారి స్థానాలను కొత్త వారితో భర్తీ చేయనున్నట్లు బ్లూమ్‌బర్గ్ నివేదిక వెల్లడించింది. ఈ మేరకు మొత్తం 3,600 మందిని తొలగించనున్నట్లు సమాచారం. అంటే మెటా వర్క్ ఫోర్స్‌లో తక్కువ పనితీరు కనబరుస్తున్న దాదాపు 5 శాతం మంది తొలగించాలని నిర్ణయం తీసుకున్నట్లు జుకర్‌బర్గ్ తెలిపారు.కంపెనీని బలోపేతం చేసేందుకు పనితీరు ఆధారితమైన కోతలు చేపట్టినట్లు జుకర్‌బర్గ్ మెమోలో పేర్కొన్నారు. నాన్-రిగ్రెటబుల్ అట్రిషన్ సాధించడం లక్ష్యంగా పెట్టుకున్నామని, ఇందుకు దాదాపు 10 శాతం మంది ఉద్యోగులను లక్ష్యంగా పెట్టుకున్నామని, వీరిలో ప్రస్తుతం ఉన్నవారిలో 5 శాతం మందిని మాత్రమే కొనసాగిస్తామని, మిగతా 5 శాతం మందిని కొత్తవారితో భర్తీ చేస్తామన్నారు. గత సెప్టెంబర్ వరకు మెటాలో మొత్తం 72,400 మంది ఉద్యోగులు పనిచేస్తున్నారు. మెటా తాజా నిర్ణయం వల్ల మొత్తం 5 శాతం ఉద్యోగులపై వేటు పడనుంది. అమెరికా అధ్యక్షుడిగా ఎన్నికైన డొనాల్డ్ ట్రంప్ ఘన విజయం తర్వాత మెటా కంపెనీ విధానాలను పునర్నిర్మించడం మొదలుపెట్టింది. దీనిలో భాగంగా తాజా నిర్ణయం తీసుకుంది. గతేడాది జుకర్‌బర్గ్ ఇయర్ ఆఫ్ ఎఫిషియెన్సీ విధానాన్ని తీసుకురాగా.. దీనిలో భాగంగా ఖర్చు తగ్గించడం, టీమ్ ఆప్టిమైజేషన్, లాభదాయకతను పెంచే కార్యకలాపాలను క్రమబద్ధీకరించడం వంటి వాటిపై దృష్టి సారించారు. దీంతో వేలాది మందిని మెటా తొలగించింది. ఇక ఈ ఏడాది కూడా భారీగా కోతలకు ఉపక్రమించింది.

నిజానికి, ట్రంప్, జుకర్‌బర్గ్ మధ్య గతంలో విభేదాలు ఉండేవి. 2021లో అమెరికా పార్లమెంటు భవనంపై ట్రంప్ అనుచరులు దాడి చేసిన సమయంలో మెటా ట్రంప్‌ను ఫేస్ బుక్ నుంచి బహిష్కరించింది. 2023లో తిరిగి ట్రంప్ ఫేస్‌బుక్‌ను పునరుద్ధరించారు. ఈ నేపథ్యంలో ట్రంప్.. జుకర్‌పై తీవ్ర విమర్శలు గుప్పించారు. తాజా అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో ట్రంప్ విజయం తర్వాత మెటా సీఈవో జుకర్‌బర్గ్ తీరులో మార్పు కనిపించింది. ట్రంప్‌కు అనుకూలంగా జుకర్ బర్గ్ నిర్ణయాలు తీసుకుంటున్నారు.

## స్పైడీ ఎంట్రీతో ఢిల్లీ జట్టుకు
## గుడ్ న్యూస్! మరి కింగ్ వస్తాడా?



రిషబ్ పంత్ రంజీ ట్రోఫీలో ఢిల్లీ తరపున ఆడతారని డీడీసీఏ ధృవీకరించింది. భారత మాజీ ఆటగాళ్లు రెడ్ బాల్ క్రికెట్‌కు వారి భాగస్వామ్యాన్ని సూచిస్తున్నారు. ఈ సీజన్‌లో ఢిల్లీ జట్టుకు పంత్ వంటి ఆటగాళ్ల చేరిక కీలకమవుతుందని భావిస్తున్నారు. ఇక విరాట్ కోహ్లీ పాల్గొనడంపై ఇంకా స్పష్టత లేదు. 2012లో చివరిసారిగా రంజీ ట్రోఫీ ఆడిన కోహ్లీ, ప్రస్తుతం తన రెడ్ బాల్ ఫామ్ పునరుద్ధరించేందుకు ఈ టోర్నీలో ఆడతారా అనే ఉత్కంఠ క్రికెట్ అభిమానుల మధ్య పెరిగింది.

సౌరాష్ట్రతో పోటీపడతుండటంతో ఈ మ్యాచ్ మీద భారీ ఆసక్తి నెలకొంది. వికెట్‌కీపర్ రిషబ్ పంత్ రంజీ ట్రోఫీకి అందుబాటులో ఉంటారని డీడీసీఏ కార్యదర్శి అశోక్ శర్మ ప్రకటించారు. జనవరి 23న రాజ్‌కోట్‌లో సౌరాష్ట్రతో ఢిల్లీ తలపడనున్న కీలక మ్యాచ్‌లో పంత్ జట్టుకు చేరనున్నారు. 2017-2018 సీజన్ తర్వాత రంజీ ట్రోఫీలో పంత్ ప్రత్యక్షం కావడం ప్రత్యేక ఆకర్షణగా మారింది.విరాట్ కోహ్లీ కెప్టెన్‌గా, వికెట్ కీపర్‌గా రిషభ్ పంత్ కీలక పాత్ర పోషిస్తున్నందువల్ల ఢిల్లీకి బలమైన జట్టు ఉంది, ఇది సౌరాష్ట్ర ఆధిపత్యానికి సవాలు చేస్తుందని ఆశిస్తున్నారు.

ఈ మ్యాచ్‌లో సీనియర్ ఆటగాళ్లతో పాటు యువ ఆటగాళ్ల మేళవింపుతో ఆసక్తికర పోటీ ఎదురవుతుంది.

ఇక విరాట్ కోహ్లీ పాల్గొనడంపై ఇంకా స్పష్టత లేదు. 2012లో చివరిసారిగా రంజీ ట్రోఫీ ఆడిన కోహ్లీ, ప్రస్తుతం తన రెడ్ బాల్ ఫామ్ పునరుద్ధరించేందుకు ఈ టోర్నీలో ఆడతారా అనే ఉత్కంఠ క్రికెట్ అభిమానుల మధ్య పెరిగింది. మరోవైపు, భారత మాజీ ఆటగాళ్లు సునీల్ గవాస్కర్, రవిశాస్త్రి కూడా కోహ్లీ, రోహిత్ శర్మ వంటి ప్రముఖులు రెడ్ బాల్ క్రికెట్ ఆడాలని సూచిస్తున్నారు. ఢిల్లీ జట్టు ప్రస్తుతం గ్రూప్-డిలో నాలుగో స్థానంలో ఉంది. రిషబ్ పంత్ లాంటి ఆటగాళ్ల లభ్యత జట్టుకు గణనీయమైన బలం చేకూర్చనుంది. కోహ్లీ, పంత్ హాజరవుతారా లేదా అన్నది రంజీ ట్రోఫీ మ్యాచ్‌లను మరింత రసవత్తరంగా మార్చనుంది.

రిషభ్ పంత్ పాత్రతో ఢిల్లీకి మరింత బలం చేకూరనుంది. వికెట్ కీపర్-బ్యాట్స్‌మన్ సౌరాష్ట్రతో మ్యాచ్‌లో ఆడతానని ప్రకటించారు. రిషభ్ చివరిసారి 2017/18 సీజన్‌లో రంజీ ట్రోఫీ ఆడారు, అక్కడ ఢిల్లీ జట్టును ఫైనల్‌కు తీసుకెళ్లి, అయినప్పటికీ విజయ్ మాల్యా ట్రోఫీని విదర్భ కైవసం చేసుకుంది.ఇశాంత్ శర్మ లాలా బంతి క్రికెట్ నుండి తప్పుకుంటున్నట్టు ఢిల్లీ జట్టుకు తెలియజేశారు. 2022 తర్వాత నుంచి టీమ్ ఇండియా తరఫున ఆయన ఆడలేదు, ఇది ఆయన అంతర్జాతీయ కెరీర్ ముగిసిందని సూచిస్తుంది. రాబోయే రెండో రౌండ్‌లో ఢిల్లీ పేస్ దాడిని సిమర్‌జీత్ సింగ్ నడిపించనున్నారని భావిస్తున్నారు.

# క్రీడలు

## టీమిండియా వద్దంది, ఐపీఎల్ ఛీ కొట్టింది.. కట్‌చేస్తే..
## 9 సెంచరీలు, 12 అర్ధ సెంచరీలతో చెలరేగిన కోహ్లీ మాజీ టీంమేట్



దేవదత్ పడిక్కల్ ఇప్పటికే టీమిండియా తరపున టెస్టు, టీ20 మ్యాచ్‌లు ఆడాడు. కానీ, వన్డే జట్టులో మాత్రం చోటు దక్కించుకోలేపోయాడు. అయితే, లిస్ట్ ఎ మ్యాచ్‌ల్లో అతను నిలకడగా రాణిస్తున్న పడిక్కల్.. రాబోయే ఛాంపియన్స్ ట్రోఫీ జట్టులో చోటు కోసం ఎంతో ఆశగా ఎదురుచూస్తున్నాడు. అయితే భారత వన్డే జట్టులో దేవదత్ పడిక్కల్‌కు అవకాశం ఇవ్వలేదు.ఛాంపియన్స్ ట్రోఫీ వన్డే టోర్నీ ప్రారంభానికి కేవలం నెల రోజుల సమయం మాత్రమే ఉంది. దేశవాళీ వేదికగా జరిగిన విజయ్ హజారే టోర్నీలో అద్భుత ప్రదర్శన కనబర్చిన కొందరు ఆటగాళ్లు ఛాంపియన్స్ ట్రోఫీ జట్టులో స్థానం కోసం కన్నేశారు. వారిలో కర్ణాటకకు చెందిన యువ ప్లేయర్ దేవదత్ పడిక్కల్ ఒకడిగా నిలిచాడు. ఈ విజయ్ హజారే టోర్నీలో దేవదత్ పడిక్కల్ అద్భుత ప్రదర్శనను కొనసాగించాడు. ఆస్ట్రేలియాతో టెస్ట్ సిరీస్ తర్వాత, పడిక్కల్ కర్ణాటక జట్టులో చేరి క్వార్టర్ ఫైనల్, సెమీ-ఫైనల్స్ ఆడాడు. ఈ మ్యాచ్‌ల్లో అద్భుత బ్యాటింగ్‌ను కనబరుస్తూ కర్ణాటక జట్టు ఫైనల్స్‌లోకి ప్రవేశించడంలో కీలక పాత్ర పోషించాడు.

క్వార్టర్ ఫైనల్ మ్యాచ్ సందర్భంగా దేవదత్ పడిక్కల్ కర్ణాటక జట్టులో చేరాడు. ఈ క్రమంలో వడోదరతో జరిగిన కీలక మ్యాచ్‌లో రంగంలోకి దిగిన పడిక్కల్ 102 పరుగులతో మెరిశాడు.సెమీఫైనల్ మ్యాచ్ లోనూ బ్యాటింగ్ ప్రారంభించిన పడిక్కల్ 86 పరుగులు చేశాడు. ఈ అద్భుత బ్యాటింగ్‌తో కర్ణాటక జట్టును ఫైనల్‌కు చేర్చడంలో యువ బ్యాట్స్‌మెన్ సక్సెస్ అయ్యాడు. దేవదత్ పడిక్కల్ వన్డే ఫార్మాట్‌లో అదరగొట్టే బ్యాట్స్‌మెన్ అని చెబుతుంటారు. లిస్ట్-ఎ క్రికెట్‌లో ఈ యువ బ్యాటర్ సాధించిన పరుగులే ఇందుకు నిదర్శనం.2019లో లిస్ట్-ఎ క్రికెట్‌లో అరంగేట్రం చేసిన దేవదత్ పడిక్కల్ ఇప్పటివరకు 31 ఇన్నింగ్స్‌లు ఆడాడు. ఈ క్రమంలో అతను 9 సెంచరీలు, 12 అర్ధ సెంచరీలు చేశాడు. అంటే పడిక్కల్ 31 ఇన్నింగ్స్‌ల్లో 21 సార్లు 50ం స్కోర్లు నమోదు చేశాడు.అలాగే, 82.52 సగటుతో పరుగులు చేసిన దేవదత్ పడిక్కల్ ఇప్పటివరకు 2063 పరుగులు సాధించాడు. దేవదత్ పడిక్కల్ గత కొన్నేళ్లుగా ఇలాంటి అద్భుతమైన ప్రదర్శనలతో టీమిండియా తలుపులు తడుతున్నాడు. అయితే, గత 5 ఏళ్లుగా పడిక్కల్‌కు వన్డే జట్టులో చోటు దక్కకపోవడం ఆశ్చర్యకరం.దేవదత్ పడిక్కల్ 2018లో ఫస్ట్ క్లాస్ క్రికెట్‌లో తొలిసారి బ్యాటింగ్ చేశాడు. అప్పటి నుంచి అతను 41 ఫస్ట్ క్లాస్ మ్యాచ్‌లు ఆడి మొత్తం 4664 పరుగులు చేశాడు. ఈ కాలంలో అతను 6 సెంచరీలు, 17 అర్ధసెంచరీలు చేశాడు.2019లో లిస్ట్-ఎ క్రికెట్‌లోకి అరంగేట్రం చేసిన పడిక్కల్ 32 మ్యాచ్‌ల్లో 31 ఇన్నింగ్స్‌లు ఆడి 91.20 స్ట్రైక్ రేట్‌తో మొత్తం 2063 పరుగులు చేశాడు. అలాగే, అతను 2021 విజయ్ హజారే టోర్నమెంట్‌లో వరుసగా 4 సెంచరీలు సాధించాడు. ప్రస్తుతం, అద్భుతమైన ఫామ్‌లో ఉన్న దేవదత్ పడిక్కల్ భారత్ వన్డే జట్టులో అవకాశం కోసం చూస్తున్నాడు.




# ఈ బడ్జెట్ దేశ రైతుల భవితవ్యాన్ని మార్చనుందా..?




రానున్న బడ్జెట్‌పై రైతుల్లో కూడా ఆశలు ఉన్నాయి. తక్కువ వడ్డీకే రుణాలు అందజేయాలని రైతులు కోరుతున్నారు. అంతే కాకుండా పీఎం కిసాన్ సమ్మాన్ నిధిని రెట్టింపు చేసి పన్నులు తగ్గించాలి. మార్కెట్ సంస్కరణల ద్వారా రైతుల స్థితిగతులను మెరుగుపరచడంపై దృష్టి పెట్టాలి. కేంద్ర బడ్జెట్‌లో దేశంలోని రైతులు తమ డిమాండ్లను ప్రభుత్వం నెరవేర్చాలని కోరుతున్నారు..భారతదేశ జనాభాలో 45 శాతం కంటే ఎక్కువ మంది వ్యవసాయ రంగంలో పనిచేస్తున్నారు. అయితే ఇది %+ఊ%కి 15 శాతానికి పైగా మాత్రమే దోహదపడుతుంది. ఫిబ్రవరి 1న కేంద్ర బడ్జెట్‌ను సమర్పించనున్నారు. ఇందులో వ్యవసాయ వాటా పెంపునకు సంబంధించిన ప్రధాన ప్రకటనలు వెలువడే అవకాశం ఉంది. ఇటీవల, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ కూడా రైతుల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఇందులో రైతులు తమ డిమాండ్లను ముందుకు తెచ్చారు. రాబోయే బడ్జెట్ దేశ రైతుల పరిస్థితిని ఎలా మెరుగుపరుస్తుందో తెలుసుకుందాం. ఆర్థిక సర్వే 2023-24 ప్రకారం.. స్థిరమైన ధరల ఆధారంగా భారత వ్యవసాయ రంగం గత ఐదేళ్లలో ఏటా సగటున 4.18 శాతం వృద్ధిని సాధించింది. ఈ సంఖ్య వ్యవసాయ రంగం భవిష్యత్తు గురించి మంచి రూపాన్ని చూపుతుంది, అయితే గ్రౌండ్ రియాలిటీ భిన్నంగా కనిపిస్తుంది.భారతదేశంలో రైతులు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారు. పంజాబ్, హర్యానా సరిహద్దులో గుమిగూడిన వేలాది మంది రైతులలో దీని ముఖ్య లక్షణం కనిపిస్తుంది. ప్రభుత్వం కనీస మద్దతు ధర (ఎంఎస్‌పి)కి చట్టబద్ధమైన హామీ ఇవ్వాలని ఈ రైతులు డిమాండ్ చేస్తున్నారు. ఫిబ్రవరి 1న, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ కేంద్ర బడ్జెట్ 2025ను సమర్పించనున్నారు. ఇందులో అందరి దృష్టి కూడా పైనే ఉంటుంది.రానున్న బడ్జెట్‌పై రైతుల్లో కూడా ఆశలు ఉన్నాయి. తక్కువ వడ్డీకే రుణాలు అందజేయాలని రైతులు కోరుతున్నారు. అంతే కాకుండా పీఎం కిసాన్ సమ్మాన్ నిధిని రెట్టింపు చేసి పన్నులు తగ్గించాలి. మార్కెట్ సంస్కరణల ద్వారా రైతుల స్థితిగతులను మెరుగుపరచడంపై దృష్టి పెట్టాలి. కేంద్ర బడ్జెట్‌లో దేశంలోని రైతులు తమ డిమాండ్లను ప్రభుత్వం నెరవేర్చాలని కోరుతున్నారు.వ్యవసాయ రుణంపై వడ్డీ రేటును కనీసం 1 శాతానికి తగ్గించాలి.పీఎం కిసాన్ సమ్మాన్ నిధి వార్షిక వాయిదాను రూ.6,000 నుంచి రూ.12,000కి పెంచాలి.ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన కింద చిన్న రైతులకు జీరో ప్రీమియం పంటల బీమా పథకాన్ని ప్రవేశపెట్టాలి.

విత్తనాలు, వ్యవసాయ యంత్రాలు, ఎరువులపై జిసిటిని రద్దు చేయాలి.ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ పురుగుమందులపై %+ూ% రేటును 18 శాతం నుండి 5 శాతానికి తగ్గించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది.

వ్యవసాయ రంగంలో వృద్ధి :

రైతుల పరిస్థితిని మెరుగుపరిచేందుకు నిపుణులు ప్రభుత్వానికి కొన్ని ప్రతిపాదనలు కూడా ఇచ్చారు. వారి ప్రకారం.. పత్తి, నూనెగింజల వంటి పంటలకు కాలానుగుణంగా తగిన విత్తనాలు అందుబాటులో ఉంచాలి.రైతులకు సంబంధించిన విధానాల్లో స్థిరమైన మార్పులను నివారించాలి. ఎగుమతులపై దృష్టి పెట్టాలి. జీవ ఇంధనం, ఇథనాల్‌ను ప్రోత్సహించడం ద్వారా ప్రభుత్వం రైతులకు సహాయం చేస్తుంది. ఇది కాకుండా రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ (ఆర్ అండ్ డి) కోసం నిధులను పెంచడం ద్వారా రైతుల ప్రయోజనాల కోసం పని చేయవచ్చు. ఈ చర్యలన్నీ రైతుల ఆదాయాన్ని పెంచడానికి, వ్యవసాయ రంగంలో వృద్ధిని తీసుకురావడానికి సహాయపడతాయి. ఇక మూడోసారి ఎన్డీయే ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తొలి పూర్తిస్థాయి బడ్జెట్ రైతుల అంచనాలను ఎంతవరకు అందుకుంటుందో చూడాలి.

## ఈ బడ్జెట్‌లో రైల్వే కోసం కేంద్రం ఈ కీలక ప్రకటనలు చేయనుందా..?




2025: కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ఫిబ్రవరి 1న యూనియన్ బడ్జెట్‌ను ప్రవేశపెట్టనున్నారు. ఈ బడ్జెట్‌లో ఎన్నో ఆశలు, ఎన్నో అంచనాలు ఉన్నాయి. ముఖ్యంగా రైల్వే బడ్జెట్‌పైనే అందరి చూపు. ఈ బడ్జెట్‌లో రైల్వేకు ఎలాంటి బడ్జెట్ కేటాయిస్తారోనని ప్రజలు ఎదురు చూస్తున్నారు..ఫిబ్రవరి 1న సమర్పించనున్న బడ్జెట్‌లో రైల్వేలకు సంబంధించి చాలా అంశాలు ఉంటాయి. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ రైల్వే బడ్జెట్‌ను పెంచే అవకాశం ఉంది. కనీసం 20% పెరిగే అవకాశం ఉంది. రైల్వే మౌలిక సదుపాయాలను మెరుగుపరచడంపై ప్రభుత్వం కృషి చేస్తోంది. అలాగే ప్రయాణికుల సౌకర్యాలను పెంచడంపై కూడా దృష్టి సారిస్తోంది. ఈ నేపథ్యంలో బడ్జెట్‌లో భారీ ప్రకటనలు వెలువడే అవకాశం ఉంది.ఈ ఆర్థిక సంవత్సరం బడ్జెట్‌లో రైల్వేకు కేంద్ర ప్రభుత్వం రూ.2.62 లక్షల కోట్లు కేటాయించగా, దీన్ని రూ.3 లక్షల కోట్లకు పైగా పెంచవచ్చు. ప్రయాణికుల సౌకర్యాలను మెరుగుపరిచేందుకు రైల్వే వందే భారత్ రైళ్లపై ఎక్కువ దృష్టి సారిస్తోంది. ఫిబ్రవరి 1 న ఆర్థిక మంత్రి అనేక కొత్త మార్గాల్లో వందే భారత్ రైళ్లను ప్రకటించవచ్చని భావిస్తున్నారు.రైల్వే స్టేషన్ల పునరుద్ధరణకు ప్రభుత్వం పెద్దపీట వేస్తోంది. అందువల్ల కేంద్ర బడ్జెట్ 2025లో అమృత్ భారత్ స్టేషన్ పథకం కింద ఆధునీకరించేస్టేషన్ల పేర్లను కూడా ప్రకటించవచ్చు. రైల్వే ప్రయాణాన్ని సురక్షితంగా చేయడంపై కూడా బడ్జెట్‌లో ప్రాధాన్యత ఉంటుంది. మొత్తం రైలు నెట్‌వర్క్‌లో కవాచ్ వ్యవస్థను అమలు చేయడానికి దాదాపు రూ.12,000 కోట్లు కేటాయించవచ్చని నిపుణులు భావిస్తున్నారు.ప్రయాణికుల సౌకర్యానికి సంబంధించిన మరికొన్ని ప్రకటనలు కూడా బడ్జెట్‌లో వెల్లడించే అవకాశాలున్నాయని తెలుస్తోంది. ప్యాసింజర్ రైళ్ల సగటు వేగాన్ని పెంచవచ్చని నిపుణులు భావిస్తున్నారు. మోదీ ప్రభుత్వం గత కొంత కాలంగా రైల్వేలపై ఎన్నో పనులు చేస్తోంది. ఇందులో ప్రధానమైనది రైల్వేలను ఆధునీకరించడం. దీనితో పాటు ప్రయాణికుల ప్రయాణాన్ని సురక్షితంగా, సౌకర్యవంతంగా ఉండేలా పనులు కూడా జరుగుతున్నాయి.

## బడ్జెట్‌లో రూ.15 లక్షల ఆదాయంపై పన్ను తగ్గనుందా?




%దీబసస్త్రవ్% 2025: కొత్త పన్ను విధానాన్ని మరింత ఆకర్షణీయంగా మార్చాలని, ఎక్కువ మంది పన్ను చెల్లింపుదారులను ఆకర్షించాలని ప్రభుత్వం భావిస్తోంది. తద్వారా ఆదాయపు పన్ను శ్లాబ్ రేట్లను మరింత తగ్గించవచ్చని అంటున్నారు. పాత విధానంలో అనేక పన్ను మినహాయింపులు ఉండేవి. అందువల్ల ఆదాయపు..ఈ బడ్జెట్‌లో కేంద్ర ప్రభుత్వం మధ్యతరగతి ప్రజలపై పన్ను భారాన్ని తగ్గించే అవకాశం ఉంది. రాయిటర్స్ వార్తా సంస్థ నివేదిక ప్రకారం, ఫిబ్రవరి బడ్జెట్‌లో వార్షిక ఆదాయం రూ. 15 లక్షల వరకు పన్ను రేటును తగ్గించవచ్చని చెబుతున్నారు. ప్రభుత్వ వర్గాల నుంచి ఈ సమాచారం అందినట్లు నివేదిక పేర్కొంది. అయితే ఎంతమేర పన్ను తగ్గింపు ఉంటుందన్న వివరాలు లేవు. ప్రస్తుతం రెండు ఆదాయపు పన్ను వ్యవస్థలు ఉన్నాయి. పాత పన్ను విధానం, కొత్త పన్ను విధానం 2020లో అమలులోకి వచ్చింది. పాత విధానంలో అనేక పన్ను మినహాయింపులు ఉండేవి. అందువల్ల ఆదాయపు పన్ను చెల్లింపుదారులు ఇప్పటికీ పాత పన్ను విధానాన్ని ఉపయోగిస్తున్నారు. కొత్త పన్ను విధానంలో పన్ను రేటు తక్కువగా ఉన్నప్పటికీ, పన్ను మినహాయింపులు కూడా చాలా తక్కువ.నివేదికల ప్రకారం.. కొత్త పన్ను విధానాన్ని మరింత ఆకర్షణీయంగా మార్చాలని, ఎక్కువ మంది పన్ను చెల్లింపుదారులను ఆకర్షించాలని ప్రభుత్వం భావిస్తోంది. తద్వారా ఆదాయపు పన్ను శ్లాబ్ రేట్లను మరింత తగ్గించవచ్చని అంటున్నారు.ప్రస్తుతం పాత పన్ను విధానంలో రెండున్నర లక్షల రూపాయల వరకు ఆదాయానికి పన్ను మినహాయింపు ఉంది. ఆదాయానికి 2.5 నుండి 5 లక్షలు. 5 పన్ను విధింపు. 5 నుంచి 10 లక్షల మధ్య ఆదాయంపై 20% పన్ను ఉంటుంది. పది లక్షల రూపాయల పైబడిన ఆదాయానికి 30% పన్ను ఉంది. పాత పన్ను విధానంలో ప్రధాన ఆకర్షణ రూ.2 నుంచి 3 లక్షల ఆదాయానికి పన్ను మినహాయింపు అవకాశం.కొత్త పన్ను విధానంలో రూ. 3 లక్షల ప్రారంభ ఆదాయానికి పన్ను మినహాయింపు ఉంది. రూ.3 నుంచి రూ.7 లక్షల చొప్పున ఆదాయానికి 5 శాతం పన్ను ఉంది. సెంటుకు రూ.7 నుంచి రూ.10 లక్షలకు 10 శాతం, రూ.10 నుంచి రూ.12 లక్షల ఆదాయానికి 15 శాతం, రూ.12 లక్షలకు పైబడిన ఆదాయానికి 30 శాతం పన్ను ఉంది.కొత్త పన్ను విధానంలో ఇకపై పన్ను మినహాయింపు లేదు. అయితే తక్కువ పన్ను ఉంటుంది. అలాగే రూ.7 లక్షల వరకు ఆదాయానికి పన్ను రాయితీ ఉంది. అంటే వార్షిక ఆదాయం రూ.7 లక్షలు ఉంటే ఎలాంటి పన్ను చెల్లించాల్సిన అవసరం లేదు.

## రూ.25 వేలకే ఎలక్ట్రిక్ స్కూటర్.. అమెజాన్ లో బంపర్ డిస్కౌంట్



ఎలక్ట్రిక్ వాహనాల విక్రయాలు జోరుగా సాగుతున్నాయి. వాటిని కొనుగోలు చేసేందుకు ప్రతి ఒక్కరూ ఆసక్తి చూపుతున్నారు. డిమాండ్ కు అనుగుణంగా వివిధ కంపెనీల స్కూటర్లు మార్కెట్ లోకి విడుదల అవుతున్నాయి. అయితే ప్రముఖ ఇ-కామర్స్ దిగ్గజం అమెజాన్.. ఎలక్ట్రిక్ స్కూటర్లను అందుబాటులోకి తీసుకువచ్చింది. రిపబ్లిక్ డే సేల్ పేరుతో బంపర్ డిస్కౌంట్ తో విక్రయాలు జరుపుతోంది. ఆన్ లైన్ లో ఆర్డర్ చేస్తే చాలు ఇంటికి తీసుకువచ్చి డెలివరి చేస్తారు. ప్రముఖ కంపెనీలకు చెందిన స్కూటర్లకు అత్యంత తక్కువ ధరకు కొనుగోలు చేసే అవకాశం కల్పించింది. అదనంగా బ్యాంక్ తగ్గింపులు, నో కాస్ట్ ఈఎంఐ సౌకర్యం కూడా అందిస్తోంది. అమెజాన్ లో రూ.25 వేల నుంచి అందుబాటులో ఉన్న స్కూటర్లు, వాటి ప్రత్యేకతలను తెలుసుకుందాం.